ఆంధ్ర సచిత్ర వార పత్రిక





ఆత్మబలాన్ని,
అభిమాన బలాన్ని
తుపాకులు
తూటాలు
అరికట్టలేవు!
కృష్ణ సమర్పించు
శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ పిక్చర్స్
మంచివాళ్లకు మంచివాడు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత:
యస్.భావనారాయణ
దర్శకత్వం:
కె.యస్.ఆర్.దాస్
NVKR
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ:వి.యస్.ఆర్.స్వామి W.I.C.A., సంగీతం:సత్యం
ఆంధ్ర:పూర్ణా పిక్చర్స్ సీడెడ్:నవభారత్ ఫిలిమ్స్ నైజాం:శ్రీ తారకరామ ఫిలిమ్స్ మైసూరు:విజయపిక్చర్స్ సర్క్యూట్

ఉత్తరాలు

పాఠకులకి, రచయిత(త్రు)లందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు.

స్థలాభావం వల్ల ఈ వారం ప్రశ్నావళి శీర్షిక వెయ్యలేక పోతున్నాము—సం.

వ్యాసాలు

ది 22—12—72 తేదీ వారపత్రికలో ప్రచురింపబడిన "ప్రచారం, . . . ఆవేశాలు" అనే వ్యాసంలోని "తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగి వుండవచ్చు. కాని బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం క్రింద తయారు చేయబడిన లెక్కలు మాత్రం ఆ సంగతిని నిరూపించవు. ఈ లెక్కలు వెయ్యటానికి అవలంబించిన పద్ధతులు యింకెక్కడా అవలంబింపబడినట్లు కన్పించదు" ఇది నూటికి నూరు పాళ్ళు నిజమని నమ్మేవాళ్ళలో నేనొక్కడిని. ఎందుకంటె విలేఖరిగారు యిచ్చిన వివరాల నుండే మచ్చుకు ఒక వుదాహరణ రాష్ట్ర రవాణా వ్యయంలో 51 శాతంతో ఆంధ్ర ప్రాంతంలో కేవలం 30.87 శాతం రోడ్ల మైళ్ళ అభివృద్ధిని, 117 శాతం మోటారుబళ్ళ సంఖ్య అభివృద్ధిని మాత్రమే సాధించగల్గిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేవలం 49 శాతంతో 147.47 శాతం రోడ్ల మైళ్ళ అభివృద్ధిని 200 శాతం మోటారు బండ్ల సంఖ్య అభివృద్ధిని తెలంగాణాలో సాధించగల్గటం గణాంక శాస్త్రజ్ఞుల మేధా సంపత్తికి నిదర్శనమేగాని, వాస్తవం మాత్రం కాజాలదు. ("తెలంగాణా అభివృద్ధిని, ఆం. ప్ర. తయారు చేయించిన మిగుళ్ళ లెక్కలలోని అవకతవకలు వ్యాసంలోని బొమ్మలు తెలుపుతాయి" అని ప్రత్యేకంగా తెలుపకపోయినా చేసిన అవకతవక కొట్టవచ్చినట్లు యేమాత్రం యింగిత జ్ఞానం వున్నవాడికైనా కనపడుతూనే వుంది.)

కాబట్టి "ఈ విషయమై ఎటువంటి బహిరంగ చర్చకైనా సిద్ధంగా వున్నాము" అన్న మీ విలేఖరి సవాలును సవినయంగా యెదుర్కొనే పాఠక లోకంతో నేను కూడ చేరదలిచాను. అయితే యేదైనా ఒక విషయాన్ని చర్చించేందుకు యిరుపక్షాలకు ఆమోదయోగ్యమైన యేదో ఒక ప్రాథమిక ప్రాతిపదిక వుండి తీరాలి. లేకపోతే చర్చ పిడివాదనలోకి దిగటం మినహా ప్రయోజనం శూన్యం. కాబట్టి మన మిగులు నిధుల నిర్ణయానికి కూడ ఒక ప్రాతిపదిక వుండితీరాలి. అదే "పెద్దమనుషుల ఒప్పందం." దానిని యధాతథంగ ఆమోదించకుండా, ఆ ఒప్పందం దోషభూయిష్టం అని భావించినప్పుడు దాని ప్రాతిపదికమీద తయారైన అన్ని ఒప్పందాలు, అన్ని లెక్కలూ తప్పులే. ఇంక చర్చించవలసిన అవసరమే లేదని నా మనవి.

రేగండ్ల రాఘవులు, (కల్లూరు, ఖమ్మంజిల్లా)


* జవాబు:—


పాఠకులు శ్రీ రేగండ్ల రాఘవరావుగారు చర్చ అనవసరం అన్నప్పటికీ వారికి సమాధానం ఇవ్వటానికి సాహసిస్తున్నాను!

1. రోడ్ల నిడివికాని, వాహనాల సంఖ్యనిగాని పెంచితే ఖర్చు యదార్థంగా పెరిగిన నిడివిమీదా, వాహనాల సంఖ్యమీదా ఆధారపడుతుంది.

తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌లో చేరక మునుపు చాలా వెనుకబడి ఉన్న ప్రాంతం కనుక అక్కడ జరిగిన అభివృద్ధి అంశాలని శాతం దృష్టితో లెక్కవేస్తే ఆంధ్ర ప్రాంతంలో జరిగిన అభివృద్ధి అంశాల శాతాల కన్నా పెద్ద అంకెలని చూపుతాయి.

సంక్రాంతి శుభాభినందనలతో





నవారు మంచములకు
ఎల్లప్పుడు



TACT

నాణ్యమయిన
మన్నికగల

పాలకొల్లు వారి
పవర్ లూమ్ నవ్వారు
లను వాడండి

మావద్ద స్టాండర్డ్ ఫైన్, సూపర్ ఫైన్, కాకికలర్ యితర రంగులలోనూ, టిప్ టాప్, మెరిట్ దీపక్ డిజయిన్లలోనూ 1 నుండి 2 అంగుళముల వెడల్పులో దొరకును.

సప్లయి చేయువారు:

ది అసోసియేటెడ్ కాటన్ టేప్ యిండస్ట్రీస్
మార్కెటింగ్ కంపెనీ

పోస్టు బాక్సు నెం. 5. — ఫోన్: 578

పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా.

ఉదాహరణకి ఒక పెద్ద మనిషి జీతం రెండు వందల నుంచి నాలుగు వందలు అయితే పెంపుదల 100 శాతం. కాని మరొక పెద్ద మనిషి జీతం నాలుగు వందల నుంచి ఆరు వందలకి పెరిగితే (ఈయనకి కూడా రెండు వందలే పెరుగుతుంది) పెంపుదల 50 శాతం మాత్రమే కదా?

"ఇద్దరికీ రెండు వందల చొప్పున పెరిగినా ఒకరికి 100 శాతం, మరొకరికి 50 శాతం వృద్ధి ఎలాగ?" అని ప్రశ్నిస్తే ఏమి సమాధానం చెప్పగలరు?

2. ఇక రోడ్లు, వాహనాల అభివృద్ధిని పరిశీలిస్తే —

అ) రోడ్లు

తెలంగాణాలో .... 5379 మైళ్ళు.

ఆంధ్ర ప్రాంతంలో ... 5143 మైళ్ళు

అదనంగా రోడ్లు పడ్డాయి. జనం ఆంధ్ర ప్రాంతంలో [illegible] ఉండే తెలంగాణాలో ఆంధ్ర ప్రాంతంకన్నా కొంచెం ఎక్కువ మైళ్ళు నిడివిగల రోడ్లు పడ్డాయి. రెండు ప్రాంతాలలో జరిగిన ఖర్చు ఇంచుమించు ఒకటిగానే ఉన్నా తెలంగాణాలో జరిగిన అభివృద్ధి శాతం అక్కడ అంతకి ముందు ఉన్న రోడ్ల నిడివి మీద ఆధారపడుతుంది కదా?

ఆ) వాహనాలు —

తెలంగాణాలో ... 22 958 వాహనాలు

ఆంధ్ర ప్రాంతంలో .. 27 416 వాహనాలు

అదనంగా వాడుకలోకి వచ్చాయి రోడ్ల విషయంలో లాగే [illegible] శాతాలలో ఉన్న తేడా ఒక్కొక్క ప్రాంతంలో అదనంగా వాడుకలోకి వచ్చిన వాహనాల సంఖ్యల మధ్య ఉండదు కదా?

ఇంతేనా ఎన్నో [illegible]!

3. వివరిస్తూ వ్యాసంలో నడుమ 'రవాణా వ్యయం' అన్న హెడ్డింగ్ కింద 1956—57 నుంచి 1968—69 దాకా అని ఉండి ఉండాలి (ఆ రెండు తేదీల మధ్య వ్యయాల వివరాలు కలిగి ఉన్నాయి కనుక) అంతేకాక, ఆ వ్యయం 'రోడ్ల విభాగ రవాణా ఖర్చు' అని 'రీజనల్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే పుస్తకం చెప్తున్నది. దీనిని 1969 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి 'ప్లానింగ్ అండ్ పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్' వారు వెలువరించారు. నా సమ్మతాలలో అధిభాగం

ఉత్తరాలు

యదార్థాన్ని తెలుసుకున్న తరువాత ఏర్పడుతాయని అనుకుంటున్నాను! యదార్థాన్ని బట్టి ఎప్పుడైనా కొన్ని మార్చుకోవటానికి నేను ఎప్పటికీ సిద్ధమే!!

(ఒ. వి.)

ఢిల్లీ ఏ ప్రాంతం?

స్వతంత్రం వచ్చినప్పటినుంచీ కేంద్ర ప్రభుత్వాన్ని ఉత్తరప్రదేశ్‌వారే నడుపుతున్నార. ఢిల్లీ మహానగరం కూడా ఉత్తరప్రదేశ్ హర్యానా, రాజస్థాన్‌లు కలిసేచోట ఉంది 'ఢిల్లీ శుద్ధ ఉ. ప్ర. ఊరు' అంటారు అక్కడి జనం

'కాదు పంజాబీ ఊరే' అంటారు పంజాబ్, హర్యానాకి చెందినవారు. రాజస్థాన్ వారేమీ అంటున్నట్టు కనిపించదు!

దేశ రాజధానిలో ఈ మూడు రాష్ట్రాలకి చెందిన వారికే ఉద్యోగాలు ఎక్కువ ఎలాగ ఉంటుంది?

అక్కడ ఉదరపోషణ కోసం వెళ్ళిన ఇతర రాష్ట్రాల వారిని తరిమివేసి దేశ సమైక్యతని నిలబెడుతున్నారా? ఉద్యోగాలకి నిబంధనలు నిర్ణయిస్తారా? ఢిల్లీ నగరం మిగులు నిధులని మదరాసీలు, బెంగాలీలు తినేశారని స్థానిక ప్రజలు అలజడి చేస్తున్నారా?

ఢిల్లీలో వంట [illegible], దర్వాన్ పనులు మొదలయినవి కొన్ని ప్రాంతాల వారే చేస్తారు. వారు తమకి అన్యాయం జరుగుతోందని గొడవ చేస్తున్నారా?

తమిళనాడు రాజధాని అయిన మదరాసులో ఎన్నో ఆఫీసులలో 'బోయి'లే కొన్ని ఉద్యోగాలు చేస్తాయి అందువల్ల తమిళనాడు వారు తమకి అన్యాయం చేస్తున్నారనీ, ఆఫీసరు పదవులలోనూ తమ వారికి రిజర్వేషనులు కావాలని 'బోయి'ల ప్రతినిధుల ఉద్యమాలు [illegible] చేస్తున్నారా?

బొంబాయిలో ఒక వ్యక్తితో 'కమాటీ' అనే వారే అధికం అని చదివాను దీని విషయమై మహారాష్ట్ర ప్రభుత్వంతో ఎవరు పేచీ పెంచుకుంటున్నారు?

[illegible] ఎందుకు ఇలా?

మన వాదన మనకే నమ్మకం లేకపోతే మరెవరికి ఉంటుంది? ఒక పాఠకుడు, (మదరాసు)

పాఠకులకి మనవి

ఆంధ్రసచిత్ర వారపత్రిక నిర్వహించిన దీపావళి కథల బ్యాలెట్ పోటీ ఫలితాలని ఈ సంచికలోనే ప్రచురించగలమని అనుకున్నాము. కాని కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ సంచికలో వెలువరించలేకపోతున్నాము. సాధ్యమైనంత త్వరలో వాటిని ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.

— సం॥


ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం : 19-1-73
శ్రీ విరోధినామ సం॥ పౌషమా॥ బ॥ పాడ్యమి
సంపుటము : 66 సంచిక : 18
స్థాపితం 1908

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక


చరిత్ర చేసిన నిర్ణయం
కాల్పులూ, దమననీతితో ప్రజలని అణచాలనుకోడం వృథాప్రయాస
మన స్వాతంత్ర్యోద్యమ చరిత్రే అందుకు నిదర్శనం
విభజన
ఆంధ్ర
ఆగు!
ఉద్యోగుల సమ్మె
ఆంధ్రప్రదేశ్ పరిపాలన
ఆంధ్రవాణి
విధాననగర్ కాంగ్రెస్ సమావేశం
తప్పించుకోడానికి తంతు

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

రంగురంగుల గాలిపటాలు

సంక్రాంతి పర్వాల్లో జంట నగరాలు ప్రత్యేక సౌందర్యంతో వెలిగిపోతే, హేమంత శిశిరాలలో జంటనగరాల ఆకాశ తలం రంగ రంగుల గాలిపటాల పరుగులతో వింతశోభలు విరజిమ్ముతుంటాయి. ప్రతిగుమ్మమూ పాతకాలపు గుళ్ళోపాలవంటి రంగురంగుల దారాల కండెలతో, గాలిపటాల గుట్టలతో ఒక ప్రదర్శన శాలలా ఉన్నట్టు ఉంటుంది. గాలిపటాలతో ఎంత సాహిత్యం పెరిగింది మనకు! తెగిన గాలిపటం—విచ్చలవిడిగా ప్రవర్తించే వాడిని ఎగాధి అంటారు కొందరు ఆ! వాడొక గాలిపటంలే!— అంటాడు ఒక రాజకీయ నాయకుడు ప్రత్యర్థి వర్గం వాడిని, ...వాలో చూచి అభిప్రాయాలు మార్చుకొన్నప్పుడు. ముల్కీ నిబంధనల అనుకూల ప్రతికూల వర్గాలు పరస్పరం విసురుకున్న విమర్శలో గాలిపట సాహిత్యమూ లేక పోలేదు. అమ్మ! వింతగట్టి వాడయ్యా, వింత తెంచుకుపోదామన్నా దారం పకడ్‌బందీగా పట్టుకున్నాడు!— అన్నారు ఒక నాయకుని చాకచక్యానికి. గాలిపటాల సూత్రాలు రాచుకొని తెగిపడిపోయిన గాలిపటాల గతి ఉభయభ్రష్టులయిన రాజకీయ వాదుల గతిని జ్ఞాపకం చేస్తూనే వుంటుంది. తెగిపడుతూన్న గాలిపటాలను స్వాయత్తం చేసుకొనడానికి కర్ర, కంప, పట్టుకొని, నినాదాలు చేస్తూ, వచ్చేపోయే వాహనాలనూ సరకు చేయకుండా అంబర నివిష్ట దృష్టితో పరుగులుతీసే వారయితే మంత్రిపదవులకోసం ప్రాకులాడే ఎమ్మెల్యేలుగా నాకు కానవస్తారు. ఏమైనా ఈ గాలిపటాలు చలికి అంగాంగాలు సడలి జారిపోకుండా తగిన పరిశ్రమను, వేడిమి కలిగిస్తాయి. నిరంతరం మూలశంక మొగాలతో వున్నవారి పెదవులమీద సకృత్తుగా మందహాసరేఖలు తోపజేస్తాయి. ఇల్లు, ఇల్లాలు, దఫ్తరు—ఇవే లోకమయినవారు ఒకమారయినా, వయస్సుతో నిమిత్తం లేకుండా గాలిపటాలు ఎగురవేయాలి. అప్పుడు, వారికే తెలుస్తుంది, నరాలలో నవచైతన్యం ఎలా పాకుతుందో!

క్రిస్మస్ సందేశాలు

హైదరాబాద్ ఆర్చిబిషప్ రెవరెండ్ శ్రీ అరులప్పగారు, క్రిస్మస్ ఉత్సవాల సందర్భంగా, బిషప్ చిదంబరం హాలులోను, సికిందరాబాద్ లయన్స్ క్లబ్బులోను ప్రసంగించినప్పుడు చెప్పిన హితవు ఆచరణలో పెడితే, ఎంత తొందరగానో సంఘం ముందంజవేయదా?—అనిపించింది. కలవారు లేనివారిని ఆదుకోవాలి. మనదేశం మత విశ్వాసానికి, వితరణ గుణానికి విఖ్యాతి గన్నది. ఈ తరం వారిలో భౌతికత ప్రబలి పోవడం విచారకరం — అన్నారు ఆయన. లయన్స్ క్లబ్బువారు అన్ని పండుగలను ఆచరించడంపట్ల శ్రీ అరులప్పగారు ఆనందం ప్రకటిస్తూ, 'భగవంతుడు ఒక్కడయినప్పుడు, సేవా సంతోష ప్రేమల ప్రతీకమయిన క్రిస్మస్ సర్వజనీనమయిన పండుగకావడం సహజం!' అన్నారు. ఇది నిజం. కాని, మానవజాతి దుర్భాగ్యమేమిటోకాని, మతం పేరుతో మారణ హోమాలు జరగడం ఆగడంలేదు. మజ్‌హబ్ నహీఁ శిఖాతా ఆపస్ మేఁ బైర్ కర్నా— అని మహాకవి ఇక్బాల్ అన్న సూక్తి పుస్తకమాత్ర నిష్ఠంగానే వుండ పోయింది.

డిటెక్టివ్ నవలల పోటీ ఫలితాలు!

ఆంధ్రప్రభ వారపత్రిక నిర్వహించిన డిటెక్టివ్ నవలల పోటీలో ఉత్సాహంతో పాల్గొన్న రచయిత(త్రు)లందరికీ మా కృతజ్ఞతలు.

పోటీకి వచ్చిన రచనల స్థాయి అనుకున్నదానికంటే చాలా తక్కువగా ఉంది. వాటిలో ఏ ఒక్క నవలనీ బహుమతికి నిర్ణయించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వచ్చిన మొత్తం నవలలో కాస్త మెరుగనిపించిన రెండు నవలలకి బహుమతి మొత్తం రు. 1116 లని పంచడానికి నిశ్చయించాము. ఆ రెండు నవలలలో ఒకదానిని ఈ సంచికలోనే ప్రారంభిస్తున్నాము. దాని ప్రచురణ పూర్తి అయినతర్వాత రెండవ నవలని ప్రారంభిస్తాము. —సం॥


రు. 558 బహుమతి పొందిన నవలలు

1. ఖబర్దార్ ఖూనీ కోర్!

రచన డాక్టర్ కొల్లిపాటి గంగాధరరావు

2. సినిమాకు వచ్చిన శవం

రచన: శ్రీమతి ఎస్. ఝాన్సీరాణీనాయ్



యస్.వి.యస్. ఫిలింస్ సమర్పించు...

డబ్బుకు లోకం దాసోహం

నిర్మాత: యమ్. జగన్నాథరావు, దర్శకత్వం: డి. యోగానంద్

ఆంధ్ర: తారకరామ, సీడెడ్: నవభారత్, నైజాం: ఉషాఫిలింస్.

హైదరాబాద్ ...

మనకు మరొక కీర్తి పతాక

ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్లు అంతర్జాతీయ బహుమతులు సంపాదించుకొనడంతో, మనరాష్ట్ర ప్రతిష్ఠ తొలిసారిగా ఫోటోగ్రఫీ ప్రపంచానికి ఎక్కింది. ఇలాటి బహుమతినిపొందిన రెవెన్యూబోర్డ్ ప్రథమ సభ్యుడు శ్రీ ఎన్. భగవాన్‌దాస్ ఈ సంగతిని డిసెంబర్ 20వ హైదరాబాద్ రోటరీ క్లబ్బులో ప్రసంగించినప్పుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్ల సమాఖ్య ప్రచురించే 'లెన్స్‌లైట్' అనే త్రైమాసిక పత్రిక ఫోటోగ్రఫీలో 'స్పైవ్స్' వంటి పత్రికతో పోటీచేసి, ఐదు అంతర్జాతీయ బహుమతులను గెలుచుకొన్నదంటే మనం గర్వపడకుండా ఎలా వుండగలం?

గురుజాడ సాహిత్యోత్సవం

డిసెంబర్‌లో బూర్గుల మహాదేవ్ హాలులో జరిగిన గురుజాడ సాహిత్యోత్సవం జంట నగరాల ప్రజల రాజకీయధూళిని కొంచేనికి కొంచెం దులిపిందనే అనవచ్చు. 'గురుజాడ స్వీకరించిన వస్తువులో, అనుసరించిన రచనా పద్ధతిలో, ప్రకటించిన భావాలలో ఆధునికత, విశ్వజనీనత ఉన్నాయి. తెలుగు సాహిత్యాన్ని ప్రజలవద్దకు మొదటిసారిగా తెచ్చిన పాల్కురికి సోమనకు, తర్వాతి వేమనకు కవితాదర్శాలలో వారసులు దుర దృష్ట వశాత్తు రాలేదు. నేడు గురుజాడ అనుయాయులు అనేకులు బయలుదేరారు. ఆయన క్రాంతదర్శిత్వం బాగా ఫలించింది.' అన్నారు ఉపన్యాసకులలో మొదటివారయిన శ్రీ ముకురాల రామరెడ్డి. శ్రీ మిరియాల రామకృష్ణ గురుజాడ కవిత్వంలో తెచ్చిన నవ్యతను వివరించారు. గురుజాడ ప్రజోద్యమ సూత్రధారిగా, తొలి ప్రజాస్వామ్య కవిగా, తెలుగు సమాజానికి పట్టిన రుగ్మతను నివారించిన సాహిత్య భిషజ్మణిగా, తెలుగు సంస్కృతి రథాన్ని కొత్త దారులకు మళ్లించిన మహాసారథిగా దర్శన మిస్తున్నారని శ్రీ రామకృష్ణ అన్నారు. అధ్యక్షత వహించిన శ్రీ దాశరథి రంగాచార్యులు గురుజాడను వాల్మీకితో పోల్చి, రామాయణ విశేషాలు వివరించారు.


శ్రీ బషీర్బాబా

సుమారు ఐదడుగుల రెండంగుళాల ఎత్తు, 80 పౌనుల బరువువున్న బషీర్ బాబా డిసెంబర్ 26 వ తేదీన మనరాష్ట్ర రాజధానినుంచి ఆఫ్రికాకు పయన మయినప్పుడు. ఈ అల్పకాయుడు. ఆఫ్రికా మహాకాయుల మధ్యన వుండగల సన్నివేశాన్ని ఊహించుకొని ఆశ్చర్యపడకుండా ఉండలేక పోయాను. ఆయన బొంబాయినుంచి నైగేరియా చేరి, అక్కడినుంచి ఆఫ్రికా యావత్తూ పర్యటించి, సాయిబాబా దివ్య లీలలు ప్రచారం చేస్తారు. ఆయన పెనుగాలి వీచితే పడిపోయేటట్టున్నా, ఆయన ఆత్మ బలం గొప్పది మాతృభాష ఉరుదూ రాష్ట్ర భాష తెలుగుతప్ప మరొకభాష, మాట్లాడరు. ఆయనముందు ఒక్కనిమిషం కూర్చున్నామా, మన మనస్సును బాలశిక్షలాగ చదివేస్తారు. మనమనసు మంగున వేగుల వారిని పెట్టారా ఈయన!— అని భయం వేస్తుంది. ప్రత్యక్షరంలోను ఆత్మవిశ్వాసం, ఆస్తికతా సౌరభం, సమాశ్వాసన మాధుర్యం వెల్లువలై పారే చల్లని మెల్లని పలుకులు, కరుణతోనే తీర్చిన కన్నులను ప్రసరించే అమృతదృష్టి. కట్టుగుడ్డ తప్ప మరొకటిలేని నిర్మమత్వం— ఇవే ఆస్తిగా పయనమయిన సాధుహీరుడయిన ఈ బషీరుడు ఆఫ్రికావారి హృదయాలలో చొరగలడనే నా విశ్వాసం.

ఉపశ్రుతి

'కాక్‌టెయిల్ అంటే ఏమిటి? కాక్ తోక!' అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆ మధ్యన పత్రికాప్రతినిధుల గోష్ఠిలో అని అందరినీ నవ్వించారు. అన్ని మద్యాలూ కలవోసిన పానగోష్ఠిని కాక్ టెయిల్ అంటారు. కోడితోక రంగు రంగులది గనుక ఈ వ్యవహారం ఏర్పడింది. భారతదేశమే ఒక కాక్‌టెయిల్. ఒక ఇంద్ర ధనుస్సు. కాని, సహజీవనం సహస్రాబ్దాలుగా కొనసాగుతున్నది, అందరికీ. కాని, ఈ తెలుగుజాతి ఎందుకు ఒకటిగా ఉండడానికి ఇష్టపడడంలేదో! ఇది ఏ టెయిలో! ●

గోవిందలూరి సాంబశివరావుగారు



మంచి చెడులన్నవి మానవులందరిలోనూ ఉంటాయి. అయితే అవి అందరిలోనూ ఒకే నిష్పత్తిలో ఉండాలన్న నియమం ఏదీ లేదు. కొందరిలో మాత్రమే మంచితనం పాలు ఎక్కువగా ఉంటుంది. అలాగే మేధాశక్తి కూడా. కొందరిలోనే అద్భుతమైన తెలివితేటలు, చక్కని ఆలోచనాశక్తి ఉంటాయి. ఈ రెండు ఉత్తమగుణాలూ ఒకే వ్యక్తిలో మూర్తీభవించి ఉండటం అన్నది అరుదుగా కన్పిస్తూ ఉంటుంది. అలాంటి వ్యక్తులలో ఒకరే ఆంధ్రపత్రిక అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ గోవిందలూరి సాంబశివరావుగారు

సాంబశివరావుగారితో కాసేపు మాట్లాడిన వారెవరైనా ఈ విషయాన్ని చెప్తారు. వివిధ విషయాలలో ఆయనకి గల పరిచయం, పరిజ్ఞానం అపారమైనది. ఆయనతో చర్చించిన వారికెవరికైనా అది తెలుస్తుంది.

సాహిత్యంలో మంచి అభిరుచి, చక్కని పరిచయం కలవ్యక్తి శ్రీ సాంబశివరావుగారు. ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'హరిత శివశర్మ' అన్న కలం పేరుతో ఆయన రాసిన హరివంశమే అందుకు నిదర్శనం. సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయే రచనలెన్నో చెయ్యగల ప్రజ్ఞాపాటవాలు ఆయనకి ఉన్నాయి. పోతనగారి వ్యక్తిగత, జీవితం గురించి ఒక గ్రంథాన్ని రాయాలనే తమ దృఢసంకల్పాన్ని ఆయన తరచూ వ్యక్తం చేస్తూ ఉండేవారు. పోతన పరమ భాగవతోత్తముడే కాదు. అంతకు మించిన శృంగార ప్రియుడుకూడా అన్న విషయాన్ని సహేతుకంగా నిరూపించదగిన విషయాల నెన్నిటినో గ్రంథస్థం చెయ్యాలనే ఆయన ఆకాంక్ష. అది నెరవేరకముందే ఆయన అకాలమరణం పాలుకావటంవల్ల సాహితీలోకానికి తీరని నష్టం కల్గింది. ఆయన స్వయంకృషితో పరిశోధించి తెలుసుకున్న అపూర్వ విషయాలనేకం ఉన్నాయి. వాటన్నిటినీ వెలుగులోకి తీసుకురావాలనుకుంటూ ఉన్న ఆయనకోరిక కార్యరూపం ధరించకముందే కన్నుమూయడం మిక్కిలి విచారించదగినది

ప్రస్తుత దేశకాల పరిస్థితుల గురించి, సమస్యల గురించి, రాజకీయాలగురించి సాంబశివరావుగారికి ఉన్న పరిజ్ఞానం అంతా యింతా కాదు వాటినిగురించి చర్చించేటప్పుడు పరిశీలనాత్మకమైన, నిర్దిష్టమైన అభిప్రాయాలని ఆయన వెలిబుచ్చేవారు. ఆయన అభిప్రాయాలు సమరసంగా, ఆలోచనని రేకెత్తించేలా ఉండేవి ఏ సమస్యనైనా కూలంకషంగా చర్చించి, దాని లోతుపాతులని విశదీకరించే సునిశితమైన ఆలోచనాశక్తి సాంబశివరావుగారికి ఉందంటే అతిశయోక్తి లేదు. సంపాదకీయ రచయితగా ఆయన దాన్ని నిరూపించుకున్నారు. సహచరులని ఆయన ఎంతో అభిమానించేవారు వారికెలాంటి సందేహం కలిగినా ఆయన దగ్గరకెళ్లి దాన్ని నివృత్తి చేసుకోగల చనువూ చొరవా ఉండేవి అందరికీ ఎప్పుడూ నవ్వుతూ ఎదుటివారిని నవ్విస్తూ సరదాగా అందరితోనూ కలివిడిగా ఉండే సాంబశివరావుగారు యిక లేరు అన్నవార్త విన్న వారందరికీ నమ్మశక్యం కానిదిగా తోచింది, అస్వస్థతవల్ల కొంతకాలంపాటు చికిత్స పొంది తిరిగి త్వరలోనే అందరి మధ్యకీ ఆయన వస్తారని ఆయనతోకలిసి పనిచేసే వారంతా అనుకున్నారేకానీ 51 సంవత్సరాలకే సాంబశివరావుగారికి నూరేళ్లు నిండుతాయని ఎవరూ ఊహించనైనా ఊహించలేదు

డిసెంబరు 29 వ తేదీ రాత్రి హఠాత్తుగా సాంబశివరావుగారి ఆరోగ్యపరిస్థితి విషమించి తెల్లవారకుండానే ఆయన శాశ్వతంగా కన్నుమూశారు


శ్రీ సాంబశివరావుగారికి భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు ఆయన ఆత్మకి శాంతిని చేకూర్చమని భగవంతుని వేడుతూ వారి కుటుంబానికి నా సంతాపాన్ని, సానుభూతిని తెలుపుకుంటున్నాను.

—ఎం. ఆర్.

లక్ష్మీపతి అభ్యంతరం

ముగ్గురు మూర్ఖులు

'మహేష్'



'మన ప్రాంతంలో ప్రత్యేకరాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమం రోజు రోజుకు పెరుగుతున్నది' అన్నాడు చిదంబరం.

'ఉద్యమం పెరుగుతున్నది కాని దానివల్ల ప్రత్యేకరాష్ట్రం వస్తుందన్న నమ్మకం యేముంటుంది? ప్రత్యేక తెలంగాణాకోసం యిదివరకు తెలంగాణాలో మాత్రం తీవ్రమైన ఆందోళన జరగలేదా? దానివల్ల ప్రత్యేక తెలంగాణా వచ్చిందా? అయినా ఆ ఉద్యమం చప్పగా చల్లారిపోలేదా?' అని ప్రశ్నించాడు చంద్రరావు.

'అవును ఆ ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఫలించలేదు కాని, అప్పటి తెలంగాణా ఉద్యమానికి యిప్పటి ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి ప్రధానమైన తేడా ఒకటున్నది' అన్నాడు చూడామణి.

'ఏమిటా తేడా?'

'ప్రత్యేక తెలంగాణా కావాలని అప్పుడు తెలంగాణా ప్రజలు ఆందోళన చేశారు కాని, ఆ సమయంలో ఆంధ్రప్రాంతపు ప్రజలు ఆంధ్రప్రదేశ్‌ను విడగొట్టడానికి అంగీకరించలేదు. అందుచేత అప్పుడు ఆ ఉద్యమం ఫలించలేదు. ఇప్పుడు ఆంధ్రప్రాంతపు ప్రజలు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతున్నట్లే, తెలంగాణా ప్రజలు కూడా ప్రత్యేక తెలంగాణాను కోరుతున్నారు. రెండు ప్రాంతాల ప్రజలు యిప్పుడు రాష్ట్ర విభజనను కోరడంవలన యీ ఉద్యమం కొంచెం ఆలస్యంగా అయినా ఫలించక తప్పదు' అన్నాడు చూడామణి.

'మనది ప్రజాస్వామ్యదేశం కదా! అత్యధిక సంఖ్యాకులు దేన్ని కోరితే అది జరుగుతుంది. అటువంటప్పుడు రాష్ట్రంలోని రెండు ప్రాంతాల ప్రజలు రాష్ట్ర విభజనను కోరుతున్నప్పుడు యిక దానికి అడ్డేముంది?' అని ప్రశ్నించాడు చంద్రరావు.

'పరిపాలకులే అడ్డు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, కేంద్రంలో ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకిస్తున్నారు. అందుచేతనే యింతవరకూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం యేర్పడలేదు. ఈ పరిపాలకుల ధోరణి చూస్తుంటే వెనుకటికి కాండూరి లక్ష్మీపతి అభ్యంతరం గుర్తువస్తున్నది.'

'ఏమిటా కాండూరి లక్ష్మీపతి అభ్యంతరం?' అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'ఒక ఆసామీ తన భార్యను తీసుకొని రావడానికి అత్తవారింటికి వెళ్లాడు. అతని అత్తమామలు తమ కూతుర్ని అల్లుడితో పంపడానికి అన్ని యేర్పాట్లు చేశారు. ఆ అమ్మాయికూడా భర్తతో వెళ్లడానికి బయల్దేరింది.

ఆ సమయంలో కాండూరి లక్ష్మీపతి అక్కడకు వచ్చి 'ఇప్పుడా అమ్మాయి అత్తవారింటికి వెళ్లడానికి వీల్లేదు' అంటూ అడ్డుపడ్డాడు.

అత్తవారి యింటికి వెళ్లడానికి ఆ అమ్మాయి అంగీకరించింది. పంపడానికి ఆమె తల్లిదండ్రులు అంగీకరించారు. తీసుకొని వెళ్లడానికి ఆమె భర్త అంగీకరించాడు కాని ఊళ్లో ఉండే కాండూరి లక్ష్మీపతి మాత్రం ఆ అమ్మాయి అత్తవారి యింటికి వెళ్లడానికి అంగీకరించలేదు. అలాగే ఉంది ఆంధ్రప్రదేశ్ విభజన విషయంలో మన పరిపాలకుల ప్రవర్తన' అన్నాడు చూడామణి.

'ఆ కుటుంబంతో యే సంబంధమూలేని లక్ష్మీపతి — ఆ అమ్మాయి — అత్తవారి

యింటికి వెళ్ళడానికి యెందుకు అడ్డు పడ్డాడు? దనుకున్నాడా యేదో కారణం ఉండాలికదా!' అన్నాడు చిదంబరం.

'ఆ ఊరి మ్యునిసిపల్ కౌన్సిలుకు జరిగే యెన్నికల్లో కాండూరి లక్ష్మీనృపతి పోటీ చేద్దామనుకొన్నాడు, ఆ అమ్మాయి అత్త వారింటికి వెళ్ళిపోతే, తనకు పడబోయే ఓటు పోతుందిగదా! అనుకొని లక్ష్మీనృపతి ఆ అమ్మాయి అత్తవారింటికి వెళ్ళడానికి తన అభ్యంతరం తెలియజేశాడు.'

'లక్ష్మీనృపతి ప్రవర్తనకు ఆమాత్రం కారణం అయినా ఉందికాని మన ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి యీ విధంగా ప్రవర్తించడానికి కారణం యేమీ కన్పించడం లేదు' అన్నాడు చంద్రరావు.

'ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ విభజనకు అంగీకరించక పోవడానికి కారణం లేకపోలేదు. దానికి బలమైన కారణమే ఉంది.'

ఏమిటా కారణం?

'ఆంధ్రప్రదేశ్ విభజన జరగగానే ముఖ్యమంత్రి నరసింహారావు పదవి పోతుంది. తరువాత యేర్పడే ప్రత్యేక తెలంగాణాకు తనే ముఖ్యమంత్రి కాగలననే ధైర్యం ఆయనకు లేదు; అందుచేత ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకిస్తున్నాడు' అన్నాడు చూడామణి.

'అది సరే, కాని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వ్యతిరేకతకు కారణం యేమిటి?'

'ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన వెంటనే, మహారాష్ట్రలో నాగవిదర్భ ఉద్యమం, బీహారులో జార్ఖండు ఉద్యమంవంటి ఉద్యమాలు తీవ్రం అవుతాయి. అప్పుడు ప్రధానమంత్రి ఆ సమస్యల నన్నిటినీ పరిష్కరించవలసి ఉంది. అంతే కాదు ఆమె స్వంత రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో కూడా తూర్పు ప్రాంతం వేరు పడడానికి అప్పుడప్పుడు చిన్న ఆందోళన జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినదంటే ఆ ఆందోళనకూడా పెద్ద దవుతుంది. అప్పుడు ఆమె స్వంతరాష్ట్రాన్ని కూడా విభజించవలసి వస్తుంది. లోక్ సభలో సుమారు యెనభైమంది సభ్యులు యిప్పుడు ఉత్తరప్రదేశ్‌కు ఉన్నారు. వారం దరూ సహజంగా ఇందిరాగాంధీ నాయకత్వాన్ని బలపరుస్తుంటారు. దేశ రాజకీయాల్లో యిది ఆమెకు చాలా బలాన్ని యిస్తుంది. ఉత్తరప్రదేశ్ రెండుగా విడపోయినట్లయితే దేశ రాజకీయాల్లో, ఇందిరా గాంధీ స్థానం క్రమంగా బలహీనమై పోతుంది. ఈ కారణాలవల్లే ప్రధాన మంత్రి యిందిరాగాంధీ ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకిస్తున్నారు' అన్నాడు చూడామణి.


'ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో అత్యధిక సంఖ్యాకులు రాష్ట్ర విభజనను కోరుతున్నప్పటికీ, తన ముఖ్యమంత్రి పదవికోసం పి. వి. నరసింహారావు, దేశ రాజకీయాల్లో తన బలంకోసం ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకిస్తున్నారు. ఈ పరిస్థితిలో ప్రజలకోరిక ప్రకారం పాలకులు వ్యవహరించాలా? పాలకుల సౌకర్యం కోసం ప్రజలు తమ కోరికలను అణచుకోవాలా? అనే ప్రశ్న ఉదయిస్తుంది' అన్నాడు చిదంబరం.

'ప్రజలకోరికలను [illegible] పాలకులు నడచుకొంటే అది ప్రజాస్వామ్యం అవుతుంది. పాలకుల సౌకర్యం కోసం ప్రజల కోరికలను అణచివేస్తే అది [illegible] అవుతుంది.' అంటూ [illegible] అన్నాడు.

(VII వ పేజీ చూడండి)


These Charts show the Percentages of Andhras, Telanganites and others employed in various jobs in the capital of Andhra Pradesh.


ST. GOVT. IND = State government Industries.
CEN. GOVT. IND = central government Industries.





ఆంధ్రప్రదేశ్ రాజధానిలో వివిధ ఉద్యోగాలలో ఉన్న ఆంధ్రుల, తెలంగాణావారి, ఇతరుల శాతములు.


రా.ప్ర.ప. = రాష్ట్రప్రభుత్వ పరిశ్రమలు.
కేం.ప్ర.ప. = కేంద్రప్రభుత్వ పరిశ్రమలు.















CEN. GOVT. IND.
Salary up to Rs. 200-499
కేం. ప్ర. ప.
రూ॥200 – 499 జీతం
కలవారు.
44.1%
34.7%
21.2%
అం తె. ఇ.
A. T. O.



CEN. GOVT. IND.
Salary Rs. 500 – 999 P.M.
కేం. ప్ర. ప
నెలకి రు. 500 – 999
జీతం కలవారు.
51.0%
32.0%
17.0%
అం. తె. ఇ
A. T. O.



CEN. GOVT. IND.
Salary Rs 1000/- and above per month
కేం. ప్ర. ప.
నెలకి రూ. 1000/-
అంతకి మించి
జీతం కలవారు.
68.7%
25.4%
.6%
అం. తె. ఇ.
A T O



POLICE DEPT
D.I.G
పోలీసు శాఖ
డి. ఐ. జి.
50.0% 50.0%
అం. తె.
A. T.



POLICE DEPT.
SUPTS. OF POLICE
పోలీసు సూపరింటెం
డెంట్లు. (ఎస్. పి.)
70.0%
30.0%
అం. తె.
A. T.



POLICE DEPT.
ADDT. SUPT. OF POLICE
సహాయ పోలీసు
సూపరింటెండెంట్లు
ఎ. ఎస్. పి.
66.7%
33.3%
అం. తె.
A. T.



POLICE DEPT.
DY. SUPT OF POLICE
డిప్యూటీ పోలీసు
సూపరింటెండెంట్లు
56.5%
43.5%
అం. తె.
A T.



EXCISE DEPT.
DY. COMMISSIONERS
ఎక్సైజు శాఖ
డిప్యూటీ కమిషనరులు
100%
00.0%
అం. తె.
A T.



EXCISE DEPT.
SUPERINTENDENTS
సూపరింటెండెంట్లు
(ఎక్సైజు శాఖ)
61.5%
38.5%
అం. తె.
A. T.



EXCISE DEPT.
ASST. SUPERINTENDENTS.
ఎక్సయిజు శాఖ
అసిస్టెంటు
సూపరింటెండెంట్లు
25.0%
75.0%
ఆం. తె.
A. T.



COLLECTORS RANK
కలెక్టరు స్థాయి.
ప్రమోషను వచ్చిన డి.
కలెక్టరులు.
29.1%
70.9%
ఆం. తె.
A. T.



Special grade Dy. Collectors.
స్పెషల్ గ్రేడ్ డి.కలెక్టరులు.
12.5%
87.5%
ఆం తె.
A. T.



Ordinary grade Dy. collectors.
సామాన్య గ్రేడు
డిప్యూటీ కలెక్టరులు.
50.3%
49.7%
ఆం తె.
A T



P.W.D.
CHIEF ENGINEERS
పి.డబ్ల్యు.డి.
చీఫ్ ఇంజనీర్లు
000.0%
100%
ఆం. తె.
A. T.



P.W.D
Superintending Engineers
పి.డబ్ల్యు.డి.
సూపరింటెండింగ్
ఇంజనీర్లు
79.2%
20.8%
ఆం. తె.
A. T.



P.W.D
Executive Engineers
పి.డబ్ల్యు.డి.
ఎక్సిక్యూటివ్ ఇంజనీర్లు
61.9%
38.2%
ఆం తె
A T


P.W.D.
Assistant Engineers.
పి.డబ్ల్యు.డి.
అసిస్టెంట్ ఇంజనీర్లు
72.9%
27.1%
ఆం. తె.
A. T.


P.W.D.
Junior Engineers
పి.డబ్ల్యు.డి.
జూనియర్ ఇంజనీర్లు
60.0%
40.0%
ఆం తె
A T







సంశయ నివృత్తికి సరియైన వివరాలని పరిశీలించండి!

ఆంధ్రసచిత్ర వారపత్రిక తేది 29.12.72 సంచిక 11 వ పేజీ చూచినట్లైతే ఆ వివరాలు దేని ఆధారంగా ప్రచురించారో గాని చాల ఆశ్చర్యకరంగా ఉన్నవి ఉభయ ప్రాంతాలలో విశేషించిన అభిమానించే పత్రికలో అలాంటి తప్పుడు పట్టికలా ఆంధ్ర ప్రాంత ప్రజల సంతృప్తి కొరకు వారి ఆదరాభిమానాలు చూరగొనుటకు ప్రచురిస్తున్నారనే భావించవలసి ఉంటుంది. ఇది ఒకవేళ మీ విలేఖరికి లభించిన తప్పుడు ప్రకటనల ఆధారంగా గాని, లేక అటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్ని పెడత్రోవ పట్టించడానికైతేనేమి, అటు ఆంధ్ర ప్రాంత ప్రజల్ని తప్పుడు ప్రచారాలతో అలజడికి ఉద్యుక్తులను చేయడానికైతేనేమి ఆంధ్ర ఉద్యోగుల సంస్థలు గాని లేక రాజధానిలోని ఆంధ్ర అధికారులైతేనేమి, బాధ్యతా రహితంగా వెలువరించిన అక్రమ ప్రకటనల ఆధారంగా ఈ పట్టికను ప్రచురించడం గనుక సంభవిస్తే దానికి ప్రచురించిన వారు స్వయంగా గాని ఇంకా ఎవరైనా నమ్మదగిన బాధ్యత గల వ్యక్తినిగాని రాజధాని నగరంలోని సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, ఉమ్మడి సంస్థలు దర్శింపజేసి సరియైన సమాచారాన్ని పొంది దానిని మీ తర్వాత సంచికలో వెలువరించిన నాడు - ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిష్పక్షపాత, స్వార్థరహిత పత్రికగా మేము కలకాలం గుర్తించగలమని హామీ నిస్తున్నాము. కాని పై వివరాలను పొందబోయే ముందు నేను ఈ ఉత్తరానికి జత చేస్తున్న కొన్ని శాఖలలోని సరియైన వివరాలను పరిశీలించవలసినదిగా మనవి చేస్తున్నాను. వివరాలు సేకరించేటప్పుడు అన్ని శాఖల వివిధ రకాల అధికారులను, సూపరింటెండెంటులను, క్లర్కు పోస్టులను వేర్వేరుగా పరిశీలించుమని మనవి అంతే గాని ప్యూనులు, చౌకీదార్లు, మాలీలు, స్వీపర్లు మొదలగు వాటిని పైవాటితో కలిపి శాతం చేయడం సమంజసం కాదని నేను మనవి చేస్తున్నాను. సంపాదకులు ఆ ప్రకటన సరిగా గమనించకుండా ప్రచురించడమూ సంభవించి యుండవచ్చుననే నా భావనను బలపరుచుతూ, మీ ప్రాంతపు పత్రిక ప్రచురణల పైన మాకు అభిమాన మున్నదనుటను కాదనక నా యీ ఉత్తరాన్ని మీ పత్రికలో ప్రచురించి, ఆంధ్ర, తెలంగాణా సోదరులకు నా అభిప్రాయాన్ని తెలియజేస్తారని ఆశిస్తూ ఆంధ్ర ప్రాంతపు పత్రికలపై తెలంగాణావారికి ఈ రకము అభిప్రాయాన్ని పారద్రోలి మమ్మల్ని సంశయ నివృత్తి చేయుమని ప్రార్థిస్తూ త్వరలోనే ఆంధ్రసచిత్ర వారపత్రికలో వివరణ ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాను.

తెలంగాణా ఎన్ జి వోస్ యూనియన్ సౌజన్యముతో

యస్. భాస్కర్‌రావు, (నల్లగొండ)

ఒక విలేఖరి సమాధానం :—

'ఆంధ్రప్రదేశ్ రాజధానిలో వివిధ ఉద్యోగాల వివరాలని తెలిపే పటాలకి ఆధారాలయిన అంకెలు అన్నీ వార్తాపత్రికలలో పడినవే

'ఈ సందర్భంలో కొన్ని మాటలు మనవి చెయ్యవలసి వస్తున్నది

'1961 లో తెలంగాణా ప్రాంతంలో అక్షర జ్ఞానం కలవారి శాతం 16.1 మాత్రమే

'అదే సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతంలో అక్షరజ్ఞానం కలవారి శాతం 23.3

'ఉన్నత విద్యాభ్యాసం పొందిన వారి శాతం కూడా ఆంధ్ర ప్రాంతంలోనే అత్యధికం అన్న సంగతి అందరికీ తెలిసిందే.

'తక్కువ విద్యాభ్యాసం కలవారు వారి అర్హతలకి తగిన ఉద్యోగాలు పొందటంలో ఆశ్చర్యం లేదు.

'ఒక పెద్ద ఇంజనీరు కన్న ఒక చిన్న ఎకౌంటెంటు ఉద్యోగం చేసే వ్యక్తి తక్కువ అని నేను అనుకోను అలాగ అనుకోరాదని సోషలిస్టు సిద్ధాంతాలు కూడా చెప్తున్నాయని నేను విన్నాను

'వివిధ సంస్థలలో మొత్తం ఉద్యోగాల శాతాలు మొదట పడిన పటాలలో ఇట్లాటిం జరిగింది

'ఇక, వివరాలు వరుసగా ఈ సంచిక పుటలలోనే వేసిన పటాలు తెలుపుతాయి

'కొన్నిటిలో ఆంధ్రప్రాంతం వారు, కొన్నిటిలో తెలంగాణా ప్రాంతంవారు అధికంగా ఉన్నా —

'— మొత్తం మీద తెలంగాణా ప్రాంతం వారే అధికంగా ఉన్నారు

'21 సిద్ధాంతం కర్నూలు వర్తిస్తుందో అప్పటికే ఆంధ్ర ప్రాంతానికి '2' కన్నా ఎక్కువ గానే కర్నూలు రాస్తున్నారు

'ఉద్యోగాల విషయం వస్తే మాత్రం మొత్తం సంఖ్యలో తెలంగాణా వారు ఎగిరి కన్నా అధికంగా ఉన్నారు!

'అర్హతని బట్టి వారు 100 శాతం ఉన్నా ఎవరికీ అంత బాధగా ఉండక పోవచ్చు

'పోటీకి భయపడి కేవలం జన్మస్థలం మీదనే ఉద్యోగాలు సంపాదిస్తామనే ధోరణి మాత్రం ఆధునిక భావాలకి విరుద్ధంగా ఉన్నదని నా నమ్మకము

'పాతకాలంలో 'శూద్రులకి, పంచములకీ కొన్ని అర్హతలు ఉండేవి కావుట; బాధ్యతలు మాత్రం కావలసినవి.

'నేడు ఆంధ్ర ప్రాంతం వారిని కొత్త 'నాలుగవ, అయిదవ' వర్ణాలవారినిగా చూడాలంటున్నారు కొందరు మునుపు కులం లేక జాతినిబట్టి మనిషి విలువని నిర్ణయించేవారుట; నేడు ప్రాం

(5౬వ పేజీ చూడండి)

పెద్ద కథ:



జీవన వలయాలు

చిత్రపు హనుమంతరావ్

(గత సంచిక తరువాయి)

తొమ్మిదింపావయ్యేసరికల్లా పద్మావతీ, సారథీ వచ్చారు. రామారావుగారు వాళ్ళిద్దరూ సాదరంగా ఆహ్వానించారు వాళ్ళిద్దరినీ లోపలకు వెళ్ళికూర్చున్నాక రాజ్యలక్ష్మమ్మ కాఫీ ఫలహారాలుతెచ్చి వారిరువురికీ ఇచ్చి లోపలకు వెళ్ళింది కొద్ది నిముషాల తర్వాత తల్లి ప్రక్కన సుతారంగా అడుగులువేస్తూ వచ్చి, చాపమీద కూర్చున్నది హేమసుందరి సారథి ఆమె రాకను గమనించలేదు శూన్యంలోకి చూస్తూ పరధ్యానంగా కూర్చున్నాడు పద్మావతి హేమసుందరివైపు కళ్ళింతవి చేసుకుని చూస్తూ కూర్చున్నది పసిడిఛాయ.. ఇంపయిన కనుముక్కు తీరు ... ఒత్తయిన బారెడు నల్లని తలకట్టు... చిన్ననోరు... సన్నని మెడ... ఎత్తయిన వక్షస్థలము.. సన్నని నడుము... ఆ అందాన్ని లోలోపల మెచ్చుకోకుండా ఉండలేకపోయింది పద్మావతి. మాటవరుసకు నాలుగయిదు ప్రశ్నలు వేసింది. హేమసుందరి తలవంచుకునే శ్రావ్యమయిన స్వరంతో సమాధాన మిచ్చింది. 'అందానికి తగ్గ స్వరం... వినయవిధేయతలు... ఈ పిల్లను భార్యగా పొందగలుగుతున్న సారథి అదృష్టవంతుడు' అనుకున్నది పద్మావతి ఆమెకు నీరజ గుర్తుకు వచ్చింది. ఈ హేమసుందరిముందు నీరజ ఏపాటిది? పెళ్ళయిన కొద్దిరోజుల్లోనే సారథి నీరజను మరచిపోతాడు అంతేకాక హేమసుందరిని చూస్తూ ఉంటే సారథిని ఓ మార్గాన పెట్టగలదన్న నమ్మకం కుదురుతున్నది.

పద్మావతీ, సారథి లేచారు. హేమసుందరి లోపలకు వెళ్ళిపోతూ ఓరకంటితో సారథివైపు చూసింది. అతడు మరోవైపు చూస్తున్నాడు. అంతవరకూ తను సిగ్గుతో అతడివైపు చూడలేకపోయింది అతడు 'తనవైపు కళ్ళింతవి చేసుకుని, నిశితంగా తనవైపు చూసే ఉంటాడు ఇప్పుడు తనకి ఎరగనట్లు చూపులు తప్పించాడు' అనుకున్నదామె.

ఇంటికి తిరిగి వచ్చాక, పద్మావతి హేమసుందరి అందచందాలూ, వినయవిధేయతలూ పొగుడుతూ చెబుతూంటే, సారథి తనకేమీ పట్టనట్లు కూర్చుండిపోయాడు

రెండురోజులు గడచిపోయాయి అప్పటికే రామారావుగారు పార్వతమ్మ ఇంటికి రెండు మూడుసార్లు వచ్చారు. 'ఏ సంగతీ చెప్పమ'ని. ఆ విషయం సారథి తల్లిదగ్గర ఎత్తలేదు. రామారావుగారిని తమ ఇంటిచుట్టూ తిప్పుకోవడం భావ్యం కాదనిపించింది పార్వతమ్మకు. ఆవిడ సారథితో అన్నది:

'మాష్టారుగారు అప్పుడే రెండుమూడుసార్లు వచ్చి వెళ్ళారు ... ఏ సంగతీ చెప్పావు కాదు.'

సారథి అవుననలేదు; కాదనలేదు.

'హేమ నీకు నచ్చిందో లేదో చెప్పావు కాదు...'

సారథి తల్లి ముఖంలోకి చూస్తూ,

'ఆ అమ్మాయి నీకు నచ్చిందా అమ్మా...' అన్నాడు.

'నాకు నచ్చింది కాబట్టే నిన్నడగడం.. కాకపోతే నేనే చెప్పేసేదాన్ని మరో సంబంధ చూసుకోమని.'

'నీకు నచ్చడమే ముఖ్యమమ్మా .. నీరజ కాకపోయాక ఏ అమ్మాయి అయినా ఒకటే. నీకు నచ్చిన అమ్మాయిని చేసుకుంటే, నిన్నయినా సంతోషపెట్టినవాడి నవుతాను.'

'అయితేసరే ... పిల్ల నచ్చిందని చెప్పి ముహూర్తం పెట్టించమంటాను...'

సారథి మరేమీ మాట్లాడక తన గదిలోకి వెళ్ళిపోయాడు.

పార్వతమ్మ ఆరోజే రామారావుగారికి కబురు పంపించింది ఆయన వెంటనే వచ్చారు. ఆవిడ 'పిల్ల నచ్చింద'ని చెప్పి, వీలయినంత తొందరలో ముహూర్తం పెట్టించమన్నది. ఆయనకు కలిగిన సంతోషం వర్ణనాతీతం.

ఆ తర్వాత సందేహిస్తూ

'మరి కట్నం కానుకల విషయం?...' అన్నాడు

పార్వతమ్మ నవ్వింది. ఆవిడ నవ్వులో నిండుదనం లేదు. 'కొడుక్కి ఇష్టంలేని పెళ్ళి చెయ్యాలిసి వస్తున్నదే' అన్న బాధ

ఇమిడి ఉన్నాగి.

'కట్నం కానుకలకు ప్రాధాన్యతనివ్వ మని ముందే చెప్పాను ... మాకు పిల్ల ముఖ్యం. పిల్ల మాకు నచ్చింది...'

'మీరు అడగలేదు కదా అని పిల్లనీ, కొబ్బరిబోండాన్నీ ఇవ్వనమ్మా ... నా శక్తికి తగినట్లు ముట్టచెబుతాను...'

'అబ్బాయికి మరి పదిహేనురోజులకన్నా సెలవులేదు... మరింక పొడిగించడానికి వీలు పడదేమో . వారం పదిరోజుల్లో ముహూర్తం పెట్టించండి .'

'మరి వెళ్ళివస్తానమ్మా...'

'మంచిది...వెళ్ళిరండి...'

* * *

రామారావుగారి ఇల్లు పెళ్ళి సందడితో కళకళ్ళాడుతున్నది.

మంగళవాద్యాలు మరింత జోరుగా వాయించారు వాద్యగాళ్ళు. సారధి మంగళసూత్రం పట్టుకుని నిలబడ్డాడు. రాజ్యలక్ష్మమ్మ కూతురిజడ ఎత్తిపట్టుకున్నది. సారధి హేమసుందరి మెళ్ళో మూడు ముళ్ళూ వేశాడు. మాంగల్యం ముడి వేస్తున్నప్పుడు అతడి చేతులు వణికి, వేళ్ళు వధువు మెడకు తగిలినాయి. వధువు సిగ్గుతో కరిగిల ఒదిగిపోయింది. పెళ్ళికి వచ్చిన పెద్దలందరూ వధూవరులపై అక్షతలు చల్లి, పిల్లా, పాపలతో కలకాలం చల్లగా కాపురం చేసుకోమని దీవించారు. పార్వతమ్మ తేలిగ్గా నిట్టూర్చింది. రాజ్యలక్ష్మమ్మ కూతుర్నీ, కొత్త అల్లుడినీ చూసుకుని తృప్తిపడ్డది. రామారావుగారు మూడవ కూతురు పెళ్ళికూడా చేసేశానని 'రిలీఫ్' పొందారు. పెళ్ళికొచ్చిన వాళ్ళంతా వధూవరులనుచూసి, ఈడూ జోడూ బావుందని అనుకున్నారు.

పార్వతమ్మ కట్నం కానుకలు ఏమీ అడగకపోయినా, రామారావుగారు లోటు చెయ్యలేదు. అయిదువేలు కట్నమిచ్చారు. పిల్లకు పసుపుకుంకుమల క్రింద ఓ ఎకరం పొలం వ్రాసి ఇచ్చారు; ఆడబడుచులు లేకపోయినా, పద్మావతికి వెయ్యిన్నూట పదహార్లు చదివించారు. వ్యవధి ఆట్టే లేకపోయినా, పెళ్ళి ఘనంగా చేశారు.

అది మొదటిరాత్రి — హేమసుందరి తెల్లనిచీర కట్టుకుని, తెల్లని జాకెట్టు వేసుకున్నది. నుదుట కళ్యాణతిలకం తీర్చి



దిద్దుకున్నది. కాళ్ళకు పారాణి పులుము కున్నది. ఆమె అక్కలు ఆమెకు మల్లెపువ్వులజడ వేశారు; దిష్టి తగలకుండా బుగ్గన చుక్క పెట్టారు ఆ తర్వాత గది లోకి పంపారు. ఆమె ముఖమంతా సిగ్గుతో కందిపోయి ఉన్నది.

వాలుకుర్చీలో కూర్చుని, శూన్యంలోకి చూస్తూ దీర్ఘాలోచనలో ఉన్న సారథి ఆమె రాకను గమనించలేదు. హేమసుందరి ఓపిగ్గా ఓ పావుగంటసేపు తలుపుదగ్గరే నిలబడ్డది ఆ తర్వాత తన ఆగమనాన్ని సూచిస్తూ చిన్నగా దగ్గింది. సారథి వెనుదిరిగి, ఒక్క క్షణం ఆమెవైపు చూసి, అతిమెల్లిగా,

'వచ్చి కూర్చో...' అన్నాడు

అతడు తనదగ్గరకువచ్చి, తనని పొదివి పట్టుకుని తీసుకుని వెడతాడనీ, ఏవేవో ఊహించుకున్నది హేమసుందరి. అతడి మాటలు విని నిరుత్సాహపోయింది. అడుగులో అడుగువేసుకుంటూ వెళ్ళి అతడిదగ్గర నిలబడ్డది

'మంచంమీద కూర్చో ..'

అనేసి కళ్ళుమూసుకున్నాడు సారథి

అతను ఏమయినా మాట్లాడతాడేమో నని చాలాసేపు ఎదురుచూసింది హేమసుందరి. చొరవచేసి మాట్లాడటానికి సిగ్గువేసింది. రెండుమూడుగంటలు గడిచాయి సారథి నిశ్చింతగా కుర్చీలో నిద్రపోయాడు.

హేమసుందరి దీర్ఘంగా నిట్టూర్చి, తలదిండు నేలమీద వేసుకుని పడుకున్నది. చాలాసేపటివరకూ ఆమె కళ్ళు మూతలు పడలేదు. భర్త ప్రవర్తనను గురించి చాలాసేపు ఆలోచిస్తూనే ఉన్నది.

తొలికోడి కూసింది. హేమసుందరికి మెలకువ వచ్చింది. కుర్చీవైపు చూసింది. సారథి ఇంకా నిద్రపోతూనే ఉన్నాడు. హేమసుందరి లేచి, మంగళసూత్రాలు కళ్ళకద్దుకున్నది. ఆ తర్వాత భర్త పాదాలు కళ్ళకద్దుకున్నది. ఆమె చేతులు అతడి పాదాలకు తగిలినాయి. కళ్ళుతెరచి, ఆమెవైపు చూశాడు. అతడి చూపులో తిరస్కార భావమున్నది ఆమె అతడివైపు చూసింది. ఆమె కళ్ళల్లో నీళ్ళు ఉబికినాయి. కళ్ళు తుడుచుకుని బయటకు దారితీసింది.

రాత్రి నిద్రలేకపోవడంవల్ల హేమసుందరి కళ్ళు ఎర్రబడినాయి. ఆమెను అక్కలిద్దరూ 'రాత్రి విన్న అసలు నిద్రపోనియ్య

జీవనవలయాలు

లేదేమిటే మరిదిగారు?' అంటూ హాస్యం చేశారు ప్రశ్నలతో ముంచెత్తారు. హేమసుందరి నోరు మెదపలేదు. సమాధానంగా నవ్వు తెచ్చిపెట్టుకున్నది.

ఆ తరువాత హేమసుందరి తన గదిలో ఏకాంతంగా కూర్చుని భర్త ప్రవర్తనను గురించి ఆలోచించసాగింది. ప్రప్రథమంగా తనకు పార్వతమ్మగారు అతడిని పరిచయం చేసినప్పుడు అయిష్టంగానే నిలబడ్డాడు. పెళ్ళిచూపులనాడు అతడివైపు చూసినప్పుడు అతడు మరోవైపు చూస్తున్నాడు. 'అప్పటికే తనవైపుచూసి, ఏమీ ఎరగనట్లు మరోవైపు చూస్తున్నాడేమో?' అనుకున్నది. మంగళసూత్రం ముడివేస్తున్నప్పుడు అతడివేళ్ళు తన మెడకు తగిలినప్పుడు, కావాలనే తాకాడనుకున్నది కాని, అతడిచేతులు వణుకుతున్నాయని గ్రహించలేదు— తలంబ్రాలు భుజంమీద పోసు

సమైక్యత

సృజనాత్మక సంక్రాంతి
సమైక్యత పెంపు విక్రాంతి

స్వారాజ్యరజతోత్సవాల
నవాగత సంవత్సరాన
సమర మయ్యో ముక్కోణ
సోదరాంధ్రుల హృదయాన సృజ.

భావోద్రేకపు భోగిమంటలు
బాలుఅందున ప్రజ్వరిల్లను
బాధ్యతెరిగి నడిపించాలి
భావి భారత యువతరాన్ని సృజ.

హరిదాసుకు వరిబియ్యం
ఫరవాలేదు నడుటు తధ్యం
నిరుపేదకు పట్టెడన్నం
కరువయ్యేను సోషలిజాన సృజ.

మూసిన విద్యాలయాలు
మూకుమ్మడి దహనాలు
మూర్ఖంగా పోలీసు కాల్పులు
మరచిపోని మరణాలు

ఆదోని తెనాలి ఒంగోలందు
అశువులర్పించిన ఆంధ్ర
అమరవీరులారా మీకు
అంజలుల ఘటింతుమేము.

—కొమ్మర్ల

న్నప్పుడు కావాలనే పోస్తున్నాడనుకున్నది కాని, అతడు పరధ్యానంగా ఉన్నాడనుకోలేదు. మొదటిరాత్రి అనుభవమయ్యాక 'తనంటే అతడికి ఇష్టంలేదేమో?' అన్న అనుమానం వచ్చింది. ఉదయం అతడి పాదాలు కళ్ళకద్దుకుంటున్నప్పుడు కాళ్ళు వెనక్కు తీసుకున్నాడు, తనవైపు తిరస్కారభావంతో చూశాడు. దీనికంతకూ కారణమేమిటి? అప్పటికే అతడి హృదయాన్ని మరో స్త్రీ ఆక్రమించుకున్నదేమోనన్న ఆలోచనవచ్చి, వెక్కివెక్కి ఏడవసాగింది హేమసుందరి. అదే సమయానికి పార్వతమ్మ ఆమెకోసం ఇల్లంతా వెదకి ఆ గదిలోకి వచ్చింది. అలికిడి కావడంతో, హేమసుందరి తలెత్తిచూసింది. పార్వతమ్మ గదితలుపులు వేసి, ఆమె దగ్గరకువచ్చి,

'నువ్వు ఏడుస్తున్నావా? హేమా ?...' అన్నది.

హేమసుందరి ఆవిడ వక్షంమీద తలఆన్చి, వెక్కివెక్కి ఏడిచేసింది. పార్వతమ్మ ఆమె వెన్ను నిమురుతూ, చీరకొంగుతో కళ్ళు తుడుస్తూ

'నువ్వు ఏమీ చెప్పకపోయినా, పరిస్థితి నేనర్థం చేసుకోగలను ... వాడి ప్రవర్తన పెళ్ళినాటినుండి గమనిస్తూనే ఉన్నాను — నువ్వు అనవసరంగా దిగులుపడతావని, నిన్ను వెతుక్కుంటూ వచ్చాను ... పిచ్చిపిల్లా . ఎలా తయ్యారయ్యావో నోసారి అద్దంలో చూసుకో ...వెళ్ళి మొహం రుద్దుకునిరా... నీతో మాట్లాడాలి...' అన్నది.

పార్వతమ్మ కుర్చీలో కూర్చున్నది. హేమసుందరి వెళ్ళి ముఖంరుద్దుకుని, నుదుట కుంకుమ దిద్దుకుని వచ్చి ఆవిడ ప్రక్కనే కూర్చున్నది.

పార్వతమ్మ అరమరికలు లేకుండా, సారథి నీరజను ప్రేమించడమూ, పెళ్ళికి తను అంగీకరించక పోవడమూ క్లుప్తంగా చెప్పి,

'నా కొడుకు చెడ్డవాడుకాదు హేమా... వాడికి వయసయితే వచ్చింది... పెద్ద చదువయితే చదివాడు...ఆఫీసరు ఉద్యోగమయితే చేస్తున్నాడు ... కాని వాడిది పసిపిల్లల స్వభావం ... తను కోరుకున్నది కాదంటే ని గ్రహించుకోలేడు...వాడిని మరపించాలి... నువ్వు వాడిని ఓ దారిని పెట్టగలవనే నమ్మకం నాకుఉంది ... నువ్వంటే నాకు చాలా ఇష్టం హేమా...అలాంటిది నీకు

చెప్పింది

'పెళ్లయి ఆట్టే రోజులు కాలేదమ్మా... కొద్దిరోజులు ఉంచుకుని పంపుదామను కుంటున్నాం...' అన్నారు రామారావుగారు.

'ఈసారికి మీరు అభ్యంతరం పెట్టకండి. నేనేంచేసినా హేమ సుఖం దృష్టిలో పెట్టుకునే చేస్తున్నా...కొద్దికాలం పోయాక నేనే పంపిస్తాను...'

'వదినగారు పెద్దవారు...ఆవిడ మాటను కాదనడమెందుకు? ... మనం పంపించమన్నప్పుడు ఆవిడ పంపించనంటారా? ... అయినా హేమ పైఇంటికి వెళ్ళడంలేదు. వదినగారు దాన్ని కన్నకూతురిలా కడుపులో పెట్టుకుని చూసుకుంటారు...' అన్నది రాజ్యలక్ష్మి.

'సరేనమ్మా... పెద్దవారు మీరు.. మీ ఇష్టప్రకారమే కానివ్వండి...' అన్నారు రామారావుగారు.

*　　　*　　　*

సారధి ఆఫీసులో చేరవలసిన రోజుకు ముందురోజే పార్వతమ్మా, సరస్వతమ్మా, సారధీ, హేమసుందరీ మద్రాసు చేరుకున్నారు. సారధి ఉంటున్న ఇల్లు చూసి పార్వతమ్మ ఆశ్చర్యపోయింది. అది కొడుకు చెప్పినట్టు చిన్న ఇల్లుకాదు. కొడుకు చిన్న ఇల్లని ఎందుకుచెప్పాడో అర్థం చేసుకున్నదావిడ.


ఆరోజు హేమసుందరికీ, పార్వతమ్మకూ ఇల్లు సర్దడంతోనే సరిపోయింది. సారధి తనకేమీ పట్టనట్టు శూన్యంలోకి చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తూ హాల్లో కూర్చున్నాడు. మరునాడు తను ఆఫీసుకు వెళ్ళాలని గుర్తుకు వచ్చినప్పుడల్లా, నీరజకు తను చేసిన అన్యాయం కళ్ళముందు మెదులుతున్నది. ఆమెకు తన ముఖం ఎలా చూపాలో అర్థం కావడంలేదు.

ఆరాత్రి సారధికి కంటిమీద కునుకు లేదు.

తెల్లవారింది.

సారధి వేళకు ఆఫీసుకు చేరుకున్నాడు. తన గదిలోకి వెడుతూ, అప్రయత్నంగా నీరజ 'సీటు'వైపు చూశాడు. ఆ సీట్లో నీరజలేదు. మరో అమ్మాయి కూర్చుని ఉన్నది. సారధి తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. నీరజ తన ముఖం చూడటం ఇష్టపడక సీటుమార్చుకుని ఉండవచ్చు; లేదా తను ఆఫీసులో చేరుతున్నట్టు తెలిసి సెలవుపెట్టి ఉండవచ్చు. సారధి తన సీట్లో కూర్చుని

రూపం : ఊపిరి



— డా॥ సి. నారాయణరెడ్డి

కోట చిక్కగా వుంటుంది
వెలుతురు పల్చగా వుంటుంది.
అయినా వెలుతురంటేనే నాకు
అంతులేని అభిలాష

రూపం చిక్కగా వుంటుంది
ఊపిరి పల్చగా వుంటుంది
అయినా ఊపిరంటేనే నాకు
అవధిలేని ఆశ.

రాళ్లుంటాయి రత్నాలుంటాయి
బీళ్లుంటాయి సెలయేళ్లుంటాయి
పాపాలుంటాయి పరమపుణ్యాలుంటాయి
కోపాలుంటాయి చంద్రదీపాలుంటాయి
అన్నిటినడుమ అల్లుకునే
అఖండచేతన ఒకటుంది.
ప్రపంచాన్ని పలికించే
ప్రాణస్పందన ఒకటుంది

మనసు నగిషీ బ్రహ్మాండం
సంక్రమించినప్పుడు,
యాంత్రికతకి రెండుకాళ్ళు
తెగిపోయినప్పుడు;
పచ్చితో ఒదగలేని బొమ్మలెండాలు
పట్టిపోయినప్పుడు;
కుంగిన మనసును పొంగించే—
కోటి ఆశల కుసుమం విడిపించే—

అంధతమస్సులో కొట్టుకునే మనిషిని
అపూర్వ వ్యక్తిగా శిల్పించే—
ఆ ఊపిరి కావాలని నా ఆరాటం.
అందుకే అసురశక్తితో ఈ పోరాటం.

ఊపిరి పునాదిలాంటిది
ఉక్తి ముఖద్వారం లాంటిది.
చూపు గవాక్షం లాంటిది
రూపం గోపురం లాంటిది.

నిత్యం నేను కోరుకునేది
మృత్యువును నిర్జించే చైతన్యకాంతిని.
ఊపిరితో పురోగమించే
రూప సంక్రాంతిని.

ఆఫీసు కాగితాలు చూడటంలో నిమగ్నుడయ్యాడు. కొద్దిసేపు గడిచాక 'హెడ్ క్లార్క్' శ్రీనివాసన్ అతడి దగ్గరకు వచ్చి పెళ్ళి విశేషాలు అడిగాడు. సారధి ఏదో చెప్పాడు. ఏం చెప్పాడో అతడికే తెలియదు. శ్రీనివాసన్ బయటకు వెడుతూ, 'అన్నట్టు తంగమణిని పరిచయం చేస్తానుండండి...' అని నీరజ సీట్లో కూర్చుని ఉన్న అమ్మాయిని వెంటబెట్టుకుని వచ్చాడు.

'ఈవిడ తంగమణి. నీరజగారి వేకెన్సీలో తీసుకున్నారు...'

సారధి 'ఉలిక్కి' పడ్డాడు.

తంగమణి అతనికి నమస్కరించింది. మాట వరుసకు నాలుగు ముక్కలు మాట్లాడి ఆమెను పంపేశాడు సారధి. తంగమణి వెళ్ళాక శ్రీనివాసన్ అన్నాడు.


'నీరజగారిలాగే తంగమణి కూడా 'సిన్సియర్ వర్కర్...'

సారధి మెల్లగా అన్నాడు:

'నీరజకు ఏమయింది? రిజైన్ చేసిందా...'

శ్రీనివాసన్ కొద్దిక్షణాలు [illegible]

దూడ పాలకు ఎంగిలి లేదు



బులుసు వేంకటరమణయ్య — ధర్మపథం

ఆవును పాలు పితికేటప్పుడు మొదట దూడను తల్లి దగ్గిరికి విడుస్తారు. ఆవు చేపి, పాలను విడుస్తున్నప్పుడు దూడ తాగడం ప్రారంభిస్తుంది. ఆ సంగతి కని పెట్టిన వెంటనే దూడను కట్టివేసి, చెంబులోకి పాలు పితుకుతారు. దూడ విడిచిన పొదుగునుంచే పాలు పితికినా అవి ఏంతమాత్రం ఉచ్ఛిష్టం కావు. అవి దేవుని నైవేద్యానికి పనికివస్తాయి. ఆ పాలు ఎంగిలివి అయితే ఎంగిలివి కాని పాలు లభించనే లభించవు.

ఈ విషయాన్నే బ్రహ్మదేవుడు ఒకప్పుడు పరమేశ్వరుడికి వివరించి చెప్పవలసి వచ్చింది.

ఒకప్పుడు పరమేశ్వరుడు హిమాలయం పై తపస్సు చేసుకుంటున్నాడు. ఆ చుట్టు ప్రక్కల వున్న పచ్చిక బయళ్లలో ఆవులు మేస్తూ వుంటాయి. దూడలు పాలు తాగుతూ చెంగుచెంగున గంతులు వేస్తూ వుంటాయి ఒకప్పుడు ఒక దూడ పాలు తాగిన వెంటనే గంతులు వేస్తూ శివుని దగ్గిరకి వచ్చింది. దాని నోటిలోని పాల నురుగునుండి ఒక బిందువు శివునిమీద పడింది.

తనమీద ఉచ్ఛిష్టం పడినందువల్ల శివునికి ఎంతో కోపం కలిగింది. ఆయన మూడవకన్ను తెరిచి పశువుల వైపు చూచాడు. ఆ చూపులో అగ్నితో సమాన మైన తీక్ష్ణమైన తేజస్సు గోవులమీద వ్యాపించింది. ఆ గోవులు ఆ తేజస్సు యొక్క తాపానికి నల్లగా అయిపోయాయి. అవి శివుణ్ణి చూచి భయంతో నలుదిక్కులా చెదరిపోయాయి.

అప్పుడు బ్రహ్మదేవుడు శివునివద్దకు వచ్చి, దూడనోటి పాలనురుగుకు ఎంగిలి లేదని వివరంగా చెప్పి ఆయనను శాంత పరిచాడు. శివుడు ప్రశాంతమైన దృష్టిని ఆ గోవులపై ప్రసరింపజేయగా అవి మామూలుగా ఉండిన వర్ణాన్ని పొందాయి.

బ్రహ్మదేవుడు సంతోషించి, శివునకు ఒక వృషభాన్ని బహూకరించాడు. అది శివునికి వాహనమయి నందీశ్వరుడుగా పేరు పడింది. ●

జీవనవలయాలు

లేదు, చివరకు గాఢంగా నిట్టూర్చి, 'మీరు టీపు' మీద వెళ్లిన వారం పదిరోజులకు అనుకుంటా... నారోజా పిచ్చిదానిలా నవ్వుతూ, అరుస్తూ, ఏడుస్తూ వచ్చింది... ఆ తర్వాత తండ్రి వచ్చి ఆమెను తీసుకుని వెళ్ళాడు...ఆమెకు పిచ్చి ఎత్తింది... ప్రస్తుతం ఆమె 'పిచ్చాసుపత్రి'లో ఉంది... పాపం చాలా మంచి అమ్మాయి ...' అన్నాడు.

సారథి ఏమీ మాట్లాడలేక పోయాడు. శ్రీనివాసన్ వెళ్లిపోయాడు.

సారథి చాలాసేపు అచేతనంగా కూర్చుండి పోయాడు. అతడి మనసు వికల మయింది. అతడి దృష్టి ఆఫీసు కాగితాల మీద పోలేదు. నీరజ కళ్ళముందు మెదల సాగింది...ఆమెకు పిచ్చి ఎత్తిందంటే నమ్మ శక్యం కావడంలేదు. అతడికి తల్లి మాటలు గుర్తుకు వచ్చినాయి. నీరజను తను పెళ్లిచేసుకుని ఉంటే? చిన్న మామయ్య జీవితంలాగే తన జీవితమూ తయారయ్యేనేమో? అమ్మ నిజమే చెప్పింది' అనిపించిందతనికి.

అతడి కళ్లముందు నీరజ స్థానంలో హేమసుందరి మెదలసాగింది. హేమసుందరి అందంగా ఉంటుంది. ఆమె కళ్ళల్లోనూ ముఖంలోనూ అమాయకత్వమే వున్నది. రూపానికి తగిన మనసు ఆమెది. పెళ్ళి నాటి నుండీ ఆమె ఎడల తన ప్రవర్తనను మననం చేసుకుని, 'అనవసరంగా నో అమాయకురాలిని హింసాను' అనుకుని పశ్చాత్తాప పడ్డాడు సారథి.

ఆ సాయంత్రం సారథి ఇంటికి వెడుతూ, భార్యకు నో ఖరీదయిన చీర కొన్నాడు; మల్లెచెండు తీసుకున్నాడు.

అతడు వెళ్లేసరికి హేమసుందరి హాల్లో కూర్చుని వారపత్రిక చదువుతున్నది. అత డిని చూసీ చూడటంతో కాఫీ తేవ డానికి లోపలకు వెళ్ళబోయింది. ఆమె రెండడుగులు వేసిందో లేదో.

'హేమా...' అన్నాడు సారథి,

హేమసుందరికి అడుగులు ముందుకు పడలేదు. భర్త తనను ఇంతవరకూ ఎన్నడూ పేరుపెట్టి పిలవలేదు. అది 'కలో నిజమో' అర్థంగాక అతడివైపు చూసింది. సారథి ఆమెవైపు నడిచాడు. ఆమె రెండడుగులువేసి అతడిదగ్గరకు వెళ్ళింది. అతడు ఆమెకు సొదివిపట్టుకుని, తల పైకెత్తి ఆమె కళ్ళల్లోకి చూస్తూ,

'నీకేం తెచ్చానో చూశావా హేమా?...' అన్నాడు.

హేమసుందరి కళ్ళల్లో ఆనందరేఖలు చిందులాడినాయి. అతని వక్షంపై తల వాల్చి, కళ్ళుమూసుకుని, తన్మయత్వంలో మునిగిపోతూ, మృదుమధురమయిన స్వరంతో అన్నది :

'ఏమీ అక్కర్లేదు ... ఇంకేమీ అక్కర్లేదు ... మీ హృదయంలో కాస్త జాగా ఇవ్వండి...అంతే చాలు...'

ఆరోజు మొదలు సారథికి భార్యపై ప్రేమానురాగాలు దినదినాభివృద్ధి కాసాగి నాయి. అతడి హృదయఫలకంమీద నీరజ చిత్రం రానురాను లేతవర్ణందాల్చి అదృశ్య మయిలది, హేమసుందరి చిత్రం ఆ స్థానాన్ని ఆక్రమించుకుని రోజురోజుకూ వన్నెతెచ్చుకుని స్థిరపడ్డది.

నీరజకు పిచ్చియెత్తడానికి కారణం ఏమి టయి ఉంటుందో సారథి ఎన్నడూ ఆలో చించలేదు !

(అయిపోయింది) ●

విజయం సాధించిన విజయలలిత



విజయలలిత

'బాజీగర్' హిందీచిత్రం చూచి, 'బాగా చేశావమ్మాయ్' అని ఏ. వి. యం. వాళ్ళు అన్నప్పుడు నా మనస్సు ఎంతో పరవశించి, 'ఫర్వాలేదు, నా నటన ప్రముఖుల దృష్టిలో పడిందన్న సంతృప్తి గల్గింది నాకు' అంది విజయలలిత.

చదరంగం...

జీవితమనేది ఒక చదరంగం లాంటిది. ప్రతిమనిషి ఏనాడో ఒకనాడు (ఎన్ని ఎదురుదెబ్బలుతిన్నా) తాననుకొన్న గమ్యాన్ని చేరుతాడు. కాని అలా జరగడానికి కొన్ని దినాలే పట్టవచ్చు, లేక కొన్ని వత్సరాలు పట్టవచ్చు. అది వారివారి అదృష్టం-టాలెంటుపై ఆధారపడి వుంటుంది.

చిన్నచిన్న పాత్రలు వేయడంతో తన తెర జీవితాన్ని ప్రారంభించిన విజయలలిత, నాట్యకత్తెగా నటించి, కొంత అనుభవాన్ని గడించి, వ్యాంపుపాత్రలు ధరించి, ఆ అనుభవ ప్రభావంతో రౌడీరాణి, రివాల్వర్‌రాణి లాంటి క్రయిమ్ చిత్రాల్లో విన్యాసాత్మక భావాలతోకూడిన వీరవనితగా తన శక్తి సామర్థ్యాలను బహిర్గతముచేసి, అందరిచేత భేష్ అనిపించుకొని, భావిలో కథానాయిక వేషాలనే వేస్తానన్న నిర్ణయాన్ని తీసుకొన్న విషయం మీకందరికీ తెలిసిన విషయం.

వదిలిన చిత్రాలు

తన ధ్యేయాన్ని మార్చుకోకూడదన్న దృఢసంకల్పంతో, ఇటీవల వచ్చిన కొన్ని అవకాశాలనుకూడ అంగీకరించలేదు, నాయికగా తాను నిలబడగలనన్న ఆత్మస్థైర్యం, విశ్వాసం ఆవిడకుండడం ప్రశంసనీయం.

'సాఫ్ట్‌రోల్స్ అంటే నాకు చాలా యిష్టం' అంది విజయలలిత. 'మూగప్రేమ', 'తాళిబొట్టు'లాంటి చిత్రాల్లో విజయలలిత పాత్రలు ఒకవిధంగా సాఫ్టు అయినవే. చెయ్యాలన్న కుతూహలం వుంటే చాలదు, చేసి నిరూపించాలి. అన్న తలంపుతోనేమో, ఆ చిత్రాల్లో తన పాత్రలకు పూర్తి న్యాయం చేకూర్చగల్గింది. ప్రస్తుతం 'మల్లమ్మకథ'లో విజయలలితదొక సింపతిటిక్ రోల్. రషస్ చూచినవారు బాగానే చేసిందంటున్నారు. 'ప్రేమపతులు' చిత్రంలో మరో వైవిధ్యమైన భూమిక. అమరనాథ్ చిత్రం 'బాలయోగి'లో ఇంకోరకమైన పాత్ర. వై. వి. రావుగారి చిత్రంలో టైటిల్ రోల్‌ను ధరిస్తుంది.

మాటల సందర్భంలో హిందీ చిత్రరంగం ప్రస్తావన రాగా, అక్కడి వాతావరణం, ఆ ప్రజల మనోభావాలు ఎలా వుంటాయో అన్న విషయాలనుగూర్చి ఇలా చెప్పింది.

రిహార్సలు లేకుండా షాటు

'అవకాశం రావాలేగాని, హిందీచిత్రంలో నటించేందుకు కళ్ళకద్దుకొని ఒప్పుకుంటారు. కారణం ఏమిటని మీరడగొచ్చు. క్రొత్తవారు ఎవరుపోయినా, వీరు క్రొత్త, వీరు పాత అన్న ఇన్‌ఫీరియారిటీ ఫీలింగును కనపర్చరు. వారికి తెలియని విషయాల్ని విపులంగా చెప్తారు. ప్రతి ఆర్టిస్టు తనకు తెలియకుండానే బాగా నటించేసేటట్లు వుంటుంది అక్కడి ఎంకరేజ్‌మెంటు. ఇది ఎంతవరకు నిజం అన్నమాటకొస్తే, వారి రంగానికి క్రొత్తదాన్నైన నాచేత ఫస్టుషాటునే రిహార్సల్సు లేకుండా చేయించుకొన్నారంటే వారెంతటి సమర్థులో మన కర్థమవుతుంది.

ఇకపోతే, పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ నుండి కొంతమంది క్రొత్తతారలను ఎన్నుకొని, క్రొత్తరకం చిత్రాలను నిర్మిస్తున్నారు, విజయాలను సాధిస్తూనేవున్నారు ఆరంగం నిర్మాతలు. ఇలా జరగడానికి కారణాలేమిటని ప్రశ్నించుకొంటే మనకు రెండేరెండు ప్రత్యక్ష సాక్ష్యాలు సమాధానంగా ఎదురౌతాయి. ఒకటి. ఆ ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్టిస్టుకు ఇవ్వబడే కోచింగ్ అలాంటిది, మరొకటి, ఆర్టిస్టు కనబర్చే ఆసక్తి, శక్తిసామర్థ్యాలు అలాంటివి.

అభిరుచులు వేరు

హిందీలోలాగా న్యూ వేవ్ చిత్రాలను తెలుగులో ఎందుకు నిర్మించకూడదు, తెలుగు ప్రజలుమాత్రం వెర్రివాళ్ళా? ఆదరించకపోతారా? అని అక్కడే తెలుగుప్రజలుమాత్రం వెర్రితేవుంటే ఎందుకు ఆదరించరన్న ప్రశ్న వుదయించవచ్చు. ఆదరింపబడవనిమాత్రం చెప్పను. అలాంటి థీమ్సుగల చిత్రాలు అక్కడి ప్రజల అభిరుచులకు అనువుగా వుంటాయి. కాని మన సంఘం, మన అభిరుచులు వేరు.

హిందీలో క్రయిమ్ చిత్రాలు అర్థికే విజయాన్ని ప్రజల అభిమానాన్ని పొందగల్గినప్పటికీ, సెంటిమెంటల్‌గా అక్కడివారికి ఒక అబల పల్వురి ఘరానా మనుష్యులను ఒంటరిగా ఢీకొనడం కాస్త విడ్డూరంగా వుంటుంది. అందుకు కారణం, ఇప్పటివారి కథానాయికలెవరు అలాంటిపాత్రల్లో కన్పించకపోవడమే' అని హిందీరంగంలో తనకు గల పరిచయాన్ని పురస్కరించుకొని, కొన్ని విషయాలను చెప్పింది విజయలలిత.

ద్విపాత్రాభినయం

త్వరలో విజయలలిత టాలెంటుకొక అగ్నిపరీక్ష. ఆవిడ తన నటనా పరిధిలో మరో మెట్టు ముందుకువెళ్ళే సమయం ఆసన్నమైంది. ఏమిటా పరీక్ష అని మీరడగొచ్చు. అదే విజయలలిత చెయ్యనున్న ద్విపాత్రాభినయం. 'లోగడ 'చలాకీరాణి—కిలాడీరాజా' చిత్రాన్ని నిర్మించినవారు విజయ్ దర్శకత్వంలో తియ్యనున్న చిత్రంలో రెండు విభిన్న మనస్తత్వాలు గల్గిన పాత్రలను పోషించబోతూంది విజయలలిత. ఆవిడ ఈ ద్విపాత్రాభినయంలో నెగ్గితే, తన భవిష్యత్తు మరింత మెరుగ్గా వుంటుందని ఆశించవచ్చు.

— శ్రీనివాస్

పెద్దపండుగ — పెద్దలపండుగ

ఆంధ్రులు ఆమోద ప్రమోదాలతో చేసుకొనే పండుగలలో — పెద్ద సంక్రాంతి, వసుమ లేక తెలుగుల పండుగ ముఖ్యమైనవి. పండుగనాటికి ఒక నెల రోజుల ముందునుంచీ (ధనుర్మాసం ప్రారంభం నుండి) ఆడపడుచులు గృహావరణాలు చిత్రవిచిత్రమైన ముగ్గులతో — ముద్దబంతిపూలతో, పెద్ద గుమ్మడిపూల గొబ్బిళ్లతో ప్రతినిత్యం — శోభాయమానంగా ఆడుకుంటూ పాడుకుంటూ అలంకరిస్తారు. అంతేకాదు. 'గొబ్బెమ్మలతో — గొబ్బితట్టు తట్టుదాము రారే' అని ఆడపిల్లలు తమ స్నేహితురాండ్రను ఆహ్వానిస్తారు.

కన్నెలు 'గొబ్బిళ్ళు' అని పేడబొమ్మలు పెట్టి గొబ్బిపాటలు పాడే సంప్రదాయం ఉంది.

ఆడపిల్లల గొబ్బి సంరంభం చూడండి ఎంతటి ఉదాత్తమైందో!

"కొలని దోపరికి గొబ్బిళ్ళో, యదు
కులస్వామికిని గొబ్బిళ్ళో
కొండ గొడుగుగా గోవుల గాచిన
కొండుక శిశువుకు గొబ్బిళ్ళో,
దండగంపు దైత్యుల కొల్లను తల
గుండు గండనికి గొబ్బిళ్ళో,
పాంచ విధుల శిశుపాలుని గొట్టిన
కోపగానికిని గొబ్బిళ్ళో,
వెన్నల గంసుని యిడుముల బెట్టిన
గోప బాలునికి గొబ్బిళ్ళో,
దండవైరులను తరిమిన దనుజారి
గుండె దిగులునకు గొబ్బిళ్ళో,
వెండి పైడి యగు వేంకటగిరిపై
కొండయ్యలకును గొబ్బిళ్ళో." —

ఇది అన్నమాచార్యుల వారి ప్రసిద్ధమైన గొబ్బి పదం. 'మాసానాం మార్గశీర్షోహం' — మార్గశీర్ష మాసమును "నేనే" అన్నాడు శ్రీకృష్ణ భగవానుడు గీతలో. అందుకే నేమో మార్గశిర మాసంలో గృహిణులు, బాలికలు గుమ్మాల ముందట గుంపులు కట్టి వలయాకారంగా తిరిగి గొబ్బిని తడుతూ గొబ్బిపాటలు పాడతారు. మధ్యలో ఒక తట్టలో గొబ్బి దేవతను (ఆవుపేడముద్దను) ఉంచుతారు. బాగా విరియబూసిన గుమ్మడి పూవొకటి దానిపై గుచ్చి పసుపు కుంకుమలతో తీర్చిదిద్ది దేవతని తిరుగా [illegible]

ఈ దేవతని ఇంటింటికి తీసుకొని వెళ్ళి ముందు పాటలు పాడి [illegible] చిత్రమైన [illegible] చూపుతారు.

ఈ నెలంతా గోవును పూజించాలని మన శాస్త్రాలు చెబుతున్నాయి. కానీ ప్రతివారికీ ఆవు ఉండదు కదా! ఆవుపేడతో గోవుగా చేసి పూజించాలని వ్యాసుల వారి ప్రబోధం. బ్రాహ్మ ముహూర్తంలో "గోమాత" పూజవల్ల [illegible] బ్రహ్మతేజస్సు వృద్ధి చెందుతుంది. అంతేకాక [illegible] పక్షపాతం [illegible] గోమాత కూడా "బ్రహ్మతేజస్సు" కలిగిస్తుంది! బ్రహ్మతేజస్సు [illegible] ప్రతీకం 'గోమాత' [illegible] పూజిస్తున్నారు. గోమాతే — గోవమ్మగా, "గొబ్బెమ్మ"గా మారింది.

ధనుర్మాసంలో తెలుగు దేశంలోని బాలికలు తెల్లవారి జామున్నే లేచి గోమయంతో బొమ్మలుగా చేసి ముంగిళ్లలో ముగ్గులు పెట్టి పూలతో అలంకరించి పూజిస్తారు! తర్వాత ఇలా ప్రార్థిస్తారు!

"సుబ్బి గొబ్బెమ్మా సుబ్బణ్ణివ్వావె
తామర పువ్వంటి తమ్ముణ్ణివ్వావె
చామంతి పువ్వంటి చెల్లెల్నివ్వావె!"

అని ఆరంభించి — అసలు కోర్కెలు బైటపెడతారు —

"మొగలి పువ్వంటి మొగుణ్ణివ్వావె
గుమ్మడి పువ్వంటి కొడుకూ నివ్వావె" —

అని

ఈ నెల రోజులూ పెట్టిన గొబ్బెమ్మలను పిడకలు చేసి గొబ్బి పండుగనాడు [illegible] చేస్తారు. గొబ్బి పండుగే 'భోగి' పండుగగా మారింది. భోగి అనే పదంలోనే 'భోగం' ఇమిడి ఉంది. స్త్రీలు సావిత్రి, గౌరీ [illegible] రోజే ఆరంభిస్తారు. ముత్తయిదువులను పేరంటానికి పిలిచి [illegible] పిల్లలకు భోగిపళ్ళు పోస్తారు. ప్రతియిల్లూ [illegible] కళలతో — జాజ్వల్యంగా భాసిస్తుంది!

రైతులు సంవత్సరమంతా కష్టపడిన కష్టానికి ప్రతిఫలం లభిస్తుంది. ధాన్యపు రాసులతో ప్రతి రైతు గృహం కళకళలాడుతూ ఉంటుంది.

సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. సూర్యుడు ఉత్తర దిక్కుగా ప్రయాణం ప్రారంభించే సమయం కనుక దీని "ఉత్తరాయణ పుణ్యకాలం" అన్నారు. సూర్యుడు మకర రాశి [illegible] ప్రవేశించినప్పుడు ఎవరు [illegible] వేయడో — వారు ఏడు జన్మల రోగిగా [illegible] దరిద్రుడుగా పుట్టునని స్కాందపురాణంలో చెప్పబడి ఉంది.

క్రొత్తబియ్యంతో "పొంగలి" వండి సంక్రాంతి లక్ష్మికి నివేదిస్తారు. నాడు సంక్రాంతి రోజున చేసిన దానము తిరిగి ప్రతి జన్మలోనూ పొందగలరట! భారతవీరుడైన భీష్మాచార్యులు "అంపశయ్య"పై పరుండి పరమపవిత్రంగా ఉత్తరాయణంలోనే ప్రాణాలు వదలటానికి నిర్ణయించుకొన్నారు [illegible] ఉత్తరాయణం — పావనమైన ఆరోగ్యం కూడా


సంక్రాంతి పురుషుడు ఏ జంతువుపై స్వారీ చేసి వస్తాడో — దానిననుసరించి ఆ సంవత్సర ఫలితాలను — జ్యోతిశ్శాస్త్రవేత్తలు నిర్ణయిస్తారు.

[illegible] పవిత్రమయిన సమయంలో తెల్లవారుజామునే స్నానం చేయడం మనం [illegible]

బ్రాహ్మణులు గుమ్మడికాయలు (కూష్మాండ దానం) [illegible] పండుగ ఇచ్చి [illegible] [illegible] గంగిరెద్దుల వాళ్ళు, హరిదాసులు — [illegible] [illegible] కనువిందు చేస్తారు.

[illegible] పిల్లలు [illegible] అల్లరి చేస్తూ [illegible] ఆహ్వానించి — [illegible] కానుకలతో — [illegible] ఆనందిస్తారు గృహస్థులు.

క్రిక్కిరిసిన పుత్తళ్ళు — మకరరాశి [illegible]



సంక్రాంతి ముగ్గు

(చిత్రకారుడు: శ్రీ వై. బాలయ్య)

రాశి దేవత" గా ఆరాధిస్తారు. ఈజిప్షియన్వాస్తు శాస్త్రవేత్తలు కూడా "సూర్యుడు మకరరాశి"లో ప్రవేశించటం నైలునది పొంగటానికి సూచన అని పేర్కొన్నారు.

కనుమ — ఇదే పశువుల పండుగగా ప్రసిద్ధి చెందింది! పశుగణాన్ని పరిశుభ్రంగా కడిగి రంగురంగులతో పసుపు కుంకుమలతో అలంకరించి పొంగలి నివేదన చేసి, వాటికి తృప్తిగా ఆహారం పెడ్తారు రైతుబిడ్డలు. ఆంధ్రదేశం కోడిపందాలకు పుట్టినిల్లు. ఈనాడూ కోడి పందాలకు పుట్టినిల్లే. కోడి పందాలులేని గ్రామం లేదంటే అతిశయోక్తిమీ కాదు!

ఈ మూడు రోజులు ప్రకృతి అంతా సింగారించుకొన్న నవవధువులా కనిపించి జీవరాసులన్నిటికీ — ఆహ్లాదాన్నిచ్చే రోజులివి.

ఒక కవీంద్రుని భోగిసంక్రాంతుల స్వాగతగీతాన్ని పాడుకుంటూ పోదాం!

"కల్యాణి కలకంఠి ఈ కన్నె, సంక్రాంతి
భోగాల బాల ఈ భోగి సంక్రాంతి
వేడుకల్ విప్పార తోడి తెత్తాము
ప్రియమ్మైన పాటలన్ పిలిచి వత్తాము
రావేమె రావేమె రాగాల కొమ్మ
రావేమె రావేమె రతనాల బొమ్మ" —

— వేదం రామశాస్త్రి ●



జరిగిన కథ

రామ్మూర్తికి ఇద్దరు కొడుకులూ, ఒక కుమార్తె. పెద్దవాడు ప్రసాద్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండవ వాడు కొంచెం అల్లరిచిల్లరగా తిరుగుతుంటాడు. కుమార్తె లక్ష్మి పెళ్ళికి ఎదిగి వుంది. భార్య కాంతమ్మ రోగిష్టిది. కాంచన ప్రసాద్ ఆఫీసులోనే పని చేస్తున్నది. ప్రసాద్ కాంచనా ప్రేమలో పడ్డారు. అందుచేత తండ్రి తెచ్చిన సంబంధానికి ప్రసాద్ ఇష్ట పడలేదు. ప్రసాద్, కాంచనలు మరింత దగ్గరయ్యారు. పెళ్ళి చేసేసుకున్నారు. ప్రసాద్‌కి పిల్లనివ్వాలను కున్న సత్యనారాయణకిది చాలా బాధ కలిగింది. రామ్మూర్తిని అవమానం చేసుకున్నాడు. ఆలస్యంగా వచ్చాడన్న సాకుతో అతన్ని ఉద్యోగంలోనుంచి తీసేశాడు. లక్ష్మికి సంబంధాలు చూస్తున్నారు. పెద్ద కొడుకు ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. కుమార్తె పెళ్ళికి ఇల్లు తనఖా పెట్టి, ఆ డబ్బును కొడుకు చేతికిచ్చాడు రామ్మూర్తి. ప్రసాద్ ఆ డబ్బును స్వంతం చేసుకున్నాడు. పైగా ఆస్తి లోనూ, ఇంటిలోనూ వాటా అడిగాడు. భార్యకి రజనీకుమార్ కథ చెప్పాడు రామ్మూర్తి. శాంతమ్మ గారికి బాగా జబ్బు చేసింది. లక్ష్మి కంగారు పడింది. చిట్‌ఫండ్‌కి సంబంధించిన డబ్బును రాజా తీసుకుపోయాడు. రామ్మూర్తిని పోలీసులు పట్టు కున్నారు. రజనీకుమార్ అతన్ని విడిపించాడు. రజనీ కుమార్‌ని లక్ష్మికి పరిచయం చేశాడు రామ్మూర్తి.

16

మర్నాడు ఉదయం రామ్మూర్తి 'బాబూ! యీ డబ్బు నీకు యెక్కడిది? పోలీసులు నన్ను అరెస్టు చేసిన సంగతి అసలు నీకు యెలాగ తెలిసింది?' అని రజనీ కుమారును ప్రశ్నించాడు.

'ఈ మధ్యను భారతీయ చిత్రకళా పరిషత్తువారు ఒక పోటీని నిర్వహించారు. నేను గీసిన 'హిమాలయాలు' అనే చిత్రానికి ఆ పోటీలో మొదటి బహుమతి వచ్చింది.

మొదటి బహుమతిగ రెండువేల అయిదు వందల రూపాయలు త్వరలోనే పంపిస్తామని పరిషత్తువారు నాలుగురోజుల క్రిందట ఉత్తరం వ్రాశారు. స్వామీజీ కూడా ఆ ఉత్తరం చూసి చాలా సంతోషించారు. అంటూ రజనీ చెప్పడం ప్రారంభించాడు.

'మొన్న ఉదయం పత్రికలో మీ గురించి వార్త పడింది. గణేష్ చిట్‌ఫండు కంపెనీలో డబ్బు రూ 2000 అపహరణ—గుమస్తా అరెస్టు' అనే వార్తతో పాటు మీ ఫోటో కూడా ప్రచురించ బడింది. నేను ఆ వార్తను చూశాను కాని మీరు డబ్బు అపహరించారనే వార్తను నేను యెంత మాత్రం నమ్మలేదు.

స్వామిజీకి కూడా ఆ పత్రిక చూపించాను. ఆయన కూడా ఆ వార్తను నమ్మలేక పోయారు.

'బాబుగారు డబ్బు తీసుకోక పోయినా, ఆయన్ను విడిపించడానికి ముందుగా డబ్బు కావాలి కదా! అందుచేత నాకు యిప్పుడు రెండువేల అయిదువందల రూపాయిలు యివ్వండి, తరువాత పరిషత్తు వారు పంపించే డబ్బు మీరు తీసుకోండి' అని నేను స్వామిజీకి చెప్పాను.

స్వామిజీ నా మాటలకు అంగీకరించి, నేను అడిగిన డబ్బు యిచ్చారు. ఆ రాత్రికే బయలుదేరి మీ వద్దకు వచ్చాను' అని రామ్మూర్తికి వివరించి చెప్పాడు రజనీ కుమార్.

ఆ సాయంత్రమే ప్రసాద్, కాంచనా తమ భాగంలోనికి వచ్చారు కాని రామ్మూర్తిని పలకరించ డానికి కూడా రాలేదు

రజనీకుమార్ అక్కడ జరిగిన సంగతి నంతా వెంటనే స్వామిజీకి ఉత్తరం వ్రాశాడు.

తరువాత అతను పదిరోజుల పాటు అక్కడనే ఉండి 'కర్మ'ను పూర్తి చేశాడు.

కర్మ అయిన మర్నాడు రజనీకుమార్ 'బాబుగారూ! నేను యిక్కడకు వచ్చి చాలా రోజులు అయింది, బోసుగారి వద్దకు నేను వెళ్ళవలసిన సమయం కూడా దగ్గర పడింది' అని రామ్మూర్తితో అన్నాడు

'అవును, బాబూ! నేనూ అదే అను కొంటున్నాను. ఇంతకూ నువ్వు బోస్‌గారి వద్దకు యెప్పుడు వెళ్తావు?'

'నాలుగు రోజుల్లో వెళ్తానండి'

'అలాగా? అయితే నువ్వు యీ రాత్రికే యిక్కడనుంచి బయల్దేరి ఆశ్రమానికి వెళ్ళి అక్కడ రెండురోజుల పాటు ఉండి, మద్రాసు వెళ్ళొచ్చును'

'అలాగే నండి'

రజనీకుమార్ ఆ రాత్రి ప్రయాణ మయ్యాడు

రామ్మూర్తి తన మామూలు కుర్చీలో కూర్చున్నాడు. లక్ష్మి లోపల గుమ్మం దగ్గర నిలబడింది

'బాబుగరూ! ఈ ఆరుమాసాల పాటు

వీరు ఏదో ఒక విధంగా యిక్కడనే ఉండండి. తరువాత నాకు ఉద్యోగం రాగానే మీరు లక్ష్మి నా దగ్గరకు వచ్చి ఉందురుగాని' అన్నాడు రజనీకుమార్.

'బాబూ! నీ ట్రైనింగు ముందు పూర్తికానియ్ తరువాత యెలాగో ఒకలాగున చెయ్యవచ్చును'

'బాబుగారూ! ప్రస్తుతానికి యీ డబ్బు మీ వద్ద ఉంచండి' అంటూ రజనీ కుమార్ తన జేబులోనుంచి డబ్బుతీసి రామ్మూర్తికి యివ్వబోయాడు,

రామ్మూర్తి యేమీ మాట్లాడనూలేదు. డబ్బు తీసుకోనూ లేదు.

'లక్ష్మీ! యిదుగో డబ్బు' అంటూ రజనీ లక్ష్మిచేతికి డబ్బు యివ్వబోయాడు.

లక్ష్మికి యేం చెయ్యాలో తోచక తండ్రి వైపు చూసింది రామ్మూర్తి విచారంగా ముఖం దించుకొని ఉండిపోయాడు

'లక్ష్మీ! డబ్బు తీసుకో, అవతల ట్రైను టైము అయిపోతూ ఉంది' అని లక్ష్మిని తొందర చేశాడు రజని

ఏమీ మాట్లాడకుండా డబ్బు తీసుకొంది లక్ష్మి

'బాబుగారూ! నేను వెళ్ళివస్తా' అంటూ రజని వంగి రామ్మూర్తి పాదాలకు నమస్కారం చేశాడు.

'అలాగే, బాబూ! నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో' అన్నాడు రామ్మూర్తి రజని భుజంమీద చేయివేసి

'లక్ష్మీ! నేను వెళ్తున్నా'

'అన్నయ్యా! వెళ్ళగానే ఉత్తరం రాయి' అన్నది లక్ష్మి.

'నేను మద్రాసు వెళ్ళగానే నా అడ్రసు రాస్తాను అక్కడకు నువ్వు కూడా ఉత్తరాలు రాస్తూ ఉండు. నేను యెక్కడకు వెళ్ళినా, నా మనస్సంతా మీ మీనే ఉంటుంది'

'బాబూ! యీ కష్టాలు మాకు యెప్పుడూ ఉండేవే ఈ బరువు మాది. నువ్వు నీ చదువును గురించి తప్ప, దేన్నిగురించి ఆలోచించవద్దు. నీ క్షేమ సమాచారాలతో నెలకు ఒక ఉత్తరం మాత్రం రాస్తూ ఉండు' అన్నాడు రామ్మూర్తి.

'అలాగేనండి! లక్ష్మీ! వెడుతున్నా' అని మరొకసారి చెప్పి రజనీకుమార్ వెళ్ళిపోయాడు

మర్నాటి ఉదయానికి ఆశ్రమానికి చేరుకున్నాడు రజనీకుమార్.

రామ్మూర్తిగారి యింటివద్ద జరిగిన సంగతులన్నింటిని అతను స్వామిజీకి వివరంగ చెప్పాడు

రజనిని చిన్నప్పటినుంచి ఆదరించిన రామ్మూర్తికి, అవసానకాలంలో రజని సహాయం చేసినందుకు స్వామిజీ చాలా సంతోషించారు.

'నువ్వు యీ ఉదయం కూడా రాక పోయినట్లయితే, నీకు టెలిగ్రాం యిద్దా మనుకొన్నాను' అన్నారు స్వామిజి

'అమ్మగారి కర్మకర్మ అయ్యేవరకు ఉండవలసి వచ్చింది. అందుచేతనే ఆలస్యం అయింది. ఈ విషయం మీకు ఉత్తరం కూడా రాశాను

'అవును రజనీ! ఉత్తరం అందింది. రేపు సాయంత్రం ట్రైనులో నీకు సీటు కూడా రిజర్వు చేయించాను. ఈ లోపున నీ బట్టలు సర్దుకో' అన్నారు స్వామిజీ'

'అలాగేనండి' అన్నాడు రజని

రజని ఆశ్రమంలో ఉన్న వారందరి తోను చనువుగాను, మంచిగాను ఉండే వాడు అందుచేత తమను విడిచిపెట్టి రజని మద్రాసు వెళ్ళిపోతున్నాడనగానే ఆశ్రమంలో ఉన్నవారందరికీ చాలా విచారం కలిగింది

ఆశ్రమంలో ఉన్న వారందరికీ చెప్పడ



అనగనగా...

ఒకయెత్తు, తోటమాలి సాంబయ్యతో చెప్పడం ఒకయెత్తు అయింది రజనికి.

రజనీకుమార్ త్వరలో మద్రాసు వెళ్లబోతున్నానని ఆశ్రమంలో తరుచుగా అనుకోవడంవలన, ఆ వార్త సాంబయ్యకు అంతకుముందే తెలిసింది. రజనీకుమారు కూడా అదివరకు చాలాసార్లు ఆ విషయం సాంబయ్యకు చెప్పాడు. అందుచేత రజనీకుమార్ సాంబయ్యవద్దకు వెళ్లగానే, అతను తన వద్దకు ఎందుకు వచ్చింది సాంబయ్యకు తెలిసిపోయింది.

తాను మద్రాస్ వెడుతున్నానని చెప్పడానికే రజనికుమార్ సాంబయ్యవద్దకు వెళ్లాడు కాని అతను సాంబయ్యను చూసి యేమీ మాట్లాడలేక పోయాడు.

సాంబయ్య కూడా రజనికుమారును పలకరించలేక పోయాడు.

రజనీకుమారు యెడల సాంబయ్యకు మొట్టమొదటినే అవ్యాజమైన వాత్సల్యం యేర్పడింది. చాలా చిన్న వయస్సులో రజనీకుమారును తన దగ్గర కూర్చోబెట్టుకొని సాంబయ్య కథలు చెబుతుండేవాడు పెద్దవాడైన తరువాత రజనీకుమార్ సాంబయ్యకు తోటపనిలో సహాయం చేసేవాడు. ఆవిధంగా, వారిద్దరి మధ్యా ఒకవిధమైన మైత్రి యేర్పడింది.

కొంతసేపు వారిద్దరూ అలాగ మౌనంగానే ఉండి పోయారు

'కుమార్ బాబూ ? యెప్పుడు బయల్దేరుతున్నావు ? అని కొంచెంసేపు అయిన తరువాత సాంబయ్య ప్రశ్నించాడు.

'ఈ సాయంత్రమే బయల్దేరు తున్నాను తాతా !'

'కుమార్ బాబూ ! నా కళ్లయెదుట పెరిగి, పెద్దవాడవైన నువ్వు పెద్దచదువు చదువుకోవడం సంతోషమే కాని నువ్వు దూరం కావడం నాకు చాలా బాధగా ఉంది' అంటూ సాంబయ్య కళ్ల నీళ్లు పెట్టుకొన్నాడు.

'ఊరుకో, తాతా ! ఊరుకో, యీ ఆరునెల్లూ ట్రైనింగు పూర్తి కాగానే వచ్చేస్తాగా' అంటూ రజని సాంబయ్యను ఊరడించాడు

సాంబయ్యను విడిచిపెట్టి వెళ్లడం రజనీకుమారు క్కూడా కష్టంగానే ఉంది కాని అతను దాన్ని బయటకు వెల్లడి కానియ్యలేదు.

'బాబూ ? మాటల్లో మరచిపోయాను మద్రాసులో తాతయ్యకు యీ పంచెల చాపు యియ్యి. నేను అడిగానని కూడా చెప్పు' అంటూ సాంబయ్య ఒక పంచెల చాపు రజని చేతికి యిచ్చాడు.

'అలాగే, తాతా !' అంటూ రజని ఆ పంచెలచాపు తీసుకొన్నాడు.

'కుమార్ బాబూ ! తాతయ్య అడ్రసు నీకు జ్ఞాపకం ఉందా ?'

'తాతా ! తాతయ్య అడ్రసుకు యెన్నో సార్లు ఉత్తరాలు రాశానుకదా ! ఆమాత్రం జ్ఞాపకం ఉండదా ?' అన్నాడు రజని.

'కుమార్‌బాబూ! నీకు నేనెంతో, తాతయ్యా కూడా అంతే. వాడిదగ్గరకు వెళ్ళడం మరచిపోకు'

సంక్రాంతి వెలుగు

[illegible]
త్రేలి కౌగిలితో సెనుకను సడుతూ,
గడచిన రేతిరి తీపి గురుతులను
మారుమారు తన మదిలో తలుచుకు,
ఒకయెడ నిలకడలేని చూపులతో
గడదడ గుండెల తలుపు కొట్టుకొన,
అదిమిన అంగపు పెగిమల సందిట
చిందు మధుర దరహాస వీచికల,
తత్తరపాటున— సిగు ల మొగ్గరల
యింటి ముంగిటను ముగు ల దిద్దెను
తెలుగు పడతి తెలవారు చుండగనె
'హా'తెలుగు—వెలుగు,మరికోడికూయగనె!

చెలపటి—దాపటి గిత్తల మోరల
గణగణ లాడిన మువ్వల పట్టెడ
మత్తు మత్తుగా నొల్లని గాలుల
నిద్దుర నీడలు వీడని కన్నుల
పిడికెడు మట్టిని గుప్పెట బట్టి,
ముద్దు బెట్టుకుని, గుండె కద్దుకుని,
కన్నుల కొలకుల తడిని తుడుచుకొని
'రైతు' చేత పగ్గములను బట్టెను
అన్నదాత ఆదరించెను గిత్తల
తెలుగుజాతి గరువమ్ములు హెచ్చెను.

—విప్లవ కుమార్

'లేదు, తాతా! ముందు తాతయ్య దగ్గరకే వెడతాను'

'మద్రాసు వెళ్ళగానే ఉత్తరం రాయి బాబూ!' అన్నాడు సాంబయ్య.

'తప్పకుండా!' అన్నాడు రజని

సాంబయ్య అన్న తాతయ్య. తాతయ్యకు కొడుకులు, మనుమలు కూడా ఉన్నారు కాని వాళ్ళతో అతనికి పడలేదు. అందుచేత అతను మద్రాసులో కాశీవిశ్వనాథంగారి వద్ద తోటమాలిగా పనిచేస్తున్నాడు అప్పుడప్పుడు సాంబయ్య అతనికి రజని చేత ఉత్తరాలు రాయిస్తుండేవాడు కాబట్టి తాతయ్య అడ్రసు రజనికి బాగా తెలుసును.

రజని తన బట్టలు, పుస్తకాలు వగైరా పూర్తిగా సర్దుకొన్న తరువాత స్వామిజీ వద్దకు వెళ్ళాడు

'నీ సామాను సర్దుకున్నావా?' అని ప్రశ్నించారు స్వామిజీ

'సర్దుకున్నానండి'

'ఇదుగో నీ టిక్కెట్టూ, డబ్బూ, అంటూ ఒక కవరూ, 'యీ ఉత్తరం బోసుగారికి యియ్యి' అంటూ మరొక కవరు అందించారు స్వామిజీ

రజనీకుమార్ రెండుచేతులతోను ఆ కవర్లు అందుకొని జేబులో పెట్టుకున్నాడు. తరువాత అతను వంగి స్వామిజి పాదాలకు నమస్కరించాడు.

'చిరంజీవ' అని ఆశీర్వదించారు స్వామిజీ.

'నేను వెళ్ళి వస్తానండి' అని చెప్పాడు రజనికుమార్

'రజనీ! నువ్వు మంచిగా ప్రవర్తించినా, చెడ్డగా ప్రవర్తించినా ఆ పేరు నీకే కాదు, ఆశ్రమానిక్కూడా వస్తుంది ఆ విషయం నువ్వు యెప్పుడూ గుర్తుంచుకో' అని హెచ్చరించారు స్వామిజీ.

'అలాగేనండి' అని రజనీకుమార్ స్వామిజీకి మరొకసారినమస్కరించివెళ్ళిపోయాడు.

తను చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన రజనీకుమార్ దూరంగా వెళ్ళడం స్వామిజీ మనస్సుక్కూడా కష్టాన్ని కలిగించింది.

ట్రైనులో సీటు రిజర్వు చెయ్యడం వలన రజనీకుమార్ ప్రయాణం సుఖంగనే జరిగింది. మర్నాడు తెల్లవారే సరికి

(42వ పేజీ చూడండి)

రంగారావు చెప్పిన కథ - కథ అడ్డం తిరిగింది - బుజ్జాయి

7



(ఇంకావుంది)



పొకబయటవున్న, గచ్చు అరుగుమీద కూర్చునున్న పోలయ్యకి వినపడుతున్నాయి, లోపలినుంచి మాటలు. చెవులోనుంచి, సగంలో ఆర్పేసిన పొగాకుతో చేసిన చుట్టని తీసి మళ్ల వెలిగించుకున్నాడు పోలయ్య, వాళ్లమాటలు వింటూ.

'ముసలాడికి, వుంచలేదా కూర?'

'వుంచలేదు. నువు నంజుకో, ముందర'

'ఇంకా ముసలాడికి అన్నం పెట్టలేదా?'

'తింటాడులే!'

'ఆకలి వేస్తుందేమో పాపం.'

'ఎందుకు వేస్తుంది ఆకలి? నీలాగా ఫేక్టరీకి వెళ్లి, నడుంవంచి పనిచేస్తున్నాడా ఏమన్నానా? పొద్దుగూకులు ఆ అరుగుమీద కూర్చోవటమేగా ఆయన పని, అసలు అరగాలిగా తిన్నది.'

'గట్టిగా అరవక వింటాడు.'

'వింటే విననీ, వున్నమాటేగా.'

కొడుకు కోడలు సంభాషణ విన్న పోలయ్య భావ గర్భితంగా నవ్వుకున్నాడు.

ముసలాడు తను. తిన్నది అరగదు. ఎంత తేలిగ్గా కోడలు అనగలిగింది ఆ మాటలు? తను ఇలా రోగిష్టిగా, జీవంలేని ముసలాడిగా కావటానికి కారణం ఎవరు? ఎందుకూ పనికిరాని చెరకు పిప్పిలా మారి పోవడానికి కారణం ఎవరు? ఆ సంగతి ఎవరూ ఆలోచించరే?

మమత. దేముడు మమత, ప్రేమ మనుషుల్లో సృష్టించాడు, తన కొడుకుల కోసరం. కుటుంబం కోసం జీవితం అంతా కష్టపడ్డాడు. తన రక్తాన్ని ధారపోసి, చెమటని ఓడ్చి డబ్బు సంపాదించాడు. ముసలి వాడయ్యాడు తను. చివరికి ముసలాడయ్యాడు, కొడుకు తృప్తిగా ఏ బాధలూ లేకుండా యౌవ్వనంలోకి అడుగుపెట్టగానే. ఆ గ్రహింపు, కృతజ్ఞతా లేదు వాళ్లలో. తనిప్పుడు ఎందుకూ పనికిరాని మనిషి.

మౌనంగా చుట్టకాలుస్తూ, లోపలనుంచి ఇంకా వినబడుతున్న మాటలని వింటూ కళ్లు మూసుకుని వుండి పోయాడు పోలయ్య.

'ఆ బండి అమ్మేస్తే పోలా? దాన్ని ఎందుకు అలా అనవసరంగా దొడ్లోవుంచడం? ఏ అగ్గి అంటుకున్నా బుగ్గయి పోతుంది.'

'ముసలాడు వినటంలేదుగా అది అమ్మితే మంచిదని చెప్పినా.'

'సరే. ఆయన మనమాట వినటం కూడానా? మనమే అమ్మేయాలి. బండి ఖరీదు కూడా రాదు ఇంకా ఆలస్యం చేస్తే.'

'చూద్దాం.'

'చూద్దాసుంటె, చూస్తూనే కాలం గడిచిపోతుంది. పిల్లది సమర్తాడే వయసులో వుంది. అది కాస్తా అయితే దాన్నే అయ్య చేతిలో పెట్టాలా? అప్పుడు డబ్బు అవసరం వస్తుంది. ఇప్పుడే ఆ బండిమీద వచ్చిన డబ్బు బేంకిలో వేసుకుంటె వడ్డీ వస్తుంది కూడా. ఆ బండి రగాపంలో ఆ డబ్బంతా పడివుంటె ఏం లాభం?'

'సరే పీలు చూసుకుని కదుపుతాను.'

ముసలి పోలయ్య మనస్సు బాధతో నిండి పోయింది. ఆ బండివిలువ తెలియదు వీళ్లకి. ఇప్పుడు తన కొడుకు ఇంత పెద్ద వాడవగలిగాడంటె, ఆ బండిమీద వచ్చిన కిరాయి డబ్బుతోనే. తను బ్రతికుండగా అది అమ్మడానికి వీలులేదు.

త్వరగా కేరియర్ సద్దు, ఇవాళ త్వరగా వెళ్లాలి ఫేక్టరీకి, రాత్రి ఆలస్యంగా వస్తాను. వోవర్‌టైం చేస్తాను ఈరాత్రి.'

'ఇదుగో. అయిపోయింది,'

పోలయ్య పక్కనుంచే వెళ్లిపోయాడు, పోలయ్య కొడుకు. తండ్రిని గమనించ నట్లుగానే, చేతిలో టిఫిన్ కేరియర్‌తో వెళ్తున్న కొడుకువంక చూస్తూండి పోయాడు పోలయ్య.

తను సవారీకట్టడం ఆపేసినప్పటి నుంచి ఎందుకో ఇలా మారిపోయాడు కొడుకు? భార్య బోధనలవల్లా లేక తను సంపాదించడం లేదనా? ఒంట్లో వోపిక వున్నంతకాలం తనూ సంపాదించలా? ఆ సంగతి ఎందుకు అంత త్వరగా మర్చి పోతారు?

కోడలు భోజనానికి, పిలుస్తుందను కున్నాడు పోలయ్య. పిలుస్తే భోజనానికి వెళ్లాలి అనుకున్నాడు. బాగా ఆకలి వేస్తోంది. కోడలు భోజనానికి పిలుస్తేగాని వెళ్ల కూడదను కున్నాడు.

సూర్యుడు నడినెత్తిమీదకి, వచ్చేసాడుగాని కోడలు కనబడలేదు ఎండ పడుతోంది ఇప్పుడు అరుగుమీద.

నెమ్మదిగాలేచి, అరుగు పక్కన వున్న చేతికర్ర అందుకుని, కొంచెం దూరంలో వున్న బండివైపు నడిచాడు. బండిదగ్గరే నిలబడి చూసాడు దానివంక.

తన భార్యకన్నా ఆ బండే ఎక్కువ పరిచయం తనకి. తన ఏభై ఏళ్ల జీవితంలో సగ భాగం ఆ బండిలోనే గడిచి పోయింది దాదాపుగా; ఎన్నిసార్లో విరిగి పోయింది. ఎన్నిసార్లో బాగు చేయించాడు. ఎన్ని రాత్రులో ఆ బండిలోనే పడుకున్నాడు.

ఇప్పుడు గుర్రం లాగడానికి లేదు. దాన్ని తోలేందుకు తనలో సత్తువ లేదు. అలా పడివుంది తనలాగా. అది జీవంలేని బండి కాబట్టి దాన్ని అమ్మేయవచ్చు. తను జీవం వున్నమనిషి కాబట్టి, చచ్చేదాకా వేచి వుండాలి.

ఆ బండికి మంచి గుర్రం కట్టి, మళ్లా ఆ బండిమీద సవారీ వెళ్లాలని వుంది పోలయ్యకి. ఆర్థికంగానూ, శారీరకం గానూ తన కోరిక తీరడం కుదరదని తెలుసు.

'అన్నానికి.'

వినండీ, వినపడనట్లుగా కోడలు అన్న మాటలు విని వెనక్కి తిరిగాడు పోలయ్య.

వెనక్కి తిరిగి లోపలికి వెళ్లిపోతోంది కోడలు, తనని పిలవటం అయిపోయి నట్లుగా. కర్ర సహాయంతో పాకలోకి వెళ్లాడు పోలయ్య.

గంజినీళ్లు !

ఆకలిగా వుండటంవల్ల గబగబా ఆ గంజి నీళ్లే తాగాడు పోలయ్య.

మళ్లీ బయటకి వచ్చి కూర్చున్నాడు పోలయ్య, ఎండ పడని మరోచోట. ఏమి టిది ? ఎందుకు ఇంత పనికిరాని వాడుగా, అసహాయుడుగా అయిపోయాడు తను ? పోలయ్య మనసులో మళ్లీ కలుక్కుమంది బాధ.

కొడుకు రాగానే చుట్ట కొనుక్కు నేందుకు డబ్బులు అడగాలి అనుకొన్నాడు, జేబులు తడుముకుని. కిళ్లీ కొట్టువాడు అప్పు ఇవ్వడం మానేసాడు, తన అసహాయత గమనించి.

చుట్ట తాగాలనే కోరికని బలవంతంగా అణుచుకున్నాడు. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో కాఫీగ్లాసులు కడగటం చూసాడు మనమరాలు.

కాఫీ లేదు ఈ రోజుకి తనకు అను కున్నాడు మనస్సులోనే. కాఫీ లేకపోతే తలకాయనొప్పి వస్తుంది తనకి బాగా. దానికి తోడు ఓ చుట్టముక్క కూడా కరువయింది.

సిగ్గు విడిచి, లేచివెళ్లి ఆరుగంటల ప్రాంతంలో కోడలిని అడిగాడు కాఫీ కావాలని.

కాఫీపొడి అయిపోయింది అన్న సమా ధానం వచ్చింది వెంటనే.

కొద్దిగా వణుకు ప్రారంభం అయింది పోలయ్యలో. జ్వరం మళ్లీ వచ్చింది అని గ్రహించాడు వెంటనే. రోజూ సాయంత్రం వస్తుంది జ్వరం. రాత్రల్లా వుంటుంది. పుదయం వుండదు ఇవాళ ఎక్కువగా వుంది జ్వరం

వెంటనే పాకలో ఓమూల వున్న తన పక్కబట్టలు పరిచి పడుకున్నాడు పోలయ్య. దుప్పటి కప్పుకుంటే చలి, జ్వరం రెండూ ఎక్కువయినట్లుగా వున్నాయి.

కడుపులో ఆకలి. కాఫీ, చుట్ట లేక పోవటంవల్ల తలనొప్పి. వెంటనే నిద్ర పట్టేసింది పోలయ్యకి అయినా. బాధలు మరిపించే ఆ నొప్పి కాస్త సేపు దూరంచేసే నిద్రలోకి జారిపోయాడు పోలయ్య.

కల. ఆ నిద్రలో ఓ కల. కలనిపించ లేదు పోలయ్యకు. నిజంగా జరుగుతున్నట్లు గానే వుంది.

బండి. అందంగా వున్న తన గుర్ర బ్బండి అది. ఆ బండికి వో చక్కటి తెల్ల గుర్రం కట్టి వుంది ఆ గుర్రబ్బండిని తోలుతున్నాడు. వో పన్నెండేళ్ల కుర్రాడు. ప్రక్కనే కూర్చుని ఎవరో నేర్పిస్తున్నారు ఎలా గుర్రబ్బండి తోలాలో.

పోలయ్య గుర్తు పట్టాడు ఆ ఇద్దరినీ. తనూ, తన నాన్న. తను గుర్రబ్బండి ఎక్కిన మొదటిరోజు సంఘటన అది. చేతిలోని కొరడాని ఛళ్లు మనిపిస్తున్నాడు. గుర్రబ్బండి వేగంగా పరిగెత్తుతోంది.

క్రమంగా బండి వేగం తగ్గిపోతోంది. పూర్తిగా తగ్గి పోయింది. గుర్రం బండిని లాగలేక పోతోంది. బండిలోంచి కిందకి దిగాడు తను. బండికి కట్టివున్న ఆ తెల్ల గుర్రాన్ని విప్పేసాడు.

పోలయ్య తన రూపాన్ని మళ్లీ గుర్తు పట్టాడు, ఇప్పుడు పన్నెండేళ్లవాడు కాదు. ఇరవై అయిదేళ్లవాడు యువకుడు.

కాని గుర్రం ముసలిది అయిపోయింది. ఇక బండిని లాగే వోపిక, సత్తువ లేదు. ఆ గుర్రాన్ని తోలేసాడు తను.

రివాజు

మళ్లీ బండి పరిగెత్తుతోంది ఇప్పుడు, మొదటిలోలాగా వేగంగా ఇప్పుడు సరి కొత్తగుర్రం. ఆ గుర్రం మొహంమీద అందమయిన తెల్లనిమచ్చ. పాతగుర్రం దిగులుగా చూస్తోంది తనవంక. దాని జాలి చూపులు తనని కరగించలేదు.

మళ్లీ ఆ గుర్రం వేగం తగ్గిపోయింది. ఆ గుర్రాన్నీ తోలేసాడు బండి దిగి. ఇప్పుడు ముప్ఫైరెండేళ్లు పోలయ్యకి. మరో కొత్త గుర్రం. మళ్లీ మరో కొత్తగుర్రం. ఇప్పుడు నలభై మూడేళ్లు. జుట్టు కొద్దికొద్దిగా నెరుస్తోంది. బండికూడా పాతదయి పోయింది.

తర్వాత పోలయ్య రెండేళ్లక్రిందటి రూపం. చివరికీ గుర్రాన్ని కూడా తోలేసాడు, ఇదివరకటి లాగానే, నిర్దాక్షిణ్యంగా దాని ముసలితనంలో. కల మారింది.

పరిగెత్తాలి. తనని కొడుతున్నారు. ఎవరు ? ఎవరో కొడుతున్నారు. పరిగెత్తాలి. పారిపోవాలి. ఇదేమిటి ? తనతో పాటే దేన్నో లాగుతున్నాడు ? పారిపోతూ తనకి కట్టబడ్డ దేన్నో ఈడ్చుకు వెళ్తున్నాడు. ఏమిటది ?

తల వెనక్కి తిప్పిచూసాడు పోలయ్య పరిగెత్తుతూ.

బండి గుర్రబ్బండి. తన గుర్రబ్బండి. తన మెడకి, భుజాలకి కట్టారు బండిని. ఎవరు? దేనికి ? ఎందుకు ?

పరీక్షగా చూసాడు బండిమీద కూర్చున్న ఆకారాన్ని. మసక, మసకగా వుంది ముందు. తర్వాత స్పష్టంగా కనిపించింది.

గుండె ఝల్లుమంది పోలయ్యకి. ఆ బండిమీద కూర్చుని, తనని కొరడాతో కొట్టేది గుర్రం ! తను మొట్టమొదట సవారీ చేసిన తెల్లగుర్రం !!

'ఎందుకు ? నన్ను వదిలిపెట్టు'

అర్థించాడు పోలయ్య.

'నన్ను వాడుకుని, పీల్చి పిప్పిచేసి, నా ముసలితనంలో ఎందుకు నన్ను తరిమేసావ్ ? కసాయివాడు నన్ను పట్టుకోవడం చూసినా ఎందుకు వూరుకున్నావ్ ?' అడిగింది గుర్రం.

సమాధానం లేదు పోలయ్య దగ్గర.

'అందుకే పరిగెత్తు. పారిపో.'

ఛళ్లున కొరడాతో కొట్టింది మళ్లీ.

మళ్లీ పరిగెత్తుతున్నాడు పోలయ్య. ఒళ్లు తెలియని భయంతో పరిగెత్తుతున్నాడు పోలయ్య. క్రమక్రమంగా బండి బరువు పెరిగిపోయింది.

రొప్పుతూ ఆగి వెనక్కి తిరిగి చూసాడు పోలయ్య.

మళ్లీ గుండె ఝల్లుమంది.

నాలుగు గుర్రాలు ఇప్పుడు. తను ముసలితనంలో తరిమేసిన గుర్రాలు నాలుగూ బండిలో వున్నాయి ఇప్పుడు.

భీకరంగా సకిలించాయి పోలయ్యని చూసి. మళ్లీ పరిగెత్తుతున్నాడు భయంగా. వోపిక తగ్గిపోయింది. దాహం వేస్తోంది. చమటలు కక్కుతున్నాడు. కాళ్లు తేలిపోతున్నాయి. వూళ్లో అంతా తనని చూసి నవ్వుతున్నారు.

ఒక్కడుగు కూడా ముందుకి వేయలేక పోయాడు పోలయ్య, అలాగే పడిపోయాడు. నాలుగు గుర్రాలూ కొరడాలతో కొడుతున్నాయి లేవమన్నట్లుగా.

ఎవరో! ఎవరో అడ్డువచ్చారు; గుర్రాలని దూరంగా పంపేసారు. చేత్తో తన వంటిని సున్నితంగా నిమిరారు. బాధ, నొప్పి, ఆయాసం అంతా ఎగిరి పోయాయి. లేచి నిల్చున్నాడు వెంటనే. బండి కూడా లేదు ఇప్పుడు.

ఎవరు? ఎక్కడో చూసినట్లుందే. ఎక్కడ? గుర్తుపట్టాడు పోలయ్య ఆ ముసలి అవ్వని. వో రోజు ఎండా కాలంలో నడిరోడ్డుమీద శోషకొట్టి పడివుంటె, ఆ ముసలిదాన్ని తన బండిలో ఎక్కించుకుని హాస్పిటల్‌కి తీసుకు వెళ్లాడు తను, వుచితంగా. తర్వాత ఇంటికి చేర్చాడు.

చిన్నగా నవ్వింది ఆ ముసలిది. వెంటనే మాయమయింది అక్కడనుంచి. అయ్యో. దాహంగా వుంది. మంచినీళ్లు ఇవ్వడం మర్చిపోయాడు తను.

లేచి కూర్చున్నాడు పోలయ్య, వోసారి చుట్టూ చూసాడు. పాక. లాంతరు వెలుగుతోంది. ఇంతసేపూ జరిగింది నిజంకాదు. కల. తను నిద్రపోయ్యాడు. ఆ నిద్రలో కల వచ్చింది. అంతే, అబ్బ ఎంత భయంకరమయిన కల. నిజంగా జరుగుతున్నటుగానే వుంది, కల కంటున్నంత సేపూ.

ఇంకా జ్వరం తగ్గలేదు పోలయ్యకి. ఒళ్ళంతా నొప్పిగా వుంది. బాగా దాహం వేస్తోంది. లేచివెళ్ళి, కూజాలోంచి మంచినీళ్ళు వంచుకుని తాగేశక్తి కూడా లేదు పోలయ్యలో.

అలా పక్కమీద కూర్చునే ఆలోచిస్తున్నాడు పోలయ్య. కలగురించి. ఆ గుర్రాంగురించి. అవి ముసలితనంలో తను తోలేసాక పడ్డ బాధగురించి. తన ముసలి తలితండ్రులను వయసులో వున్నప్పుడు తను ఎలా నిర్లక్ష్యంగా చూసిందీ గుర్తుకు వచ్చింది పోలయ్యకి.

ఎందుకూ పనికిరాని వస్తువంటే లోకంలో అందరికి అయిష్టం. విసిరేస్తారు. అదే ప్రాణమున్న జీవయితే తోలేస్తారు. తోలేయడం కుదరక పోతే ఆ వ్యక్తి చావు కోసం ఎదురు చూస్తూంటారు. మమత కన్నా డబ్బు ప్రాధాన్యం.

కొత్తేమీలేదు దీంట్లో, ఇది రివాజు. కేవలం రివాజు. మామూలు. పోకడ. అలవాటు. అంతే ఈ రివాజు కొత్త విషయంగా కనబడుతోంది తన వాడుకే, తన విషయంలో అనుభవంలోకి రావడం వల్ల. కాని అనాలోచితంగా, రివాజుగా తమా ఎంతమందిని కష్టపెట్టాడు, తన కొడుకు కూడా ఈ రివాజుకు గురవుతాడు.

తన బాధ కొంత తగ్గినట్టుగా భావించాడు పోలయ్య. ఇప్పుడు తను పడుతున్న బాధలకి కారణం వుసురు. ఆ గుర్రాల వుసురు. తన ముసలి తలితండ్రుల వుసురు అంతే.

రేపు తన వుసురు కొడుక్కి, కొడుకు వుసురు మనమడికి అలా సాగి పోతూంటుంది. అలా సాగిపోవాలి.

ఎందుకంటె ఇది రివాజు. ●

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

మాతిలో తల్లీ పిల్లలూ

★ పిమ్మప్పుదూరుకు చెందిన 40 ఏళ్ళ గోవింద స్వామికీ ఆయన భార్య 25 ఏళ్ళ చంద్రమ్మకూ రోజూ ఏదో వో విషయం మీద తగువౌస్తూండేదట భర్తతోటి యీ కలహాలకు స్వస్తి చెప్పాలని ఆమె తీర్మానించుకుని వో నాటి రాత్రి లేచి, తన 4 ఏళ్ల కూతుర్ని, ఆర్నెల్ల పసికందును తీసుకుని యిల్లుదాటి బయటికి వచ్చి చిన్నస్వామి అనే అతని ఇంటి పెరట్లో నుయ్యిలో పిల్లల్ని పడేసి, తానూ దూకిందట తెల్లారి మూడు శవాలూ తేలాయటా మాతిలో

పాముని కరిచిన మనిషి!

పెర్త్ అనేచోట 18 ఏళ్ళ పాల్ అనే అభినవ




భీముడు పెరట్లో ఆడుకుంటూ అడ్డొచ్చిన వో విష నాగును పుటుక్కున పొట్టన పెట్టేసుకున్నాడట ఆస్ట్రేలియాలోకల్లా మిక్కిలి విషమైన ఆ నాగుపాము తన ఆటకు అడ్డం వచ్చిందని ఆతను వో ఎనిమిది అంగుళాల పొడవును తన నోట్లో దూర్చేసుకున్నాడట ఆతని నోట్లో వూపిరాడక ఆ పాము గిల గిల్లాడుతూంటే ఆ కుర్రాడి తల్లి వచ్చి గమ్మున భయంతో ఆ పాము తోకపుచ్చుకు లాగేసిందట వెంటనే ఆతన్ని ఆసుపత్రికి తీసుకు వెళితే మీ అబ్బాయికి ఏమీ ఫరవాలేదు నోరు కొంచెం వూసింది కానీ ఆ పాము మాత్రం మీవాడి పంటికిందపడి చచ్చూరుకుందంతే అన్నారుట డాక్టర్లు—హ్వార్నీ!

స్టవ్ ప్రమాదంలో ఇల్లాలి మరణం

బెంగుళూరులో పాన్‌సావడిప్రాంతానికి చెందిన 22 ఏళ్ల పద్మ అనే అమ్మాయి స్టౌముట్టించి, దాని మీదన్నం పెడదామనుకుంటుండగా, ఆ స్టౌ ఢామ్మని ప్రేలి ఆమె చీరకు నిప్పంటుకుందట. మండుతున్న చీర చూసి, భయంతో గెంతులు వేసే సరికి మంట మరింత రాజుకుందట ఆ మంట నార్పుదామని ప్రయత్నించిన ఆమె భర్త పద్మనాభన్ ఒళ్ళు కూడా కాలిందట ఇద్దర్నీ బెంగుళూరు బవురింగ్ ఆసుపత్రిలో చేరుస్తే పద్మ మాత్రం చనిపోయిందట

మదరాసు నగరంలో నడివీథిలో బాంబు!

మద్రాసు రాయపురానికి చెందిన 50 ఏళ్ళ రామస్వామి అనే ఆయన మనుమలు రోడ్డుమీద దొరికిన వో బంతిలాటిది ఇంటికి తీసుకు వెళ్ళారుట అదేమిటో బద్దలు కొట్టి చూదామని సరదాపడి ఇంటిల్లుపాదీ హాజరయ్యాక అందరి మధ్యా దాన్ని పగలగొట్టడానికి విసిరితే అది ఢామ్మని ప్రేలిందట దాని ప్రేలుడు ఫలితంగా రామస్వామి (ఆయనభార్య మునియమ్మల) కూతురు మాధవి అనే అమ్మాయి, తొమ్మిది నెలల రాణి అనే చంటి పిల్ల, అక్కడి కక్కడే చనిపోయారట మునియమ్మకు, వారిఅల్లుడుకూ, పిల్లలకూ విపరీతమైన గాయాలయ్యాయట ఇంతకీ అంత భయంకరమైన బాంబు నడి వీధిలో దొరకడానికి గ్గలకారణం కోసం పోలీసు వెతుకుతోంది.



బండి చక్రంలో బాలుడు

ఆరణి తాలూకా ఆదనూరు గ్రామవాసి పొన్నన్ తన పొలంలో ధాన్యం బండిమీద వేసుకుని బయల్దేరుతుండగా ఆతని కొడుకు 8 ఏళ్ల అణ్ణామలై తానూ వస్తానని మారాంచేసేసరికతన్ని బస్తాల మీద ఎక్కించి బయలేరాడట మధ్య దారిలో అణ్ణామలై బస్తాల మీంచి జారి, చక్రంలో చిక్కుకుని, చక్రంతోపాటు వో చుట్టు తిరిగి ఎగిరి అవతల పడ్డాడట విపరీతమైన గాయాలతో అతన్ని వేలూరు ఆసుపత్రిలో చేరుస్తే ఫలితం లేక చనిపోయాడట

టెలిఫోన్‌లో బాంబు!


పాలస్తీనా విమోచనోద్యమ సంస్థ ప్రతినిధి హంచారీ పాలస్తీనాలో తన నివాసంలో మ్రోగుతున్న టెలిఫోను రసీవరు నెత్తి హలో అనేలోగా అది ప్రేలిందట తత్ఫలితంగా ఆయన తీవ్రంగా



గాయపడ్డారట. ఫోనులో బాంబు పెట్టబడిందని, ఇది కేవలం ఇస్రేలు గూఢచారుల పనే అయ్యుంటుందని పాలస్తీనా విద్యార్థి సంఘం అన్నదట.


అనుమానం—ఆవేశం—హత్య

ధర్మపురి ఆరూరు తాలూకా గవుండంపటి గ్రామంలో 23 ఏళ్ళ పూంగావనమ్ అనే యువకుడు తన భార్య 18 ఏళ్ళ కణ్ణమ్మమీద అనుమానం పెంచుకుని, అంతతో ఆగక ఆమెతో అవనిత్యం పోట్లాడుతూనే వుండేవాడట. ఈ రభస భరించలేకామె పాపిరెడ్డిపట్టిలో వున్న తన పుట్టింటికి వెళ్ళిపోతే పూంగావనమ్ ఆ వూరెళ్ళి ఆమెను తనతో రమ్మన్నాడట. తన కోర్కెకు ఆమె ఒప్పలేదని కోపగించి, ఒంటరిగా రోడ్డుమీద పోతున్న ఆమెను కత్తితో పొడిచి చంపి పారిపోయాడట. కణ్ణమ్మ రక్తపు మడుగులో గిలగిల్లాడి చనిపోయిందట. ●


కార్య సాధకులకు సంతృప్తి
SCISSORS
అమోఘమైన రుచిలో సిజర్స్ ఎల్లప్పుడూ సంతృప్తినిస్తుంది




డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్
డిష్ డిష్
డిటెక్టివ్ బొమ్మల కథ
డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్ డిష్
జమీందార్ జల్ బుల్ సింగ్ ?
ఎవరది ? ?
కాసేపటికి అక్కడికి పోలీసులూ ప్రఖ్యాత డిటెక్టివ్ డిష్ డిషూ వచ్చారు'
ఇది నిస్సందేహంగ ఆత్మహత్యే'
ఎలాగ'
జమేదార్ బుల్ బుల్ సింగ్ తన పిస్తోలును తుడుస్తున్నప్పుడు హఠాత్తుగా పేలి గుండు బుర్రలోకి దూసుకుంది' తలనొప్పి భరించలేక ఆయన నిద్రమాత్రలు నోట్లో వేసుకున్నాడు ఎక్కువ వేసుకున్నందు వల్ల మత్తెక్కి చేతులు తడబడి కిటికీలోంచి క్రింద పడిపోయాడు పడేటప్పుడు అక్కడ వేళ్లాడే చేతాడు మెడకు చుట్టుకుంది ఆయన జేబులోని చాకు కింద నేల తాకగానే పొట్టలోకి గుచ్చుకుంది' ఇలాంటి ఆత్మహత్యలు మేం రోజూ చూస్తుంటాం''


నో నో! ఇది తప్పనిసరిగా హత్యే! హంతకుడ్ని పట్టుకుంటా! వస్తా!!
డిష్‌డిష్ రోల్సు రాయిసు కారు చీకటిని చీల్చుతోంది! చెట్లూ చేమలూ శర వేగంతో వెనక్కు పరుగెడుతున్నాయి
డిష్‌డిష్ తీవ్రంగ ఆలోచిస్తున్నాడు నుదుట చెమట పట్ట సాగింది. అతని బుర్రలో ఏదో తళుక్కుమంది
కారు ఆపి వుడ్‌బైన్ సిగరెట్టు వెలిగించాడు. ఇంతలో ఓ లారీ వెనకనుంచి దూసుకు పోయింది!!
రాంగ్ సైడ్!
డిష్‌డిష్ ఆ కారును ఫాలో చేశాడు.
దుమ్ములో ముందు బస్సు కనిపించకుండ మాయమైంది!!
డిష్‌డిష్ తిన్నగ లజ్ కార్నర్ చేరుకున్నాడు అక్కడ ఆనంద్ థియేటర్ ముందు తన అసిస్టెంటు సుభాంగి నుంచుని వుంది.
నిమ్మపండు ఛాయ! 36-24-36! తెల్లటి షిఫాన్ చీర అతుక్కు పోయిన అదేరంగు జాకెట్టు. డిష్‌డిష్ ఆమె వంపుల్ని గమనిస్తూ వుండి పోయాడు
ఇద్దరూ సినిమా చూశారు! డిష్‌డిష్ ట్రిబుల్ పైప్ చుట్ట బైటికి తీశాడు. అప్పుడు అతని ప్లాటినం వుంగరం తళుక్కుమంది!!
సినిమా హాలునుంచి అసిస్టెంటు సుభాషినితో వంద మైళ్ల వేగంతో పక్కనే ఉన్న సుబేదార్ ఇల్లు చేరుకున్నాడు డిష్‌డిష్!

(పేజీ తిప్పండి)

డిష్ డిష్


అదో పెద్ద 24 × 34 హాలు. మధ్య సోఫాలూ టీపాయీ అమర్చి వున్నాయి
గుల్ బుల్ సింగు గారి భార్య మీరేనా? ఆయనకీ మీకు ఏమన్నా మనస్పర్ధలా?
ఆ ఓ ''
మీరేనా దఫేదారు గారి మేనల్లుడు? హత్య జరిగేవేళ మీరెక్కడున్నారూ?
బాబాయ్, నన్ను ఏకాకిని చేసి పోయావే, నేనింట్లో వుంటే ఈ పని జరిగేదా, ఆ ఓ ''
దట్సాల్, సురేఖా, పద, మనపని పూర్తయింది
ఇక్కడ డిష్‌డిష్ ఇంట్లో!
ఏవిటీ వాత్‌రూంలో ఏదో అలికిడి!!
ఏయ్ రాస్కెల్! ఎవడ్రా నువ్? హంతకుడు దొరికాడు! నడుప్ స్టేషనుకి!!
బాబోయ్ నేను దొంగనండి! హంతకుడ్ని కాదు బాబో!!
మరునాటి రోజు జులుబులుసింగు భార్య, డిష్‌డిష్‌కి యాభై వేల రూపాయల చెక్కు అందించింది!!
అందరూ ఓ చోట కలిశారు!!
ఇంతకీ మీరు హంతకుడ్ని ఎలా పట్టుకో గలిగారు డిష్‌డిష్‌గారూ?
ఓ! దట్ వాస్ వెరీ సింపుల్!! శవ పరీక్ష రిపోర్టూ, కడుపులో నిద్రమాత్రలమీది వేలి ముద్రలూ నేను వెంబడించిన మోటార్ సైకిలూ నా అనుమానాన్ని ధృఢ పరిచాయి, కిటుకంత వాత్‌రూంలోనే వుందని నిర్ధారణ అయ్యాక అక్కడికి వెళ్లి అణువణువూ గాలించాను. ఆ తర్వాత జరిగిందంతా మీకు తెల్సుగా!!
ఈ కథలోని పాత్రలూ సన్నివేశాలూ కేవలం డిష్‌డిష్‌డిష్!!

సినిమా

బేలా, అలుక ఏల ?

అన్నాడు, చక్కదనాల చంద్రకళను చూచి, ఆరడగుల యువకుడు ప్రకాష్. ఆమె ఎందుకో తన ప్రియుడ్ని కోపగించుకుంది. అందుకే అతడు రాగానే పలకరించకుండా, మూతి ముడుచుకుని కూచుంది.

'నువ్వు కరుణించవా ? నా మొర ఆలకించవా ? నన్ను నీ ప్రేమానురాగాలతో పలకరించనా ?' అని ప్రాధేయపడ్డాడు, ప్రకాష్.

చంద్రకళ అతగాడి మాటలకు లొంగలేదు, సరికదా మరింత కోపాన్ని ప్రదర్శించింది. అలనాటి సత్యభామకు అలుకను గుర్తు చేసింది. 'ప్రియా, నన్ను నీలో చేర్చుకో, నా ఒళ్లో వొదిగిపో.' అంటూ చంద్రకళను దరిచేరాడు ప్రకాష్. కానీ, ఆమె కోపం చల్లారలేదు. తన్ను తాకిన ప్రియుడ్ని, నాటి సత్యభామ యిచ్చిన వరంతో సత్కరించిందా ? లేక అతడి వొడిలో వాలిపోయిందా ? ఏమో ? మనకేం తెలుసు. అది తెలియాలంటే ఉషశ్రీవారి 'ప్రేమ పక్షులు' చిత్రం చూడాల్సిందే. ఈ చిత్రానికి పి. చిన్నపరెడ్డి దర్శకుడు. అనిల్ ప్రభాస్ విడుదల. కథ, సినిమా అనుకరణను ఉషశ్రీ వ్రాయ, మాటలను మోదుకూరి జాన్సన్ రచించారు.

చంద్రద్వయం శృంగారయానం

అందాల బాల చంద్రకళను, చంద్రమోహన్ శృంగార పాఠాలతో మెప్పించాడు. ఆమెలో తియ్యని కోర్కెలను రేకెత్తించాడు. ఆమెను తన అర్ధాంగిగా స్వీకరించగలనని మాట యిచ్చాడు. ఆమెతో చనువుగా ప్రవర్తించాడు.

తన ప్రియుడు వర్ణించిన ప్రేమ పురాణానికి, చంద్రకళ దాసోహం అంది. అతడే తన సర్వస్వం అని భావించింది. అతడ్ని తన జీవితేశుడని నిర్ణయించుకుంది. ఇద్దరికీ ఈడూ—జోడూ కుదిరింది.



'నేరము—శిక్ష'లో భారతి, కృష్ణ, కుమారి వరలక్ష్మి.



'దేశోద్ధారకులు'లో రామారావు, షబ్నమ్.

...లా అలా పైరుగాలి పీల్చి, షికారు వెళ్ళాలన్న తలంపు జనించింది. ప్రేమికు లిద్దరూ పయనం అయ్యారు, శృంగారపు అంచులను చవిచూశారు.

నిగనిగలాడే ఆమె ముఖారవిందాన్ని చూసి, వూరుకోలేక పోయాడు, చంద్ర మోహన్. ఆమె అందాన్ని వర్ణించసాగాడు.

అణచని అణగని తొణకని బెణకని
వగరూ పొగరూ పొడుతున్నాయ్
దాగుడుమూతలు ఆడుతున్నాయ్

అంటూ, ఆమె ముంగురులను సరి దిద్దాడు. ఆమె మాత్రం వూరుకుందా ?

నిగనిగ సొగసులు జిలిబిలి తలపులు
జతగా జలసా చేయమన్నాయ్
ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయ్—అంటూ

అతగాడి కౌగిలిలో చేరుకుంది. తర్వాత ఏం జరిగింది ? తెలియాలంటే శ్రీ పూర్ణా మూవీస్ 'స్త్రీ' చూడాల్సిందే. కె. ప్రత్య గాత్మ దర్శకుడు. శ్రీఫిలింస్ విడుదల.

సినిమా

చంద్రకళ ద్విపాత్రాభినయం

'స్త్రీ' చిత్రంలో చంద్రకళ ద్విపాత్రాభి నయం చేసింది. ప్రేమించిన వ్యక్తి కోసం, డబ్బును హోదాను, తండ్రినికూడా వదలి బీదరికంలో స్వర్గాన్ని చవిచూసిన తల్లిగా చంద్రకళ గుణచిత్ర నటన్ను ప్రదర్శిం చింది. నాగరికతా మోహం ఆవహించిన కుమార్తెగా మరొక చంద్రకళ కని పిస్తుంది. తల్లి, కుమార్తె పాత్రలకున్న వైవిధ్యాన్ని చంద్రకళ ఎంతో బాగా చూపెట్టింది. ఈ చిత్రం ఆద్యంతం ప్రత్యగాత్మ ప్రత్యేక ఆత్మ కనిపిస్తుంది, ఈ చిత్రాన్ని ఏ. పూర్ణచంద్రరావు, ఎమ్. చంద్రశేఖర్ నిర్మించారు. నాయకుడిగా కృష్ణంరాజు నటించారు.

కథానాయకుడిగా కృష్ణంరాజు

ప్రస్తుతం కృష్ణంరాజు అనేక చిత్రా లలో కథానాయకుడి పాత్రను పోషిస్తు న్నాడు. స్త్రీ, వాసంతి చిత్రం, హేమాంబర ధరరావు చిత్రం, మోహన్ బ్రదర్స్ చిత్రం, భావనారాయణ చిత్రం, దేవీచిత్రం — కృష్ణంరాజు నాయకుడిగా నటించేవి. ఇవి గాక మరొక పది చిత్రాల్లో విలన్‌గా నటిస్తున్నారు.

నటుడన్న తర్వాత అన్ని పాత్రలను పోషించడం తప్పుతుందా? అంటారు కృష్ణంరాజు.

వాణిశ్రీ నృత్యదర్శకురాలా!!

కళామందిరం రజతోత్సవ వార్షికోత్సవం కోలాహలంగా యేర్పాటు చెయ్యబడింది. ఆ వుత్సవంలో పాల్గొనడానికి, ఆ వూరి యెస్టేటు యజమాని రమేష్, అతడి మేనత్త భాగ్యలక్ష్మి అరుదెంచారు. ఆనాటి కార్యక్రమంలో ఒక జానపద నృత్యం ప్రదర్శింపబడింది. కళామందిరం నృత్య దర్శకురాలు కుమారి విజయ ముఖ్యనాట్య గత్తెగా అభినయించింది. ఆమె రంభలాగా నాట్యం చేసింది. కోయిలలాగా గానం చేసింది. ఏమని ?

హాయ్ !

అల్లరిచూపులవాడే! వాడేవాడే,
అందాల చందురుడే! ఏడే ఏడే

అంటూ తేరిపార చూపింది. 'కట్' అన్న దర్శకుని శబ్దం విని ఆగిపోయింది. ఈ నృత్యం మహావిష్ణు ప్రొడక్షన్స్‌వారి 'శ్రీవారు — మావారు' చిత్రంలో కని పిస్తుంది. విజయగా వాణిశ్రీ, రమేష్‌గా కృష్ణ, భాగ్యలక్ష్మిగా అంజలీదేవి నటిం చారు. బి. ఎస్. నారాయణ దర్శకత్వంలో నిర్మితమయ్యే ఈ చిత్రానికి బొలిముంత మాటలను, జి. కె. వెంకటేష్ సంగీతాన్ని, రామకృష్ణరావు ఛాయను నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరిలో పూర్ణాద్వారా విడుదలవు తుంది.

వాణిశ్రీ ద్విపాత్రాభినయం :

గతవారం 'శ్రీవారు—మావారు' సెట్లో వాణిశ్రీని కలిశాను. ఆమె మరొక ఫ్యాక్టరీని స్థాపించబోతుందన్న వార్త నిజమేనా? అని ప్రశ్నించాను. 'అవును. నిజమే' అంది



'ప్రేమపక్షులు'లో ప్రకాశ్, చంద్రకళ.

ఆవిడ. 'కంటైనర్ ప్లాన్ట్‌ని నెల కొల్పాలి; యింకా స్థలనిర్ణయం జరగలేదు' అని చెప్పింది.

మేలో విదేశయానం వుందా? అన్న నా ప్రశ్నకు '1973లో తప్పకుండా చేస్తాను' అని జవాబిచ్చింది.

విజయా ప్రొడక్షన్స్‌వారి కొత్త చిత్రంలో ద్విపాత్రాభినయం చెయ్యబోతున్నట్టు చెప్పింది. ఇకపై ఎక్కువ చిత్రాల్లో పని చేసే వుద్దేశ్యం తనకు లేదని వెల్లడించింది. తాను నాయికగా నటించిన చిత్రాలు ప్రతి నెల ఒకటి, రెండు చొప్పున విడుదల కాబోతున్నట్టు, అన్ని చిత్రాల్లో మంచి కథ వున్నట్టు, తన నిర్మాతలందరూ విజయలక్ష్మిని చేపట్టాలని భగవంతుడ్ని కోరుతున్నట్టు చెప్పింది.

తెలిసిన నిజం!

నటి వాణిశ్రీకి కథ నచ్చితేనే, నిర్మాతల దగ్గర అడ్వాన్సు తీసుకుంటుంది. నాకు తెలిసి గత రెండుమాసాల్లో వాణిశ్రీ పది చిత్రాలను నిరాకరించింది. వాణిశ్రీకి ఎంత ప్రజాభిమానం వుందో, ఆవిడకి వచ్చే ఫ్యాన్‌మెయిల్ చూస్తే విశదమవుతుంది.

సాంఘిక విజయం

క్రైం చిత్రాల్లో మాత్రమేకాదు—సాంఘిక చిత్రాల్లో కూడా తను బాగా రాణించగలడు అని 'పండంటి కాపురం' ద్వారా హీరో కృష్ణ నిరూపించాడు.

తను యింతవరకు నటించిన చిత్రాలన్నిటికన్నా 'ఇల్లు—ఇల్లాలు' సత్యం పాత్ర పోషణ తన మనస్సుకు నచ్చి యున్నదని కృష్ణ చెప్పారు. ఆయన అన్న మాట అక్షరాలా నిజమే నన్నారు, ఆంధ్ర ప్రేక్షక మహాశయులు. ఇప్పుడాయన మంచి కథాపాత్రలున్న చిత్రాలను మాత్రమే అంగీకరిస్తున్నట్టు విశదపరిచారు.

గత నాల్గయిదు మాసాల్లో విడుదలైన 'ఇన్‌స్పెక్టర్ భార్య, మరపురాని తల్లి, పండంటి కాపురం, ఇల్లు—ఇల్లాలు' చిత్రాల్లో కృష్ణకు వైవిధ్యమున్న పాత్రలు లభించాయి. వాటిలో చక్కగా నటించాడు అన్నారు జనం.

'ఇల్లు—ఇల్లాలు'లో కృష్ణను సాంఘిక విజయం వరించింది అని చెప్పక తప్పదు.

నటుడికి మంచి వేషం దొరికితే, దాని అంతువట్టనిదే నిద్రపోడు. అందుకే కృష్ణ పాత్రల పోషణలో ఎంతో జాగరూకత వహిస్తున్నారు.

'నిజ రూపాలు'

దర్శకుడు నందనరావు సమర్పించే చిత్రం యిది. ఉదయభాను ప్రొడక్షన్స్ నిర్మించే యీ చిత్రానికి 'గొప్పవారి గోత్రాలు' శేషగిరిరావు కథను వ్రాశారు. సినిమా అనుకరణను నందనరావు రచించారు. మాటలను ఆదివిష్ణు సమకూర్చారు. ఈ చిత్రానికి హనుమంతరావు సంగీతాన్ని, మధు ఛాయను, గోపాలరావు కూర్పును నిర్వహిస్తున్నారు.


జమిందారుగా రంగారావు

'నిజరూపాలు' చిత్రంలో ఎస్వీరంగారావు జమిందారుగా నటిస్తున్నారు. ఆయన కుమారుడిగా రామకృష్ణ, రెండవ భార్యగా సూర్యకాంతం, ఆమె కొడుకుగా రాజబాబు కనిపిస్తారు. ముఖ్యపాత్రలను నాగభూషణం, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య. సి. హెచ్. కృష్ణమూర్తి, పొట్టి ప్రసాద్, బెజవాడ వెంకటేష్, జయకుమారి, నిర్మల, సుజాత పోషిస్తున్నారు. కథానాయికగా విజయనిర్మల నటించే ఈ చిత్రాన్ని సరోజిని శీతారాం, కేశవరాయలు నిర్మిస్తున్నారు.

ఇప్పటికి 13 రీళ్లు తయారైందని, మూడు పాటల చిత్రీకరణ జరిగిందని, మేనేజింగ్ పార్టనర్ ఆనంద్‌మోహన్ వెల్లడించారు. ఈ చిత్రం త్వరలో శ్రీ లక్ష్మీ నారాయణ పిక్చర్స్‌ద్వారా విడుదలవుతుంది.

డి. వి. ఎస్.లో రత్న!

ప్రముఖ నిర్మాత డి. వి. ఎస్. రాజు ప్రారంభించిన కొత్త చిత్రం షూటింగు డిశంబరు 16 నుండి 24 వరకు రెండు స్టుడియోల్లో జరిగింది. కొన్ని ముఖ్య సన్నివేశాలతోబాటు, ఒక పాటను కూడా చిత్రీకరించారు, దర్శకుడు సి. ఎస్. రావ్



'జీవితం'లో శోభన్‌బాబు, శారద.

ఎన్టీరామారావు, జమున ప్రధాన జంటగా నటిస్తున్నారు.

వివాహం ఆడి, బొంబాయిలో స్థిర నివాసం యేర్పరచుకున్న రత్న యీ చిత్రంలో పునర్దర్శన మిస్తుంది. ఈ చిత్రానికి సముద్రాల, జూన్సర మాటలను వ్రాయ, టి. వి. రాజు సంగీతాన్ని సమకూర్చ, జి. కె. రాము ఛాయను. కళాధర్ కళను చేపట్టారు. ప్రధాన పాత్రలను సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, ముక్కామల, చంద్రమోహన్, వెన్నిరఆడై నిర్మల, వరలక్ష్మి పోషిస్తున్నారు. ఈ చిత్రం విజయాద్వారా విడుదలవుతుంది.

వాడే—వీడు

గౌతమీ పిక్చర్స్ నిర్మించబోయే సాంఘికానికి 'వాడే—వీడు' అని పేరు పెట్టారు. కథ, సినిమా అనుకరణ, సంభాషణలను డి. వి. నరసరాజు వ్రాశారు. రామబ్రహ్మం నిర్మించే ఈ చిత్రంలో రామారావు నాయక పాత్రను పోషిస్తారు.

మంచివాళ్లకు మంచివాడు

హీరో కృష్ణ సమర్పించే మరొక పంచరంగుల చిత్రం యిది. ఎస్. భావనారాయణ నిర్మించ, కె. ఎస్. ఆర్. దాసు డైరెక్టు చేశారు. ఈ చిత్రానికి పద్మరాజు, అప్పలాచార్య మాటలను, సత్యం సంగీతాన్ని, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయను, కోటగిరి గోపాలరావు కూర్పును నిర్వహించారు.

పై చిత్రం జనవరి 13 న పూర్ణా ద్వారా విడుదలవుతుంది. హీరోగా కృష్ణ, హీరోయిన్‌గా విజయనిర్మల నటించారు. సహాయ భూమికలను నాగేష్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, ఆనందమోహన్, జగ్గారావు, విజయశ్రీ, షణ్ణం, సుంకర లక్ష్మి ధరించారు.

ఒక గ్రామం గ్రామాన్ని తమ హింసా కాండాలతో నానా భీభత్సం చేసిన నరరూప రాక్షసులకు బుద్ధిచెప్పి, వారిని సమూలంగా సమాధి చేసిన ఒక సాహసవీరుని జీవిత గాధయే 'మంచివాళ్లకు మంచివాడు' చిత్రం. ఈ చిత్రంలో వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణం 'మోసగాళ్లకు మోసగాడు' కన్నా బాగా వుందని తెలిసింది. ఉదయపూర్ లొకేషన్సు ఈ చిత్రానికి ప్రత్యేక శోభను చేకూరుస్తుంది.

హిందీలో నవరాత్రి!

తమిళంలో శివాజీ, తెలుగులో అక్కినేని నటించిన 'నవరాత్రి' చిత్రం యిప్పుడు హిందీలో తయారవుతూంది. ఏ. భీంసింగ్ దర్శకత్వం నిర్వహింప, సంజీవకుమార్ నాయకపాత్రను పోషిస్తున్నారు. సావిత్రి వేషాన్ని జయభాదురి వేస్తూంది.



'నిండుకుటుంబం'లో జమున, విజయలలిత.

జనవరిలో జీవితం!

శ్రీధర్ ప్రొడక్షన్స్‌వారి 'జీవితం' జనవ చివరివారంలో విడుదలవుతుందట. ఈ కథన నవలగా ఆనందరామం వ్రాసింది. మాట లను భమిడిపాటి వ్రాశారు. సంగీతాని రమేష్‌నాయుడు, ఛాయను సత్యనారాయణ నిర్వహిస్తున్నారు. ప్రముఖ ధర్మకుడు కె ఎస్. ప్రకాశరావుగారిచే సర్వజనరంజకం నిర్మితమైన చిత్రం 'జీవితం'. ఈ చిత్రాన్ని సూర్యచంద్రరావు, గిరిబాబ నిర్మించారు.

'జీవితం'లో శోభన్, శారద, జయంతి కృష్ణంరాజు, వివేకానందమూర్తి, రోహి ముఖ్యపాత్రధారులు. లక్ష్మి విడుదల చెయ్య నున్న చిత్రాల్లో 'జీవితం' చాలా బాగ వచ్చింది.

ఒకేరోజున రెండు చిత్రాలు

తెలుగు పరిశ్రమలో గత రెండు మాస లుగా ఒక కొత్త పద్ధతి అమలులోకి వచ్చింది. అదేమిటంటే—ఒకేరోజున రెండు చిత్రాలను విడుదల చెయ్యడం.

డిశంబరు 7 న రెండుచిత్రాలు మార్కె ట్టులో పడ్డాయి. మళ్లీ జనవరి 11 న యిదే పరిస్థితి యేర్పడే సూచనలు కని పిస్తున్నాయి.

జగపతి ఆర్ట్ పిక్చర్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'బంగారుబాబు' జనవరి 11న అన్నపూర్ణాద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రానికి వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకుడు. నాగేశ్వరరావు, వాణిశ్రీ, జయంతి ప్రధాన పాత్రధారులు,

ఎస్. వి. ఎస్. పిక్చర్స్‌వారి 'డబ్బుకు లోకం దాసోహం' అదే రోజున రాబోతూ వుంది. ఈ చిత్రానికి డి. యోగానంద్ దర్శకుడు. రామారావు, జమున, రంగారావు ముఖ్యపాత్రధారులు. తారకరావూ విడుదల.

ఒకేరోజు ఉదయం ఒక చిత్రం గం 10.07ని.లకు మరొకటి గం. 9.35ని. లకు ప్రారంభమవుతాయి.

లక్ష్మి— సరస్వతిగా జమున

కన్నడంలో సరోజాదేవి నటించిన 'లక్ష్మి—సరస్వతి' చిత్రాన్ని స్టిల్ కెమరామెన్

మోహన్‌జీ—జగన్‌జీ తెలుగులో నిర్మించ బోతున్నారు. పత్రికా రచయిత జి. వి. జి. కృష్ణ వ్రాసిన కథ యిది. మాటలను ఆదివిష్ణు వ్రాశారు. ఈ చిత్రానికి విజయ భాస్కర్ సంగీతాన్ని, ప్రకాష్ ఛాయను, రవి దర్శకత్వాన్ని నిర్వహిస్తారు.

లక్ష్మి, సరస్వతిగా జమున ద్విపాత్రాభినయం చేస్తున్న చిత్రం యిది. ముఖ్య పాత్రలను కృష్ణంరాజు, అల్లు రామలింగయ్య పోషిస్తారు. జనవరిలో ప్రారంభమయ్యే కొత్త చిత్రాల్లో యిదొకటి.

మోహన్ బ్రదర్స్‌కి ఈ పరిశ్రమలో పదేండ్ల అనుబంధం వుంది. అందరికీ మంచిగా వుంటూ, పెక్కు నిర్మాణ సంస్థలకి నిశ్చల ఛాయాగ్రాహకులుగా వుంటూ, మంచివాళ్లు మోహన్ సోదరులు అన్న పేరును గడించారు.

'లక్ష్మి—సరస్వతి' కథను తీయాలన్న సంకల్పం గత ఏడు వచ్చింది 'జమున తప్ప మరొకరితో నిర్మించే వుద్దేశ్యం లేదు, మాకు,' అన్నారు సోదరులు 'ఆవిడ అయితే ఆ పాత్రలకు నిండుదనం వస్తుంది' అంటారు మోహన్ బ్రదర్స్



'బంగారుబాబు'లో జయంతి , నాగేశ్వరరావు.

వాసంతి చిత్రం!

'భలేపాప' తర్వాత చిత్రాన్ని నటి వాసంతి సెప్టెంబరులో ప్రారంభించినట్టు పాఠకులకు తెలిపాను. శ్రీ కల్పనాలయ బ్యానర్‌లో తయారయ్యే రెండవ చిత్రం యిది. ఈ చిత్రానికి కె. బాపయ్య దర్శకుడు.

దర్శకుడు మీకు బాగా తెలుసు. లోగ సిరి దర్శకత్వంలో 'ద్రోహి' విడుదలైంది సిన్సియారిటీ వున్న యువకుడు ఏది చెయ్యాలి, ప్రజల మెప్పును పొందా అన్న తపన వున్న దర్శకుడు ఇప్పుడీయ చేపట్టిన చిత్రం తమిళంలో విజయఢం

ప్రయోగించి యుంది. తెలుగుకోసం, అనేకమైన మార్పులు, చేర్పులు చెయ్యడం జరిగింది.

'మానవులంతా ఒకేజాతి, మనందరికీ ఒకే నీతి; హెచ్చు, తగ్గులు పాటించడం అధర్మం; ప్రపంచం అందరికీ సొంతం.' అనెడి నిరక్షరసత్యాన్ని ఋజువు చేసే కథాంశం గొన్న చిత్రం యిది. మాటలను పినిశెట్టి వ్రాశారు. సంగీతాన్ని విశ్వనాథన్ వినిపిస్తున్నారు.

సిపాయి చిన్నయ్య తర్వాత విశ్వనాథన్ తెలుగు చిత్రానికి పనిచెయ్యడం యిప్పుడు కుదిరింది. ఆచార్య ఆత్రేయ వ్రాసిన ఒక పాట రికార్డింగు జరిగింది.

ఈ చిత్రంలో జమున, జగ్గయ్య, కృష్ణంరాజు, పుష్పలత, చంద్రమోహన్, ప్రమీల, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ముఖ్య పాత్రధారులు.

సినిమా

పి. ఎ. పి. ప్రారంభమైంది

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ కొత్త చిత్రం షూటింగు డిశంబరు 15న ప్రారంభమైంది.

ఈ చిత్రానికి భమిడిపాటి మాటలను, సెల్వరాజ్ ఛాయను, చలపతిరావు సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. కె. ప్రత్యగాత్మ దర్శకుడు.

డిశంబరు 22 నుండి కున్నత్తూరులో జరిగే షూటింగులో అక్కినేని పాల్గొన్నారు. ఒక పాటను చిత్రీకరించారు.

గ్రామీణ జీవితపు విలువలను చాటి చెప్పే కథాంశం గొన్న చిత్రం యిది. నాయికగా లక్ష్మి నటిస్తుంది. ముఖ్యపాత్రలను నాగభూషణం, రాజబాబు, సుకుమారి, రమాప్రభ, శుభ పోషిస్తున్నారు. నవయుగ విడుదల.

లక్ష్మీదేవీ మూవీస్!

అనెడి కొత్త సంస్థ వెలసింది. ఈ సంస్థ ఒక కొత్త దర్శకుడ్ని పరిచయం చేస్తుంది. అతగాడి పేరు ఆర్. శ్రీనివాసరావు.

వీరు 1952లో సినిమా రంగాన్ని ప్రవేశించారు. వై. వి. రావు, బి. ఎస్. నారాయణ, వి. మధుసూదనరావు, హున్సూరు కృష్ణమూర్తిగారివద్ద శిష్యరికం చేశారు మంచి పాఠాలను నేర్చారు, గురువరేణ్యులు

ఇరవైయేండ్ల సహాయ దర్శకత్వం నేటికి ప్రతిఫలాన్ని చూపించింది. ఈ సంస్థకి కె. వెంకటరత్నం, సి. హెచ్. ఎల్. నరసింహారావు అధినేతలు. మాటలను బొల్లిముంత, కళను సూరన్న, సంగీతాన్ని పెండ్యాల నిర్వహిస్తారు.

పాడిపంటలు

శ్రీ పద్మాలయా మూవీస్ నిర్మించబోయే మూడవ చిత్రానికి 'పాడిపంటలు' అని పేరు పెట్టారు. కథను చంద్రశేఖర రెడ్డి వ్రాశారు. ఆచార్య ఆత్రేయ మాటలను సమకూర్చగలరు. ఈస్ట్‌మన్ కలర్‌లో యీ చిత్రం నిర్మించబడగలదని నిర్మాత ఆదిశేషగిరిరావు చెప్పారు. ప్రముఖ నటులందరూ యీ చిత్రంలో వుండగలరని పబ్లిసిటీ ఆఫీసరు మోహన్‌కుమార్ చెప్పారు. నాయకుడు కృష్ణ. దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి.

తాతినేని చిత్రంలో కృష్ణ

ప్రఖ్యాత దర్శకులు తాతినేని ప్రకాశరావు స్వంత చిత్రాన్ని ప్రారంభించబోతున్నారు కలర్‌లో నిర్మితమయే యీ చిత్రంలో కృష్ణ కథానాయకుడిగా నటించగలరట.

—శ్రీనివాస్



'శ్రీవారు—మావారు'లో వాణిశ్రీ.


పద్మశ్రీ పిక్చర్స్
కొడుకు కోడలు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: వి. వెంకటేశ్వర్లు బి.ఏ.
దర్శకుడు: పి. పుల్లయ్య బి.ఏ.
VEEKAY
ఆత్రేయ.. మహదేవన్.. కె. ఎస్. ప్రసాద్.. కృష్ణారావు.. ఎస్. ఎమ్. శంకర్

అనగనగా...

(24వ పేజీ తరువాయి)

ట్రైయిను మద్రాసు చేరుకుంది.

రజనీకుమారుకు మద్రాసులో తాతయ్య తప్ప యింకెవరూ తెలిసినవారు లేరు కాబట్టి అతను ముందుగా తాతయ్య వద్దకే వెళ్ళాడు.

అది కాశీ విశ్వనాథంగారి బంగళా. ఊరు చివర ఉన్న పెద్ద తోటలో ఆ బంగళా ఉంది. దానికి కుడిచేతి వైపున ఒక చిన్న యిల్లు ఉంది కాశీవిశ్వనాథంగారివద్ద తోట మాలిగా పనిచేస్తున్న తాతయ్య ఆ యింట్లో ఉంటూ ఉన్నాడు

రెండు ఏండవత్సరాల క్రిందట మద్రాసులో తాతయ్య వద్దకు వచ్చిన సాంబయ్య ఆ యింటి ఆనవాళ్ళు రజనీకుమారుకు వివరంగా చెప్పాడు అందుచేత రజనీ కుమార్ సులువుగానే యింటిని గుర్తుపట్ట గలిగాడు,

రజనీకుమార్ తాతయ్య యింట్లోనికి వెళ్లేసరికి, అక్కడ ఒక ముసలి మనిషి మంచం మీద పడుకొని మూలుగుతున్నాడు అతనే తాతయ్య అయ్యుంటాడని రజనీ కుమార్ ఊహించాడు.

'తాతయ్యా! తాతయ్యా!' అంటూ రజనీకుమార్ పిలచాడు కాని తాతయ్య పలక లేదు అలాగ మూలుగుతూనే ఉన్నాడు.

వెంటనే రజనీకుమార్ తాతయ్య వంటి మీద చెయ్యివేసి చూశాడు. వళ్ళు వేడిగా ఉంది. అందుచేత తాతయ్యకు జ్వరం వచ్చిందని అతను గ్రహించాడు తాతయ్యకు యివ్వవలసిన మందు యేదైనా ఉందేమో నని రజనీకుమార్ అ చుట్టు ప క్క ల చూశాడు కాని అతనికి యేమీ కన్పించలేదు.

రజనీకుమార్ త్వరగా ముఖం కడు క్కొని కాశీవిశ్వనాథంగారి బంగళా వద్దకు వెళ్ళాడు

ఆ సమయంలో కాశీవిశ్వనాథం యెక్క డకో వెళ్ళడానికి కారు యెక్కాడు అతనికి యెదురుగా వస్తున్న రజనీ కన్పించాడు

రజనీకుమార్ కారు దగ్గరకు వచ్చి 'కాశీ విశ్వనాథంగారు మీరేనండి ?' అని ప్రశ్నించాను.

'అవును నేనే నువ్వు యెవరు ? నీకేం కావాలి ?' అని వెంటనే ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం.

'నాపేరు కుమార్. తాతయ్య దగ్గరకు వచ్చాను. నేను వచ్చేసరికి తాతయ్యకు జ్వరంగా ఉంది. ఆ సంగతి మీతో చెబుదామని వచ్చాను.'

రజనీకుమారును చూసి, అతను తాతయ్య మనుమడై ఉంటాడనుకొన్నాడు కాశీ విశ్వనాథం.

'మీ తాతకేనా జ్వరం ?' అని ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం

'తాతయ్యకు జ్వరంగా ఉందండి' అని చెప్పాడు రజనీకుమార్.

రజనీకుమార్ చెప్పిన మాటలను కాశీ విశ్వనాథం సరిగ్గా వినిపించుకోనేలేదు. వెంటనే అతను 'మాణిక్యం' అని పిలచాడు.

ఆ పిలుపు విని, యింట్లోనుంచి పని మనిషి మాణిక్యం బయటకు వచ్చింది

'చూడు, మాణిక్యం ! ఎల్లి తాతకు జ్వరంగా ఉందట కాఫీ అదీ యిచ్చి డాక్టరుకు ఫోనుచేసి ఒకసారి వచ్చి చూడ మని చెప్పు !' అని కాశీ విశ్వనాథం మాణి క్యంతో చెప్పి, రజనీకుమార్ వైపు చూశాడు

రజనీకుమార్ అలాగే నిలబడి ఉన్నాడు.

'ఇంకా యెందుకు నిలబడ్డావు ?' అని ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం.

'ఏం లేదండి' అంటూ రజనీకుమార్ వెళ్లిపోబోయాడు

'ఆగు' అన్నాడు కాశీ విశ్వనాథం.

రజనీకుమార్ తిరిగి నిలబడ్డాడు;

'అన్నట్టు నువ్వు యెప్పుడు వచ్చావు ?'

'ఈ ఉదయమే వచ్చానండి.'

'మీ మనమణ్ణి తీసుకొని రావయ్యా! అని నేను యిన్నాళ్ళనుంచి చెపుతుంటే మీ తాత యిప్పటికి నిన్ను రప్పించా డన్నమాట. అన్నట్టు నీపేరు యేమి టన్నావు?'

'కుమార్, అండి'

'కుమారేమిటి? సుమారులాగ లక్షణంగా కుమారస్వామి అని పేరుపెట్టుకో నేను మాత్రం నిన్ను 'స్వామీ!' అనే పిలుస్తాను ఇదుగో చూడు! మీ తాత ముసలివాడై పోయాడు. తోటపని చెయ్యలేక పోతున్నాడు. ఇటుపైన తోటనంతా నువ్వే చూసుకో. తోటంటే అమ్మాయికి ప్రాణం, దాదు ధకుల్లతో తిరిగావంటే, నువ్వు శాశ్వతంగా

యిక్కడే ఉండిపోవచ్చు. ఒక పిల్లను చూసి నీ పెళ్ళికూడా చేస్తా. అశ్రద్ధగా ఉన్నా వంటే చెవులు మెలివేసేస్తా! జాగ్రత్త! నా పేరు కాశీ విశ్వనాథం' అంటూ కాశీ విశ్వనాథం గబగబా తను చెప్ప దల్చుకున్నది చెప్పివేసి. డ్రైవరుతో 'పోనియ్' అన్నాడు.

ఆ మాటలకు రజనీకుమార్ మొట్ట మొదట నిర్ఘాంతపోయాడు. తరువాత కొంచెం తెప్పరిలుకొని అతను 'ఏమండి' అని యేదో అనబోయాడు.

కాని కాశీ విశ్వనాథం ఆ మాటను వినిపించుకోకుండానే 'నీ పెళ్లి గురించి నువ్వేం బెంగపెట్టుకో నక్కరలేదు తప్ప కుండా నీ పెళ్ళి నేనే చేస్తా' అన్నాడు.

అంతలో కారు అక్కడ నుంచి వెళ్లి పోయింది.

కారు వెళ్లినవైపు నిస్సహాయంగా చూశాడు రజనీకుమార్. కాశీ విశ్వనాథం మాటలకు సంతోషించాలో, విచారించాలో కూడా అతనికి తెలియలేదు.

కాశీ విశ్వనాథం మాటలను గురించి ఆలోచిస్తూ. అతని కంగారుకు నవ్వు కొంటూ తాతయ్య వద్దకు వెళ్లాడు రజనీకుమార్.

తరువాత కొంచెం సేపట్లో మాణిక్యం రెండు గ్లాసులతో కాఫీ తీసుకొని వచ్చింది.

'డాక్టరుగారు సాయంత్రం వచ్చిచూస్తా నన్నారు అందాకా యీ మాత్రలు వేసుకో మన్నారు' అని చెప్పి మాణిక్యం రజనీ కుమారు చేతికి రెండు టేబ్లెట్లు యిచ్చి వెళ్లిపోయింది.

'తాతయ్యా! తాతయ్యా!' అని పిలి చాడు రజనీకుమార్.

ఆ పిలుపులకు తాతయ్య 'ఊఁ' కొట్టాడు కాని లేవలేదు.

రజనీకుమార్ అప్పుడు తాతయ్యను బల వంతంగా లేపి, కూర్చోబెట్టి, టేబ్లెట్లు నోట్లోవేసి, కాఫీ అందించాడు తాతయ్య నిద్రమత్తులోనే టేబ్లెట్లు మింగి, కాఫీ తాగి మళ్ళా పడుకున్నాడు

తరువాత రజనీకుమార్ కూడా కాఫీ తాగాడు. స్నానం చేసి బట్టలు మార్చు కొన్నాడు.

'తాతయ్యా! తాతయ్యా!' అని మళ్ళా పిలచాడు రజనీకుమార్.

తాతయ్య మెల్లగా కళ్ళు విప్పి చూశాడు. అతనికి యెదురుగా ఒక కొత్త మనిషి కన్పించాడు.

'ఎవరు బాబూ నువ్వు? కాంపౌండరు బాబువా?' అని అతను నీరసంగా ప్రశ్నిం చాడు.

'కాదు తాతయ్యా! నేను సాంబయ్య తాత దగ్గర నుంచి వచ్చాను. నాపేరు కుమార్.'

'బాబూ! కుమారుబాబువా నువ్వు? మా తమ్ముడు యిక్కడకు వచ్చినప్పుడు నీ గురించి యెంతో చెప్పాడు.' అంటూ తాతయ్య మెల్లగా లేచి కూర్చున్నాడు.


'నీ ఒంట్లో యెలాగుంది తాతయ్యా?'

'నిన్న రాత్రి జ్వరం తగిలింది యిప్పుడు కొంచెం తగ్గిందిలే, నువ్వు యెప్పుడు వచ్చావు బాబూ!'

'నేను పొద్దున్నే వచ్చాను అప్పటికి నువ్వు నిద్ర పోతున్నావు పిలిచినా, పలక లేదు. వళ్ళు వేడిగా ఉంది ఈ విషయం చెప్పడానికి నేను కాశీవిశ్వనాథంగారి దగ్గరకు వెళ్ళాను' అంటూ రజనీకుమార్ తనతో కాశీ విశ్వనాథంగారు అన్న మాటలను తాతయ్యతో చెప్పాడు

'బాబూ! విశ్వనాథం బాబు వట్టి కంగారు మనిషి. ఎంతసేపూ, తను చెప్ప డమే కాని యెదుటవాళ్ళ మాటలను విని పించుకోడు అయినా చాలా మంచి మనిషి. పెదవాళ్ళకు ఎప్పుడో సహాయం చేస్తూనే ఉంటాడు ఆయన అన్న మాటలకు నువ్వేం అనుకోవద్దు బాబూ!' అన్నాడు తాతయ్య

అనలకేతనం — దాశరథి



అనలకేతనం చేత గొని
ఆ వస్తున్నది యెవ్వరని ?

మంచు ఉరులను తెంచుకుని
మహో తిమిరమును దూసుకుని
గగన హంసికా గరుదం చలముల
యెగసి వచ్చునది యేమిటని ?

మూగవడిన నా గుడిలో గంటలు
మ్రోగిస్తున్నది యే పవనం ?
దివ్వె యెరుగని దీన గేహమును
నవ్విస్తున్నది యే కిరణం ?

సంకుచతత్వపు పంకములోన
పంకజమైనది యే హృదయం ?
సూదులు నాటిన పాద తలమ్ముల
సుమపదమైనది యే స్నేహం ?

మొదలే తుదగా, తుదయే మొదలుగ
విదితమౌనది యే గహనం ?
అమ్మ మనసులా అరదల గాంచి
చెమ్మగిల్లినది యే నయనం ?

నిరుపేదల తలనిల్లు నాసై
విరుచుక పడునది యే కోపం ?
మానవ జాతిని మారణ హోమపు
మంటల త్రోసినదే శాపం ?

ప్రతి సనాయికు జనాబుగా మన
బ్రతుకుల వలచెను ఈ కాలం.
అనలకేతనం చేత గొని
అరుదెంచేదే భవితవ్యం!

బతిమాలుతున్నట్లుగా.

'అనుకోవడానికి యిందులో తప్పే ముందిలే, తాతయ్యా !'

'బాబూ ! యిక్కడ నీకు ఉద్యోగం అయిందా ?'

'లేదు బోసుగారు అనే ఆయన దగ్గర ట్రైనింగు నిమిత్తం యిక్కడకు వచ్చాను. ఆరు మాసాలపాటు ఆ ట్రైనింగు ఉంటుంది. నేను ఆయనవద్దకు వెళ్ళాలి. అంటూ లేచాడు రజనీకుమార్,

అనగనగా...

'తొందరగా వచ్చెయ్ బాబూ !' అన్నాడు తాతయ్య.

రజనీకుమార్ బోసు వద్దకు వెళ్ళి నమస్కారంచేసి స్వామీజీ ఆయనకు రాసిన ఉత్తరాన్ని యిచ్చాడు.

తన బాల్య స్నేహితుడైన స్వామీజీ రాసిన ఉత్తరం చూసి, బోసు చాలా సంతోషించాడు.

'స్వామీజీ ఆరోగ్యంగా ఉన్నారా ?' అని రజనీకుమారును ప్రశ్నించాడు బోసు.

'ఆరోగ్యంగానే ఉన్నారండి.'

'నువ్వు యిదివరకు గీసిన పటాలు తీసుకొని వచ్చావా ?'

'తీసుకొని వచ్చానండి.'

'ఇంటర్నేషనల్ ఆర్ట్స్ సొసైటీవారు వచ్చేనెలలో ఒకపోటీ నిర్వహిస్తున్నారు. అందులో నువ్వు పాల్గొంటావా ?'

'మీ యిష్టం.'

'సరే, ఆలోచిస్తాను' రేపు ఉదయం పది గంటలకు నోటుబుక్కూ, కాగితాలు తీసుకొనిరా ! కోర్సు ప్రారంభిస్తాను' అన్నాడు బోసు

'అలాగేనండి' అని రజనీకుమార్ బోసుకు మళ్ళా నమస్కారం చేసి సెలవు తీసుకొన్నాడు.

తనవలెనే బోసుగారివద్ద ట్రైనింగు పొందడానికి వచ్చిన విద్యార్థులు కొంత మంది అక్కడ రజనీకుమారుకు కన్పించారు.

అతనుకూడా వాళ్ళతో కలిసి కొంచెం సేపు మాట్లాడాడు ఉండడానికి గదులు దొరక్క పోవడంవలన తాము పొందుతున్న యిబ్బందులను గురించే వారిలో చాలా మంది చెప్పారు.

వాళ్ళమాటలను విన్న తరువాత రజనీకుమార్ గది గురించి తానుకూడా అటువంటి యిబ్బందులనే యెదుర్కోవలసి ఉంటుందని గ్రహించాడు

అక్కడనుంచి అతను హోటలుకు వెళ్ళి భోజనం చేశాడు. లాడ్జి గదులగురించి అతను అక్కడ భోగట్టా చేశాడు.

సాధారణంగా లాడ్జిగదులు నెలవారీ అద్దెకు యివ్వరనీ, ఒకవేళ యిచ్చినా, అద్దె చాలా యెక్కువ ఉంటుందనీ అక్కడ వాళ్ళు రజనీకుమారుకు చెప్పారు.

'అయితే తాను యెక్కడ ఉండడమా ?' అని ఆలోచించుకొంటూ రజనీకుమార్ తిరిగి తాతయ్యవద్దకు వెళ్ళాడు.

(ఇంకా ఉంది)

మకర సంక్రమణం

మకరసంక్రమణం మన పండుగులలోనూ, పర్వాలలోనూ చాలా ముఖ్యమైంది. అదే పెద్ద పండుగ. దీనికి ముందు ఒకరోజూ తర్వాత రెండు రోజులూ కూడా పండుగులుగానే భావించబడుతున్నవి. అంతే కాకుండా ఈ మకరసంక్రాంతి ముందు ఒక నెలపొడుగునీ ప్రాతః సాయంకాలాలలో భజనలూ, ఉత్సవాలూ, తెల్లవారుజామున సంకీర్తనలతో ఊరుతిరిగి రావడం అనాది నుంచీ వస్తూ వున్న సంప్రదాయం, ఆ సంప్రదాయం నేటికిన్నీ అవిచ్ఛిన్నంగా జరుగుతునే ఉన్నది. ఏ పండుగున్నూ ఇంత దీర్ఘమైన కాలం జరగదు. అందువల్ల కూడా ఇది పెద్దపండుగు అని అనుకోవచ్చు.

ఈ పేరు ఎలా ఏర్పడిందో విజ్ఞులకూ చదువుకున్నవారికి తెలిసే ఉన్నది. జనసామాన్యంలో చాలా మందికి తెలియకపోవచ్చు. అందువల్ల కొంత వివరించడం అప్రస్తుతం కాదు.

అనంతమైన కాలాన్ని వ్యవహారదృష్ట్యా, జనసామాన్యపు జీవనం దృష్ట్యా సంవత్సరాలుగానూ. ఆ సంవత్సరాలను మాసాలుగానూ. వాటిని పక్షాలుగానూ, దినాలుగానూ విభజించడం జరిగింది. సంవత్సరం లోని 12 మాసాలలోనూ రెండు విధాలున్నవి. చాంద్రమానానికి సంబంధించిన చైత్ర, వైశాఖాదిభేదం ఒకటి. సౌరమానానికి సంబంధించిన మేషాదిమాస విభాగం మరొకటి. చాంద్రమానంలో పౌర్ణమినాడు ఉండే నక్షత్రాన్ని బట్టి మాసనామం ఏర్పడుతుంది. చైత్రమాసంలో పున్నమినాడు చిత్రానక్షత్రం ఉంటుంది. కాబట్టి ఆ నెల చైత్రమయింది. తక్కిన నెలలూ ఈరీతిగానే ఉంటాయి. సౌరమానంలో మేషాది ద్వాదశరాశులను బట్టి మాసాలు [illegible] ఒక రాశి నుండి ఇంకొక రాశిలోనికి సూర్యుడు వెళ్ళడం (సంక్రమించడం) సంక్రమణం! సూర్యుడు ధనూ రాశి నుండి మకర రాశిలో ప్రవేశించే పర్వదినమే మకరసంక్రమణం లేక మకరసంక్రాంతి అని వ్యవహరించబడుతూ ఉన్నది. సంవత్సరం యొక్క రెండు అయనాలలోను ఉత్తమమైన ఉత్తరాయణం ఈ మకర సంక్రమణంతోనే ప్రారంభమవుతుంది. ఉత్తరాయణమే పుణ్యకాలమనీ, ఆ అయనంలో మృతిచెందినవారు ఉత్తమగతిని పొందగలరనీ మనవారి విశ్వాసం.

సంవత్సరానికి సంబంధించిన యీ పన్నెండు సంక్రమణాలూ ఉన్నా, నాల్గు ఘట్టాలుగా ఉన్న కాలవిభాగంలో మేష, కర్కాటక, తులా, మకర సంక్రమణాలకు తక్కినవాటికంటె ప్రాధాన్యం కానవస్తుంది. ఈ నాలుగున్నూ సూర్యుని మజిలీలు. ఒక్కొక్క మజిలీ చేరినప్పుడు ప్రకృతిలో కొంత పరిణామం కానవస్తుంది. సూర్యుడు మేషంలో ప్రవేశించేటప్పటికి అతని వేడిమికి తీవ్రత కలుగుతుంది. కర్కాటకరాశిలో ప్రవేశించేటప్పటికి ఉష్ణతీవ్రత తగ్గి, తొలకరివానలు ప్రారంభమవుతాయి. వ్యవసాయదారులకు చేతినిండా పని తగులుతుంది. పొలాలు దున్నడం, సరిచెయ్యడం విత్తులు చల్లడం చురుకుగా జరుగుతాయి. తర్వాత వర్షాలు పండి సస్యాలు వృద్ధిపొందుతాయి. తులా సంక్రమణానికి సస్యాలు ఫలోన్ముఖాలవుతాయి. పశుగ్రాసానికి పచ్చిక సమృద్ధిగా ఉంటుంది. మకరంలో సూర్యుడు ప్రవేశించే కాలానికి ఫలసాయం ఇంటికి చేరుతుంది. తాము పడిన శ్రమ అంతా ఫలితానికి వచ్చినందుకు ఎంతో ఆనందం కలుగుతుంది. ఎంత శ్రమపడినా — అది ఫలించినదంటే ఆ శ్రమను పూర్తిగా మరిచిపోయి సంతోషించడం మానవ స్వభావం! ఆ ఆనందంవల్ల మనవారు చేసుకొనే తొలిపండుగే ఈ సంక్రాంతి. పాడిపంటలు సమృద్ధిగా ఉండడంవల్ల దీనిని నాలుగురోజులు వైభవంగా జరుపుకుంటారు.

పండుగ వస్తుందనగా నెల రోజుల నుంచీ వర్షాలకు దెబ్బతిన్న యిండ్ల గోడలను మెత్తి సరిచేసి, సున్నం పుయ్యడం ఇళ్లను చక్కదిద్దుకొని అలంకరించడం మున్నగు పనులతో ఇంటివారికి తీరికయే ఉండదు. సంక్రాంతి ముందు దినం భోగినాడు పాతవాటినీ, పనికిమాలిన వాటినీ మంటల్లో పడవేసి, తలంటి నీళ్లు పోసుకుని బంధువులతో కూడా పిండి వంటలతో విందుభోజనం చేసి నాడు సుఖంగా గడుపుతారు. మర్నాడు సంక్రాంతి. అది పితృప్రీతికరమైన పర్వదినం కాబట్టి వాడు తర్పణాలు విడవడం, పెద్దలను కొలవడం జరుగుతుంది. మూడవ దినం పశువుల పండుగ పాడి పంటలకు ప్రధాన కారణాలైన పశువులను సంతృప్తిపరచడం వాటిని అలంకరించడం ఆ రోజు జరుగుతుంది. నాల్గవదినం గ్రామికజనం వినోదంగా ఊరు తిరగడం కొన్ని ప్రాంతాలో ఆచారం. అది

మనిషి నవ్వాలి

సంక్రాంతి శుభోదయాన
అందరూ బాగున్నారని
అబద్ధాలు చెప్పలేక
అల్లుకు వచ్చిన గీతం యిది.
'ధరలు' చంద్రమండలాన్ని చూడాలని
తహతహలాడుతూ పయనిస్తుంటే,
'ఆనందం' ఎండమావిలాగ
మనిషిని నిత్యం వూరిస్తుంటే
'అవినీతి' వేశ్య అధరంలా
సమ్మోహన పరుస్తుంటే
నరాల్లో రక్తానికి బదులు
సహనమనే మత్తుమందు ప్రవహిస్తుంటే,
అప్పుల్నీ—రోగాల్నీ మిగుల్చుకున్న మనిషి
నవ్వి, చాలా రోజులయింది! పాపం!!
సంక్రాంతి!
నువ్వు నవ్వించాలి రోజు!!
మనిషి నవ్వాలిరోజు!!!

—కశింకోట ప్రభాకరదేవ్

బహూశా విశ్రాంతిదినమై ఉండాలి. ఆ దినం ప్రయాణాలు జరపకూడ దంటారు.

మన ప్రాచీనులు ఈ పండుగకు ప్రాధాన్యం ఇవ్వడంలో మరొక కారణాన్ని గ్రహించవచ్చును. మనది వ్యావసాయికదేశం. పారిశ్రామికదేశం కాదు. మానవ జీవనానికి అవసరమైన కూడు, గుడ్డ, తలదాచుకొనుటకు గూడు ఉంటే చాలు. మనవారు తృప్తిపడేవారు. వాటికి అవసరమైన వస్తువులు ఆ యా స్థలాల్లోనే తయారయేవి. ఒక ప్రాంతంవారు మరొక ప్రాంతం మీద

మకరసంక్రమణం

ఆధారపడవలసిన అగత్యం లేకపోయేది. భారీ ఎత్తున పరిశ్రమలను ఉత్పత్తి చేసి, పై దేశాలకు పంపి, ధనాన్ని సంపాదించవలెననే అభిలాష ఉన్నట్లు తోచదు. ముఖ్యమైనది వ్యవసాయం కాబట్టి, ఈ పండుగనాటికి ఇంచుమించుగా వ్యవసాయపు పనులు పరిసమాప్త మవుతాయి. ఇప్పుడే విశ్రాంతి కొంత లభిస్తుంది. కొద్దిరోజులు విశ్రాంతి తీసుకున్న తర్వాత చేతి పరిశ్రమలతో



కాలం గడపడానికి సిద్ధపడవచ్చును. తిరిగి వ్యవసాయపు పనులు ప్రారంభమయే వరకూ ఈ చిన్న పరిశ్రమలను సాగించవచ్చును. వీటికి కావలసిన ముడివస్తువులకు ఇతర స్థలాలకు పోనక్కరలేదు. అవి స్థానికంగానే లభిస్తూ ఉంటాయి. కొన్ని దగ్గరగా లభించవచ్చు; కొన్ని కొంత దూరంగా లభించవచ్చు; కాని ఇతర ప్రాంతాలకు పోనవసరం ఉండదు.

శీతకాలమున పగటివేళ తక్కువగను, రాత్రివేళ ఎక్కువగను ఉండును. అందువల్ల ఉదయమున లేచు సరికి ఆకలి కలుగును. ఆహారవాంఛ పుట్టును. ఈ సమయములో ముద్గాన్నము— పెసరపప్పు కలిపిన అన్నము— అనగా పులగము—పొంగలి స్వీకరించుట ఉచితమని వాగ్భటుడు మున్నగు వైద్యశాస్త్రవేత్తలు తెలిపి యున్నారు. శీతకాలము ధనుర్మాసముతో ప్రారంభమగును. కాన ఈ మాసము ప్రతిదినము తెల్లవారుజామున లేచి స్నానాదికములు చేసి పొంగలి వండి భుజించవలసి యున్నది. ఇది సామాన్యముగా అందరికిని సాధ్యము కాదు. తగిన వస్తుసామగ్రిని జతపరచి పొంగలి చేయుట ఎంతో వ్యయమూలకము. దేవాలయములలో మాత్రము తప్పక ముద్గాన్నము చేసి నివేదింతురు. దేవాలయమునకు పోయిన వారికి మాత్రం స్వల్పముగానైనా అది దొరుకుతుంది. అందరికీ లభించదు. అందువల్ల పండుగనాడయినా పొంగలి పొంగించి తినడం ఆచారమయింది. అది సంక్రాంతి దినమే. అందువల్లనే తమిళ దేశంలో ఈ పండుగకు 'పొంగల్' అని పేరు వచ్చి ఉండవచ్చును.

ఈ పండుగలో ఎన్నో వైభవములు! అల్లుళ్లకు కొత్తబట్టలు బహూకరింతురు; కలిగినవారు తామున్నూ ధరింతురు. కొన్నిచోట్ల బొమ్మల కొలువులు. ముత్తయిదువులు గ్రామంలోని యింటింటికీ పోయి నోమునోముతో పసుపుకుంకుమలు, పండ్లు పంచిపెట్టడం అనాదియైన ఆచారం.

—'ఆంగీరస'

వారఫలం

19-1-1973 శుక్రవారం మొదలు
25-1-1973 గురువారం వరకు

మేషం : మీ మంచి తనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వారం ఆఖరులో మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి

వృషభం వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగ మాటాలు తగవు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి ప్రయాణాలు ఫలిస్తాయి

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిథునం అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది సాహిత్య కళా రంగాల్లో మీకృషి రాణిస్తుంది.

కర్కాటకం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారితో గౌరవం లభిస్తుంది

సింహం · మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాలలో పాల్గొంటారు. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

తుల · అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కలు కొంటారు.

వృశ్చికం వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం లభిస్తుంది

స్త్రీలకు:— ప్రయాణాలోచనలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు కొన్ని వ్యవహారాల్లో శ్రమపడినా ఫలితం దక్కదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలకి అన్ని వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు సంతోషకరమైన వార్తలను వింటారు

మకరం వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు పోటీవారితో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులకి మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అనవసరమైన వ్యయం జరుగుతుంది

కుంభం వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు భాగ స్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి

మీనం మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది మీ కార్యక్రమాలకు వారం మధ్యలో మార్పులువస్తాయి. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతి పని సులువుగా నెరవేరుతుంది

స్త్రీలకు.— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

—మహేష్



పద్మ కళ్లనీళ్లు పెట్టుకుంటోంది. తన ప్రియుడు రామకృష్ణకి తనని చేసుకోవటానికి వీలులేదు. తనకి మూడోనెల గర్భం. ఈ సమస్య ఎలా తీరుతుంది?

* * *

వరంధామయ్యగారు తన మరణానికి ఇంక కొన్నివారాల [illegible] మాత్రమే వుందని తెలుసుకున్నారు. ఈ లోగా తన ముగాలంగా విడిపోయిన శేషాద్రి, వాడి స్నేహితుడి మధ్య స్నేహం పునరుద్ధరించబడాలి. అది తను చూడాలి ఎలా?

* *

రాణీ దిగులుగా కూర్చుంది. తనకి పెళ్లి యిష్టంలేదు. తనకి బాసే కావాలి. కానీ, తన తండ్రి, వరుడుకూడ ఈ పెళ్లి గురించి చాల పట్టుదలగా వున్నారు. తప్పించుకునే మార్గంలేదు. ఏంచెయ్యాలి?

* * *


పద్మ, వరంధామయ్య, రాణీ—ఈ ముగ్గురూ ఒకరికొకరు ఏదోవిధంగా సంబంధించిన వారే. కాని వారి సమస్యలు అలా సంబంధించినవి కావు. విభిన్నమయిన సమస్యలు.

సమస్యలనేవి మనుష్యులని బాధిస్తాయి. ఇందులో ఆశ్చర్యపడవలసిన దేదీలేదు. తమ సమస్యలని యితరుల సమస్యలుగా చేసి బాధించేవారు కొందరైతే యితరుల సమస్యల్ని తమ సమస్యలుగా భావించి మధనపడేవారు కొందరు. ఆ రెండోకోవకి చెందినవారే రాజారావుగారు.

రాజారావుగారికి ఆ ముగ్గురూ తెలుసు. పద్మ ఆయన కూతురు. వరంధామయ్య గారు ఆయన చిన్నప్పటి మేస్టారు. రాణీ చిన్నతనం అంతా వాళ్లింట్లోనే గడిపి ఆలరించిన పిల్ల.

ఈ ముగ్గురంటే రాజారావు గారికి ప్రాణం. వాళ్లు ఆయనకి ఆత్మీయులు. ఆయనకి జీవితంలో అందరికంటే యిష్టమయిన వ్యక్తులు. ఆ యిష్టం ఎప్పుడు ఏ సందర్భంలో ఏర్పడిందో తెలియదు. ఆయనకి యింట్లో, ఎవరిమీదా, చివరికి భార్యమీద కూడ లేని ప్రేమ కూతురు పద్మ అంటే వుంది. వరంధామయ్య గారు కేవలం మాస్టారుకాదు. రాణీ ఆయన ప్రాణం.

* * *


ఆకర్షణలో,
అత్యుత్సాహంలో,
స్థైర్యంలో,
దారుఢ్యంలో
సాటిలేని
పురుషుల
హావభావాలే
'ఎస్టర్‌కాట్'కు
ప్రేరేపకాలు!
MAFATLAL GROUP
ఎస్టర్‌కాట్®
'ఎస్టర్ కాట్' ధరించిన పురుషుడు ఒక మహారాజు.
'ఎస్టర్ కాట్' పాలియెస్టరు కలిపిన కాటన్ సూటింగులు.
ఇంకా, గిలిగింతలు పెట్టే రకాలలో, ముదురు రంగులలో, ముచ్చటైన
ప్రింట్లలో 'మెఫ్రిన్' 100% పాలియెస్టరు చీరలు మరియు పాలియెస్టరు
కలిపిన కాటన్ చీరలు; 'మెఫ్రిన్' పాలియెస్టరు కలిపిన
డ్రెస్ మెటీరియల్—తేలికైన లాన్సు, వేసవి కాంబ్రిక్సు మరియు నాగసైన
మనోహరమైన పాప్లిన్సు. ఆధునికమైన, అద్భుతమైన రంగులలో
మరియు ప్రింట్లలో 'టెరోసెల్' పాలియెస్టరు కలిపిన కాటన్ షర్టింగులు.
మఫత్‌లాల్ గ్రూప్

'నాకు మూడోనెల' అంది పద్మ తల వంచుకుని. రామకృష్ణ అదిరిపడ్డాడు. 'నిజం?' అన్నాడు.

'నిజమే. సుమారు పదిహేను రోజుల నుంచీ అనుమానంగానే వుంది. నిర్ధారణ అయాక చెబుదామనుకున్నాను' అంది.

ఎవరికైనా అది సంతోషించవలసిన సమయమేకాని వాళ్లకి కాదు.

పద్మ. రామకృష్ణ కాలేజీలో చదువు కుంటున్నారు. ఏ ముహూర్తాన మొదటి సారి కలుసుకున్నారోగాని ఒకరంటే ఒకరికి ప్రాణం అయింది. రామకృష్ణకి కాల గమనం తెలియలేదు. ఇల్లు, సమస్యలు గుర్తుకి రాలేదు. పద్మ తప్ప కంటికి

మూడుముళ్లు

ఎవరూ కనిపించలేదు. పద్మకూడ రామకృష్ణ అంటే ప్రాణంగా చూసుకుంది. దేనికీ అభ్యంతరం చెప్పలేదు. ఫలితం— మూడోనెల.

రామకృష్ణకి యిన్నాళ్ల తర్వాత ఈ క్షణాన యిల్లు, అమ్మ, నాన్న, చెల్లెలు గుర్తుకి వస్తున్నారు.

రామకృష్ణ తండ్రిపేరు నీలకంఠం. చెల్లెలుపేరు బాల, అవిటిపిల్ల. కాలు కొంచెం ఎత్తెత్తి వేస్తుంది. అది తప్పితే చక్కని చుక్క. అయితే అది పెళ్లికి పెద్ద ప్రతిబంధకం అయిపోయింది. చూస్తూ - అవిటిపిల్లను - ఎవరు పెళ్లి చేసుకుంటారు?.

బాల పుట్టడం అందరిలాగే లక్షణం గానే పుట్టింది. ఎనిమిదేళ్లు వచ్చేదాక ఆట పాటల్లో ప్రావీణ్యం సంపాదించింది. కాని ఒకసారి పొరబాటున పొరుగు అబ్బాయితో ఆడుకుంటూ అతనికి అందకుండా పరిగెత్తబోయి అరుగుమీద నుంచి జారిపడి కాలు విరగగొట్టుకుంది.

ఆమె పెరిగి పెద్దదవుతున్నకొద్దీ ఆమెతోపాటు ఆమె పెళ్లి సమస్యకూడ పెద్దదవుతూ వచ్చింది. సామాన్యమయిన కట్న కానుకలు కూడ యివ్వలేని నీలకంఠానికి అవిటిపిల్ల పెళ్లిచేయడం భయంకరమయిన సమస్య అయింది.

ఇంతటి చీకటిలో నీలకంఠానికి తోచిన వెలుగు రేఖ రామకృష్ణ. చదువులోను, తెలివితేటలలోనూ అందరికంటే ముందున్న రామకృష్ణ పెళ్లి, ఆ పెళ్లికి వచ్చే కట్నంతో బాలకి పెళ్లిచేయాలి. ఇదీ నీలకంఠంగారి ఆలోచన.

ఇంటి పరిస్థితులను ఆకళింపు చేసుకున్న రామకృష్ణకి పద్మకి గర్భం అని తెలియగానే తను పద్మని పెళ్లిచేసుకుని తీరవలసిన అగత్యంతోచి అదిరిపడ్డాడు. పద్మ అంటే యిష్టంలేక కాదు. తన చెల్లెలు బాలపెళ్లి జరిగేవిధంగా తన పెళ్లి

మూడు ముళ్ళు

జరగాలి.

ఇదంతా పద్మని చూస్తోంటే గుర్తుకి రాలేదు. పద్మ కళ్ళముందు వుంటే ఏ బాధలూ గుర్తుకిరావు. అన్నీ మరచి పోయేటట్లు చేస్తుంది పద్మ. పద్మ తనకి కావాలి. ప్రత్యేకించి ఈ పరిస్థితుల్లో తను పద్మని తప్పకుండా చేసుకోవాలి.

పద్మ తండ్రి రాజారావుగారు రిటైరయిన గుమాస్తా. వాళ్ళకి వున్న కాస్త పొలంమీద వచ్చేది పింఛనుతో కలిపి వాళ్ళకి సరిగ్గా సరిపోతుంది. ఎలాగో కష్టపడి పద్మని చదివిస్తున్నారు. అయితే అవేమీ పద్మ ముఖంలో కనిపించదు. ఎప్పుడూ సరదాగా వుండే ముఖం ఆమెది.

అలాంటి పద్మ యివాళ ముభావంగా వుంది. ఆమె ముందు కూర్చుని రామకృష్ణ సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు.

రెండు నిమిషాలాగి 'నేనివాళ వూరికి వెడతాను' అన్నాడు.

'దేనికి ?'

'మా నాన్నగారితో మాట్లాడతాను !

పద్మ తలవూపింది.

అన్నాడేగాని, తండ్రితో మాట్లాడేది ఏదీలేదని రామకృష్ణకి తెలుసు! అయితే ఈ సమస్యని ముందుకు తీసుకురావటానికి మార్గం వొకటే కనిపించింది. కలం తీసుకుని పద్మ తండ్రికి వుత్తరంద్వారా తెలియపర్చడం.

అనుకున్నట్లే లక్ష్మీపురం వెళ్ళి వుత్తరం రాశాడు.

* * *

ఉత్తరం అందుకున్న రాజారావుగారిలో ఆందోళన చెలరేగింది. 'నిజమేనా ?' అన్నారు కూతుర్ని పిలిచి. తలవంచుకుని తల వూపింది పద్మ.

కాస్త నిలవరించుకున్నాక 'ఈ వుత్తరం చదువు' అంటూ యిచ్చారు పద్మ చదివి ఏం మాట్లాడకుండా యిచ్చేసింది. రామకృష్ణ తనని విస్మరించడనీ తనకి ఏ పరిస్థితులలోనూ అన్యాయం చేయడని ఆమె నమ్మకం. ఆ నమ్మకంతో చూస్తే ఈ వుత్తరంలో దిగులుపడాల్సిన విషయమేదీ కనిపించలేదు.

అయితే రాజారావుగారు అంత తేలికగా తీసుకోలేక పోయారు. విషయాన్ని వివరిస్తూ రామకృష్ణ తండ్రి నీలకంఠంగారికి వుత్తరం రాశారు.

ఆయన రాసిన వుత్తరానికి నీలకంఠం దగ్గరనుంచి త్వరగానే సమాధానం వచ్చింది. అయితే అది ఆయన ఆశించిన తీరులో లేదు. ఆయన తన పరిస్థితిని విపులంగా రాశాడు.

తాను తన అవిటి కూతురైన బాల వివాహం చెయ్యగల పరిస్థితిలో లేనని, ఆడపిల్ల పెళ్ళికి కనీసం పదివేలు ఈయగల్గితే అది కష్టంకాదని వుంది. ఇంత సొమ్ము కట్నంగా యివ్వగలస్థితిలో తాని ప్పుడు లేకపోయినా, ఆ మార్గం తన కొడుకుద్వారా చేసుకోగలనని వుంది. అంటే, తగుచదువు, అందం, వుద్యోగావకాశం వున్నకొడుకుకి తగుమాత్రం కట్నం రాబట్టి. ఆ కట్నంద్వారా బాల వివాహం జరిపించదలచుకున్నానని ఆయన రాశాడు.

ఉత్తరం చదవగా చదవగా రాజారావుగారికి తోచినదేమిటి అంటే పదివేలకట్నం తానీయగల్గితే పద్మ, రామకృష్ణలు వివాహం జరగటానికి అభ్యంతరం వుండదు. కానీ, తన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా యిది అసంభవం. మరోమార్గం ఏమిటి అంటే బాలని వివాహం చేసుకోవటానికి ఎటువంటి కట్నం ఆశించని వ్యక్తి అంగీకరించాలి యిది మరీకష్టం.

ఆలోచించినకొద్దీ పద్మ వివాహ విషయం భయంకరమయిన సమస్యగా తోచింది రాజారావుగారికి.

* * *

కూతురి పెళ్ళి సమస్యతోనే బాధపడుతున్న రాజారావు గారికి గోరుచుట్టుపై రోకటి పోటులా మరో కష్టం వచ్చింది. అయితే యిది స్వంత విషయం కాకపోయినా దాదాపు అలాంటిదే. తన చిన్ననాటి మాస్టారు వరంధామయ్యగారి సమస్య.

కాసేపు అలా పార్కులో తిరిగి వద్దామని బయలుదేరిన రాజారావుగారికి వరంధామయ్యగారు కనిపించారు.

ఆశ్చర్యం, సంతోషం రెండు కలిగాయి రాజారావుగారికి.

'ఏమిటి మాస్టారూ, యిలా వచ్చారూ!' అన్నారు ఆశ్చర్యంగా.

రాజారావుగారిని చూసినందుకు ఆనందం ఆయనకూ కలిగిందిగాని. ఆయన ముఖంలో కొంత బాధకూడ చోటుచేసుకుని వుంది.

'నా ఆరోగ్యం సరిగ్గా వుండటంలేదు

రాజారావూ. ఈమధ్య కడుపులో బాధ ఎక్కువయింది. ఆపరేషన్‌చేస్తే బ్రతికే కాసిని రోజులూ సుఖంగా బ్రతకవచ్చున్నాడు డాక్టరు' అన్నారాయన నిర్వికారంగా.

'అవేం మాటలు సార్. మీరింకా చాలా కాలం బ్రతుకుతారు.'

'నాకు లేని భ్రమలు కలిపించి బాధ ఎక్కువ చెయ్యవద్దు. నాకు తెలుసు నేనెక్కువకాలం బ్రతకనని కాని నా అసలు బాధ అదికాదు. బ్రతికే ఈ కొన్నికాలం మనశ్శాంతితో బ్రతకాలని..' అని నిట్టూర్చా రాయన.

రాజారావుగారు ఏమీ మాట్లాడలేదు. ఆయన మాట్లాడతారని రాజారావుగారు ఆగారు.

పరంధామయ్యగారు మౌనంగా వుండటం చూసి 'చెప్పండి నేనుకూడ మీకు కావలసిన వాడినేగా' అన్నారు.

'చెప్పాలనే నాకూ వుంది ఎందుకంటే నీవేనా క్కెవ్వరూ నాకు కనిపించలేదు ముఖ్యంగా మా అబ్బాయి. మా అబ్బాయి శాస్త్రి నీకు తెలుసుగా చిన్నప్పుడు చూసి వుంటావు వాడికి వొక స్నేహితుడు వుండేవాడు ఇద్దరూ చాల చనువుగా స్నేహంగా వుండేవారు. అతను తరచూ మాయింటికి వచ్చేవాడు అతనంటే నాకు అభిమానం ఏర్పడింది వాళ్ళిద్దరి స్నేహం వాళ్ళు చూడ ముచ్చటగా వుండేది ఇద్దరూ నాదగ్గర పాఠాలు నేర్చుకున్నారూ. అయితే నాకు అతనిదగ్గర చనువు ఏర్పడలేదు కాని, వాళ్ళిద్దరూ అలా విడదియ్యలేని స్నేహితులుగా కలిసి నాకళ్ళ ఎదుట తిరుగుతూ వుండాలని నాకెప్పుడు ప్రబలమైన కోరిక వుండేది.

'ఇంటి పక్కవాళ్ళు కాబట్టి మా యింట్లో అన్ని పనుల్లో సాయపడేవాడు మావాడు కూడా వాళ్ళింటికి వెళ్ళేవాడు'

'ఎదరి గుణాల్లో భేదావుంది. మావాడు దూకుడు మనిషి. మాట తూలతాడు అతను ఉదాసనుడు అభిమానం కలిగిన వాడు. మాటపడు అలాని విషయంలో మావాడు మాటపడేవాడు కాదు

'ఇద్దరూకలిసి పెరిగి ప్రయోజకులయ్యారు. ఒక యింటిని కొనదలిచిన స్నేహితు యిద్దరూ నరవాదిరిచారు. ఒక యిల్లు అమ్మకానికొస్తే యిద్దరూ కలిసి దానిని కొన్నారు ఉత్తరం వాటా మేము తీసుకొన్నాము. దక్షిణం వాటా వాళ్ళు తీసికొన్నారు. ఇద్దరికీ పెళ్ళిళ్ళు అయాయి. పిల్లలు కలిసి ఆడుకునేవారు. అయితే ఒక సంఘటనద్వారా వాళ్ళు విడిపోయారు.

(ముగింపు పైవారం)

ఖాల కింద ఒక విలేఖరి ఈ పత్రికలోనే రాసినట్లు 'పరాన్న భోజన సిద్ధాంతం' సుఖదాయకమయి నప్పటికీ ఆత్మ గౌరవాన్ని పెంచటానికి తోడ్ప డదు.

'పాఠకులు శ్రీ భాస్కరరావుగారు 'ఏక్షన్ కమిటీ ఆఫ్ తెలంగాణా ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్స్' వారి కరపత్రం ఒకటి తమ లేఖతో జతపరిచి పంపారు. అందులో ఈ కింది వివరాలు ఉన్నాయి:—

	మొత్తం	ఆం	తె.
పి. డబ్ల్యు డి (ఆర్ అండ్ బి)			
సూ. ఇం.	19	19	—
ఎక్స్ ఇం.	72	62	4 (6మంది యాక్టింగ్ ఎక్స్ ఇం లు)
వి. ఇం.	245	200	45
పంచాయితీరాజ్.			
సూ. ఇం.	5	5	—
ఎక్స్ ఇం.	32	28	4
ఎ. ఇం.	168	132	36
డి పం ఆ.	25	23	2
రవాణాశాఖ			
గె పో	39	35	4

సంశయనివృత్తికి...

(11 వ పేజీ తరువాయి)

కో— ఆప శాఖ			
స్పె కే డి. రిజి	32	28	4
డి రిజి	205	165	40
మెడికల్, హెల్త్ శాఖ			
సి. స.	406	326	80
సి. ఎ స.	3077	2327	750
ఎ. డై	23	22	1
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.			
ఎడ్వొ జ	1	1	—
గ ప్లి., వ. ప్రొ.	11	10	1
విద్యాశాఖ			
ప్ర. కా. ప్రి.	40	38	2
వ్యవసాయశాఖ			
డి. డై.	27	25	2
డి. ఎగ్రి. ఆ.	80	67	13
ఎల బోర్డు.			
బోర్డు సెక్రెటే రియట్	97	81	16
సె. వి౦	2500	2315	185
ఎ వి౦	556	485	71
ఎడ్మి. వి౦.	179	153	2
మొత్తం:	3332	3034	29

* * *

సర్కిల్	సూ ఇం ఆం.	సూ ఇం తె	ఎక్స్ ఇం. ఆం	ఎక్స్ ఇం. తె	ఎ ఇం. ఆం	ఎ ఇం. తె.
హె క్వా	8	2	32	10	100	17
తె. స.	5	1	28	9	107	47
ఆం. స.	6	—	41	1	227	[illegible]

'చాలా పటాలు తయారు చెయ్యవలసిరావటం చేత నేను వివరాలు ఇవ్వటానికి కొంత ఆలస్యం జరిగింది శ్రీ భాస్కరరావుగారు పంపిన కరపత్రం లోని కొన్ని సంస్థల వివరాలు నాకు పత్రికలలో కనిపించలేదు

'ఈ సంస్థలలో మొత్తం ఉద్యోగాలు, వివ రాలు మొదలయినవి నాకు దొరికితే ప్రచురణకి మళ్ళీ పంపుతాను.

'నేను ఇచ్చిన లెక్కలలో దాపరికం ఏమీ లేదు. ఆంధ్రులంటే ఎప్పుడూ అనుమాన, భయ, ద్వేషాలతో చూసేవారిని గురించి తలుచుకుంటే మాత్రం నాకు జాలి కలుగుతుంది. ఆంధ్ర ప్రదేశ్ని చీల్చటమే వారికి తగిన వైద్యం

(ఓ. వి.)

డిటెక్టివ్ నవలల పోటీలో రు. 558 బహుమతి పొందిన నవల ప్రారంభం!



డా॥ కొల్లిపాటి గంగాధరరావు

అవటానికది హైదరాబాదు నగరమే.

కాని ఊరికి ఆ భవనరాజానికి అయిదారు మైళ్ళ దూరం.

ఆవరణలో ప్రవేశించిన తర్వాత అరమైలు వెళ్తేగాని కొండ తగలదు. కొండమీదకు పావుగంట నడిస్తేగాని భవనం రాదు.

ఆ భవనమేమీ సామాన్యంగా లేదు. కొండంత భవనం.

పూర్వం ఎవరో నవాబుగారు ముచ్చట పడి అది కట్టించార్ట. తర్వాత దీపాలు పెట్టే పరివారంలేక — వారి ఆరవతరం వారసులు భవనాన్ని వదిలేశార్ట. ఈమధ్యనే టాక్సు కట్టే స్తోమతు లేక అమ్మేశారుట.

అప్పట్నుంచీ ఆ భవనం 'హోటల్ నసీబ్' పేరున పేరెన్నికగన్నది

'హోటల్ నసీబ్' ప్రశాంతతకూ, ఆతిధ్యానికీ చాలా పేరు సంపాదించింది విశాలమైన గదులు. ఒక గదికీ మరో గదికీ ఏమీ సంబంధం లేదు. ఎవరి దోవన వారు రావచ్చు—పోవచ్చు అసలు ఆ భవనంలో ఎవరున్నారో — ఎక్కడ తిరుగుతున్నారో తెలుసుకోవాలంటే నిర్వాహకుడైన ఫజల్‌సాహెబ్‌ను అడగాల్సిందే.

ఫజల్‌సాహెబ్ చాలా నిండైన విగ్రహం. పిడుగులాంటి విగ్రహం — అయిదు అడుగుల కైవారం.

సాధారణంగా—వచ్చి వినోదంగా అక్కడ కొంతకాలం గడపదలచిన వారందరూ జంటలుగానే వస్తారు, జంటలుగానే వెళ్తారు రాదలచిన వారందరికీ ఎప్పుడూ ఖాళీ వుంటుందా హోటల్‌లో.

ప్రస్తుతం రెండునెలలబట్టీ అట్టే రద్దీ లేదు. మొత్తం ఏడెనిమిది గదులు మాత్రం ఆక్రమణలో వున్నాయి. మరో యిద్దరు యీ పూటనే వచ్చి చేరారు

వారిలో ఒకరు రాముం. రెండవవాడు రంగనాధం. వాళ్ళతో వేరెవ్వరూ లేరు ఇద్దరూ కొండదాకా వాళ్ళ చిన్న కారులోనే వచ్చారు. అక్కణ్ణించి కారే కొండపైకి ఎక్కలేక—కొండ కిందికి దొర్లిపోయింది. ఎంత ప్రయత్నించినా కారులో పైకి ఎక్కలేకపోతే—యిద్దరూ కలిసి ఎట్లాగయితేం దాన్ని చేతుల్తోనే పైకి ఈడ్చుకు వెళ్ళారు.

అంతా అంతవరకూ చూస్తున్న ఫజాల్ సాహెబ్ సింహద్వారం దగ్గరే వారికి స్వాగతం పలికాడు.

ఈ ఆహ్వానానికే రంగనాధం ఎంతో ఉప్పొంగిపోయాడు 'ముందు మనం పరిచయం చేసుకుందాం. నేను ఈ హోటల్ నిర్వాహకుణ్ణి—యజమానిని గూడా.'

'థాంక్ యూ' అన్నాడు రాముం.

'మెనీ మెనీ థాంక్స్' అన్నాడు రంగనాధం

తర్వాత 'చూడండి సాయిబ్బుగారూ నేను రంగనాధాన్ని. నా పేరు వినివుండరు లెండి కాని మా మేనత్త పేరు వినే వుంటారు'.........' అని ఏదో చెప్పబోతుంటే రాముం అడ్డొచ్చాడు. 'అదంతా యిప్పుడెందుకురా మనం యిక్కడికి వచ్చింది ఆమె పేరు చెప్పుకు బ్రతకటానిగ్గాదు. మనం పేరు సంపాదించటానికి చూడండి—సాహెబ్‌గారు, మేం స్నేహితులం. అంతకంటే ప్రాణస్నేహితులం అంటే బాగుంటుంది. మేమిద్దరం యిక్కడకు వచ్చింది —ఒక డిటెక్టివ్ నవల రాద్దామని కనక మాకు మంచి గది — నిశ్శబ్దమైన గది—వెలుతురు బాగా వచ్చే గది—కావాలి' అన్నాడు.

'ఇబ్బంది లేదు. మీ సౌకర్యమే మా వ్యాపారాభివృద్ధి. మీరు త్వరగా మంచి నవల రాయాలనీ అది పెద్ద పేరులోకి రావాలనీ—దానివల్ల మా హోటల్‌కే రచయితలందరూ వచ్చి నవలలు వ్రాస్తారని 'అల్లా'ను ప్రార్థిస్తాను. పోతే మరొక్క విషయం. నేను ఈ హోటల్ యజమానిని—మీ వూళ్ళో జట్కాలు తోలే సాయిబ్బును కాదు. ఇకనుండీ నన్ను మీరూ 'సాహెబ్ గారూ' అని పిలిస్తే బాగుంటుంది.'

'ఓ అల్లాగే' అన్నాడు రామం. వెంటనే 'ఒరే; రంగనాథం; జ్ఞాపకం పెట్టుకో. మనవూళ్ళో జట్కా తోలే సాయిబ్బు వున్నాడే—తొర్రిపళ్ళ వాడూనూ—వాడుగాదీయన. ఈయన సాహెబ్‌గారు. 'హ' కేత్వమిస్తే 'హే' అన్నాడు. రంగనాథంతో. 'హ కేత్వమిస్తే హే' అని తనలో తను అనుకుంటూ కాసేపు బట్టీ పట్టాడు రంగనాథం. అందరూ లోపలికి నడిచారు. ముందుహాలులో ఒకే సోఫాసెట్‌వుంది. దాన్నిండా మనుష్యులున్నారు.

'వీరందరూ ప్రస్తుతం మనహోటల్‌లో విడిది చేసినవారే. అందర్నీ మీకు పరిచయం చేస్తాను. స్నేహానికి ముందు పరిచయముండాలిగా!' అంటూ ఫజుల్‌సాహేబ్ గారు వరసగా మొదలుపెట్టాడు.

'వీరు భీమశంకరంగారు. విజయవాడ నుంచి వచ్చారు. సుప్రసిద్ధ వ్యాపారవేత్తలు. వీరు వారిభార్య మోహనాంగిగారు.'

'ఈమె! మోహనాంగా! 'మోహనాంగి' అంటే అర్థం—కిరసనాయల్ పీపా కాదు గాదురా రామిగా' అనేశాడు రంగనాథం. 'నోరుముయ్యి' అని వారించాడు రామం.

'వీరు దీక్షితులుగారు. రాజమండ్రి నుండి వచ్చారు. చాలాపెద్ద ఆస్తిపరులు. వీరు వారి శ్రీమతి. పేరు వకుళాదేవి. ఈ దంపతులిద్దర్నీ చూస్తుంటే—రోజూ ఎంతోమందినీ చూస్తున్న మాగ్గూడా ముచ్చటేస్తుంది.'

'నాకూ ముచ్చటేస్తోంది' అనేశాడు రంగనాథం.

'నోరు ముయ్యి' మనకుండా ఈ తగవ రామం, రంగనాథం డొక్కలో మోచేత్తో ఒక్కపోటు పొడిచాడు.

'అబ్బా! ఏమిట్రాయిదీ! నువ్వేం చేసినా సరేగాని—పదిమందిలో మోచేత్తో



పీడవకు. వాకు చక్కిలిగిలి. మీరు కాని య్యండి సాయిబ్బుగారూ' అంటూ రంగనాథం ఫజల్‌సాహెబ్ వంక తిరిగాడు.

'సాయిబ్బుకాదు. సాహెబ్‌గారు—సాహెబ్—ఫజల్‌సాహెబ్' 'హె' అక్షరం నొక్కి పలుకుతూ మళ్లీ సరిదిద్దాడు రామం.

'అవునవును సాయిబ్బుకాదు 'హె'—హాకేత్వమిస్తే 'హె'—లంటిగా హ కి ఏత్వమేగా?'...అనుమానం వచ్చి రంగనాథం రామంవంక చూశాడు.

'వీరూ — కాలభైరవం గారు. విశాఖపట్నంనుంచి వచ్చారు. పూర్వం వీరు పెద్ద జమీందారులు, ఇప్పుడూ..'

'పూర్వ సువాసినులు' అనేశాడు రంగనాథం—మాటకర్థం తెలియకపోయినా.

మళ్లా రామం డొక్కలో పోటు పొడిచాడు మళ్లా రంగనాథం 'అబ్బ' అని వచ్చాడు.

'వీరు వారి శ్రీమతి. శ్రీమతిగారు.'

'శ్రీమతి సరే. తెలుస్తూనే వుంది.

ఖబర్దార్-ఖూనీకోర్

అసలు పేరేమిటన్నారూ? శ్రీమతి...?'

'శ్రీమతి.'

'శ్రీమతి—? మీరు కాస్త తెలుగు బాగా నేర్చుకోవాలి. సా—'హ' ఏత్వమిస్తే—'హే'బ్‌గారూ; పూర్తి పేరు సరిగ్గా చెప్పండి.'

'నేను పూర్తి పేరే చెప్తున్నానుసాబ్; వారి పేరు శ్రీమతి. తర్వాతా! అప్రస్తుతం కాదనుకుంటాను. నేను స్పెషల్ తెలుగు గ్రాడ్యుయేటుని, విత్ డిస్టింగ్‌షన్స్'

'అల్లాగా!' రామం తెల్లబోయాడు.

'అయితే మా నవలా రచనలో మీరు మాకు బాగా ఉపయోగిస్తారు. తెలుగులో మేమిద్దరం కాస్త పూర్ లెండి.' రంగనాథం స్మృతి గలిపాడు రామంతో.

'ఇక మాగదికి వెళ్దామా?' అన్నాడు రామం.

'ఎక్స్‌క్యూజ్ మి' అంటూ ఫజల్‌సాహెబ్ తక్కిన పెద్దమనుష్యులవంకా తిరిగి—

'వీరూ రామంగారూ; వీరూ రంగనాథంగారూ; ఇద్దరూ డిటెక్టివ్ నవలా రచయితలు,' అంటూ యిద్దర్నీ అందరికీ పరిచయం చేశాడు.

నమస్కారాలూ, ప్రతి నమస్కారాలూ పూర్తయినాయి.

'మీ గది ఇటూ' అంటూ ముందుకు దోవతీశాడు ఫజుల్‌సాహెబ్.

* * *

రామం రంగనాథం చేరిన గదినంబరు 13. చాలా మంచిగది. గాలీ వెలుతురూ అంతగా రావు అసలు గాలే రానిది—ఇబ్బందేం వస్తాయి? అందువల్ల రచనా ధ్యానం గంలో వాళ్ళ ఏకాగ్రతకేం భంగం వుండదు.

గదిలో చేరగానే ఓసారి కాఫీ వగైరాలు కానిచ్చి, వెంటనే కార్యక్రమానికి పూనుకున్నారిద్దరూ. నాలుగయిదు దస్తాల కాగితాలూ, మూడునాలుగురకాల పెన్నులూ తీసి బయటపెట్టాడు రంగనాథం.

ఇద్దరిలో దస్తూరిలో కాస్త రంగనాథం నయం. కనక రంగనాథం వ్రాయటం రామం చెప్పటం అని నిర్ణయమైపోయింది. అంతేగదు నవల పేరుగూడా 'ఖబర్దార్ ఖూనీకోర్' అని నిశ్చయం చేసేశారు. నిజానికి ఈ పేరు తట్టటం వల్లనే—ఇద్దరూ నవలా రచనకు పూనుకున్నది. ఇక కథా ప్రారంభం. కథా ప్రారంభానికి ముందు—

'కథా ప్రారంభానికి ముందు పాత్రల పేర్లు కావాలి. ఏ పేర్లు పెడదాం?' అన్నాడు రామం.

'పేర్లదేముందోయ్; ఏదో ఒక పేరు.'

'అమ్మమ్మా! అట్లా అనకు; సగం కథ పేర్లలోనే వుంది. మంచిపేరయితే—హీరో మంచి అందగాడనీ బుద్ధిమంతుడనీ చురుకయినవాడనీ చెప్పకుండానే తెలిసిపోతుంది. నువ్వు 'ఆంజనేయులు' అని పేరు పెట్టావనుకో. తర్వాత వాణ్ణి ఎంత అందగాడని వర్ణించినా, చదువరులకు 'కోతి' జ్ఞాపకం వస్తుంది. కనక—'

'సరే 'బ్రహ్మం' అని పేరు పెట్టు.'

'అబ్బ! పేరు అంత అందంగా లేదు.'


'పోనీ త్రివిక్రమం.'


'ఉహూ'

'పోని శోభనాచలం.'









ఖబర్దార్-ఖూనీకోర్

'అబ్బే...'

'దీక్షిత్'

రామానికా పేరు నచ్చినట్టుంది. కొత్త పేరు !

పలకటానికూడా బాగానేవుంది! పైగా పేర్లోనే 'దక్షత' కనిపిస్తోంది.

'సరే మరి హీరోయిన్ పేరూ ?'

'సరళ.'

'మరీ పాత పేర్రా. మన కథ కొత్తది. పేరు కూడా కొత్తగా వుండాలి.'

'వకుళ.'

'రైట్; వకుళ. ఇక విలన్ పేరూ ?'

రంగనాథం ఇక తేలిగ్గా అందరి పేర్లూ చెప్పెయ్యసాగాడు.

'విలన్ పేరు—భీమశంకరం.'

'రైట్ అట్లా వుండాలి పేరు.'

'ఇక విలన్ ప్రేమికురాలి పేరూ మోహనాంగి...'

'కాని యిప్పస్ని! మనతోబాటు యిక్కడే వున్న అతిధుల పేర్లు లాగుంది గదరా !!'

'అవనీ—అయితే ఏం ?'

'అయితే ఏంలే; ముందు ఈ పేర్లే రాసేద్దాం. ఏం మునిగిపోయింది? తర్వాత ఫెయిర్‌కాపీ రాసేటప్పుడు ఆలోచించి మాంచి కొత్త పేర్లు పెట్టొచ్చు. కానియ్యి—ఇక కథా? కథ ఎక్కడ మొదలు పెడదాం—!

కాసేపు ఆలోచించాడు రామం. కొంచెం మూడ్‌లోకి వెళ్లాడు. మొదలు పెట్టాడు

'అర్ధరాత్రి—పన్నెండు గంటలు దాటింది దూరాన నక్క కూతలు వినిపిస్తున్నాయి దగ్గరలో గుడ్లగూబలు...'

'బాగుంది; ఊ? ఆగావేం?—కానియ్యి-ధోరణి బాగానే వుంది.'

'గుడ్లగూబల అరుపుల్ని ఏమంటారూ?

'ఏదో అంటారు కానీ......'

ఏమంటారో ఇద్దరికీ తెలియదు.

'సరే కానియ్యి. గుడ్లగూబలు అరుస్తున్నాయి. తర్వాత— ? ఆగు చెప్తా ?'—మళ్లా కాసేపు మూడ్ తెచ్చుకున్నాడు రామం.

'కారులో కథానాయిక—వకుళ—ముప్పై-నలభై మైళ్ల స్పీడులో ......'

'తప్పా?' అంటూ అడ్డొచ్చాడు రంగనాథం.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Editor : S. Radhakrishna.

'ఏం తప్పా?'

'కిలోమీటర్లలో చెప్పాలి.'

'ఊ! సరే; ముప్పై — నలభై కిలో మీటర్ల స్పీడులో......'

'తప్పా......'

'మళ్ళా ఏం తప్పు ?'

'కథానాయిక ముప్పై నలభై కిలోమీటర్లలో పోతుందా? ముప్పై నలభై కిలోమీటర్లు అంటే ఇరవై మైళ్ల స్పీడే కదరా! గుడ్డిముండ కూడా వెళ్తుందా మాత్రం. కథానాయికంటే బాగా స్పీడు పోవద్దూ,'

'కరెక్ట్—ఎనభై తొంభై కిలోమీటర్ల స్పీడులో వెళ్తోంది. అది కొండదారి. ఒక ప్రక్క లోయ. ఆ లోయలో ఒక నది. నది నిండా మొసళ్లు. మొసళ్ల నిండా......'

'ఆగు' అన్నాడు రంగనాథం.

'ఏం ?'

'క్లైమాక్సు స్పీడు ఎక్కువైంది. పైగా మొసళ్ల నిండా ఏం వుంటాయ్?'

(ఇంకా వుంది)

ఆంధ్రసచిత్రవారపత్రిక

బాలట్ పత్రం

ఉత్తమ చిత్రం	ఉత్తమ దర్శకుడు
ఉత్తమ నటుడు	ఉత్తమ నటి
ఉత్తమ సహాయ నటుడు	ఉత్తమ సహాయ నటి
ఉత్తమ హాస్య నటుడు	ఉత్తమ సంగీత దర్శకుడు

పంపినవారి పూర్తిపేరు..

చిరునామా..

....

....

సినిమా బాలట్

ఎప్పటి మాదిరిగానే ఈ సంవత్సరంకూడా 'సినిమా బాలట్'ని నిర్వహిస్తున్నాము. 1972 లో విడుదలైన తెలుగుచిత్రాల పేర్లని, వాటికి సంబంధించిన వివరాలని, మాకు తెలిసినంతవరకూ, ఈ సంచికలోనే మరొకచోట వేశాము. డబ్బ్ చిత్రాలని ఆ జాబితాలో చేర్చలేదు.

గమనిక

1. *బాలట్ పత్రాలు ఫిబ్రవరి 3 వ తేదీనగానీ అంతకి ముందుగానీ మా కార్యాలయానికి చేరాలి.*

2. *ఈ పేజీలో ఉన్న బాలట్ పత్రాన్నే వాడాలి. వేరే కాగితం మీద రాసినవి చెల్లవు.*

3. *తమకి నచ్చినవారి పేర్లని ఆయా గళ్లలో విడివిడిగా, స్ఫుటంగా రాయాలి.*

4. *బాలట్ పత్రాన్ని సిరాతోనే రాసి నింపాలి.*

5. *పంపేవారి పూర్తి పేరు, చిరునామా వివరంగా రాయాలి.*

6. *బాలట్ ఫలితాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురించగలము.*

7. *బాలట్ పత్రాలని 'ఎడిటర్', ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టిస్ట్రీట్, మదరాసు-1 కి పంపాలి.*

8. *కవరుమీద 'సినిమాబాలట్' అని స్పష్టంగా రాయాలి.*

ముగింపు తేదీ: 3-2-1973

[పాఠకులందరూ మాతో సహకరించి ఈ బాలట్‌ని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము —సం॥]

మంగ్గురుమూర్ఖులు

(7వ పేజీ తరువాయి)

'పూర్వం యే రాజుకో పక్కదేశపు రాజు కూతురును పెళ్ళాడాలని బుద్ధి పుట్టేది. ఆ పక్కదేశపు రాజు తన కూతురును యిచ్చి పెళ్లి చెయ్యడానికి అంగీకరించకపోతే వెంటనే యీ రాజు పక్కదేశపు రాజుతో యుద్ధం చేసేవాడు. ఆ యుద్ధం ప్రజలకు యిష్టం లేకపోయినా రాజుయొక్క నిర్బంధంవలన యుద్ధంలో పాల్గొని వేలాది ప్రజలు చనిపోయేవారు.

అందుచేత మంత్రులు తమ పదవుల కోసం ప్రజాభిప్రాయాన్ని అణచివేయడానికి పూనుకొంటే అది రాజరికమే అవుతుంది కాని ప్రజాస్వామ్యం కాదు. ప్రజలు యీ విషయాన్ని తీవ్రంగా ఆలోచించవలసి ఉంది' అన్నాడు చూడామణి.

'మంత్రులు కేవలం తమ పదవులకోసం ప్రాకులాడుతున్నారని మనం అనుకోవడానికి వీల్లేదు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి భాట్టం శ్రీరామమూర్తి చేసిన ప్రకటన చూడలేదా ?' అని ప్రశ్నించాడు చంచల్రావు.

'ఏమిటా ప్రకటన ?'

'తే. 1–1–1973 దీని విద్యాశాఖా మంత్రి భాట్టం శ్రీరామమూర్తి తన ప్రకటనలో 'మంత్రిపదవికి రాజీనామా చేయడం ఒక త్యాగం కాదు. ఇటువంటి సమయాల్లో మంత్రిపదవి సంతోషాన్ని కలిగించే విషయం కాదు. ఇది ఒక ముళ్ల కిరీటం' అని స్పష్టంగా చెప్పాడు కదా ! అందుచే మన మంత్రులు పదవులను పట్టుకొని ప్రాకులాడుతున్నారని యెలాగ చెప్పగలవు ?' అని ప్రశ్నించాడు చంచల్రావు.

'మంత్రి శ్రీరామమూర్తి ప్రకటన వినగానే యిదివరకు ఒక ఆసామీ అన్నమాటలు నాకు గుర్తుకు వచ్చాయి.'

'ఏమిటా ఆసామీ మాటలు ?' అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'ఒక ఆసామీ రోజూ విస్కీ తాగుతుండేవాడు. అతని భార్య "విస్కీ తాగవద్దని యెన్నోసార్లు భర్తతో చెప్పింది కాని, అతను తాగడం మానలేదు. ఒకనాడు ఆమె 'మీరు తాగడం మానకపోతే, నేను కూడా తాగుతాను' అంటూ సీసాలో ఉన్న విస్కీ నోట్లో పోసుకొంది ఆమెకు విస్కీ కొత్త కావడంవలన నోరంతా మండింది. ఆమె నోట్లో ఉన్న విస్కీ ఊసేసి, తరువాత కూడా బాధపడింది.

అప్పుడు ఆ ఆసామి 'చూశావా, విస్కీ తాగడం యెంత కష్టమో ? నేనేదో తాగి సుఖపడుతున్నానని నువ్వు యింతకాలం అనుకొంటున్నావు' అన్నాడు

మన విద్యాశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మాటలు కూడా ఆ ఆసామి మాటల్లాగే ఉన్నాయి' అని చూడామణి యింకా యేదో చెప్పబోయాడు.

'మంత్రుల ప్రసంగాల్ని గురించి మరొకసారి చెప్పవచ్చు' నంటూ చంచల్రావు లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు ●



దీప్తి ఇంటర్‌నేషనల్ వారి "దేశోద్ధారకులు"లో ఎన్. టి. రామారావు, వాణిశ్రీ

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

